
RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం


తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 297, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శనివారం - 31 - జనవరి - 2026 , వెల రూ.5/-



2లో

# గద్దెలపై కొలువుదీరిన సమ్మక్క సారలమ్మ

## మేడారం జనసంద్రం.. పోటెత్తిన భక్తజనం

- గద్దెలపై కొలువుదీరిన సమ్మక్క, సారలమ్మ
- వనదేవతల దర్శనానికి పోటెత్తిన భక్తజనం
- నేడు మేడారం వెళ్లనున్న తెలంగాణ గవర్నర్
- కరెంట్ కోతలతో ఉద్రిక్తత.. మంత్రి కారు ధ్వంసం
- వీఐపీలకే ప్రాధాన్యమంటూ పోలీసులపై విమర్శలు

హైదరాబాద్: మేడారం మహా జాతరలో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. వన దేవతలు సమ్మక్క, సారలమ్మ గద్దెలపై కొలువుదీరడంతో శుక్రవారం భక్తులు పోటెత్తారు. దీంతో మేడారం పరిసరాలు జనసంద్రంగా మారాయి. భారీగా తరలివచ్చిన భక్తులను నియంత్రించడం అధికారులకు సవాలుగా మారింది. మరోవైపు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మేడారం సందర్శించి, వన దేవతలకు మొక్కులు చెల్లించుకోనున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు ఆయన పర్యటనకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. బుధవారం సారలమ్మ, గురువారం సమ్మక్క గద్దెలపైకి చేరడంతో గురువారం అర్ధరాత్రి నుంచే భక్తులు తమ మొక్కులు చెల్లించుకోవడం ప్రారంభించారు. అయితే, గురువారం రాత్రి జాతర ప్రాంగణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా మిగతా.. 2లో

‘ఐగాట్ కర్మయోగి‘ ప్లాట్‌ఫామ్‌లో

# ఏపీ సరికొత్త రికార్డు

## ఇది ఎక్సలెంట్ న్యూస్: సీఎం చంద్రబాబు

- కోటికి పైగా ఎన్‌రోల్‌మెంట్లు పూర్తి చేసిన తొలి రాష్ట్రంగా ఘనత
- ప్రభుత్వ ఉద్యోగుల నిబద్ధతను కొనియాడిన సీఎం చంద్రబాబు
- నైపుణ్యం గల పరిపాలన కోసమే ఈ కార్యక్రమమని వెల్లడి
- ఈ ఘనతలో ఏపీఎస్‌డీపీఎస్ పాత్రను అభినందించిన సీఎం



అమరావతి: ప్రభుత్వ ఉద్యోగుల నైపుణ్యాలను పెంచే ‘ఐగాట్ కర్మయోగి‘ పోర్టల్‌లో ఆంధ్రప్రదేశ్ సరికొత్త రికార్డు సృష్టించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఇది అద్భుతమైన వార్త అని, ప్రభుత్వ ఉద్యోగులు నిరంతర అభ్యాసంపై చూపుతున్న నిబద్ధతకు ఈ ఘనత నిదర్శనమని మిగతా.. 2లో


# లడ్డూ వివాదంపై చంద్రబాబు క్లారిటీ ఇవ్వాలి: సజ్జల డిమాండ్



- తిరుపతి లడ్డూలో జంతు కొవ్వు లేదని ల్యాబ్ నివేదికలు తేల్చాయన్న సజ్జల
- సీఎం చంద్రబాబు తన ఆరోపణలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్
- భక్తుల మనోభావాలను దెబ్బతీసినందుకు బాబు బాధ్యత వహించాలని వ్యాఖ్య
- తమ హయాంలో నెయ్యి కొనుగోలులో నాణ్యత పెంచామని వెల్లడి
- రాజకీయ దురుద్దేశంతోనే లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపణ

శాంతి దిశగా అడుగులు

# జెలెన్‌స్కీకి రష్యా ఆహ్వానం.. రంగంలోకి ట్రంప్



2లో

- చర్చల కోసం మాస్కో రావాల్సిందిగా జెలెన్‌స్కీకి క్రెమ్లిన్ ఆహ్వానం
- యుద్ధాన్ని ముగించేందుకు ట్రంప్ ముమ్మర యత్నాలు
- ఉక్రెయిన్ విద్యుత్ కేంద్రాలపై దాడులు ఆపాలని పుతిన్‌కు ట్రంప్ విజ్ఞప్తి

# మహారాష్ట్ర రాజకీయాల్లో మలుపు.. అజిత్ పవార్ వారసురాలిగా సునేత్రా పవార్?

- అజిత్ పవార్ స్థానంలో ఆయన భార్య సునేత్రా పవార్‌ను మంత్రివర్గంలోకి తీసుకోవాలని ఎన్సీపీ నిర్ణయం
- అజిత్ పవార్ ప్రాతినిధ్యం వహించిన బారామతి అసెంబ్లీ స్థానం నుంచే ఆమె పోటీ చేసే అవకాశం
- అజిత్ పవార్ తుది కోరిక మేరకు రెండు ఎన్సీపీ వర్గాలు ఏకమయ్యేందుకు రంగం సిద్ధం



మహారాష్ట్ర: మహారాష్ట్ర రాజకీయ ధ్రువతార, ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ అకాల మరణంతో ఏర్పడిన శూన్యాన్ని భర్తీ చేసేందుకు ఎన్సీపీ (అజిత్ వర్గం) కసరత్తు మొదలుపెట్టింది. అజిత్ పవార్ రాజకీయ వారసురాలిగా ఆయన భార్య, ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు సునేత్రా పవార్‌ను రంగంలోకి దించాలని పార్టీ సీనియర్ నేతలు నిర్ణయించినట్లు సమాచారం. ఆమెను రాష్ట్ర కేబినెట్‌లోకి తీసుకుని, ఉప ముఖ్యమంత్రి మిగతా.. 2లో

ఆయన భార్య అందంగా ఉంటుంది...

# అందుకే ఆయనకు పదవిని ఇచ్చా: ట్రంప్



2లో

- అమెరికా ఇంటీరియర్ సెక్రటరీగా డగ్ బర్గమ్ ను నియమించిన ట్రంప్
- బర్గమ్ భార్య క్యాథరిన్ ఆకర్షణీయంగా ఉంటారని వ్యాఖ్య
- ట్రంప్ పై వెల్లువెత్తుతున్న విమర్శలు

# అరచేతితో సూర్యకాంతిని ఆపలేరు.. అలాగే కేసీఆర్ చేసిన అభివృద్ధిని దాచలేరు

- కాంగ్రెస్ సర్కార్ డైవర్షన్ పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు
- తెలంగాణలో బీఆర్ఎస్ పాలనలో జరిగిన అద్భుత ప్రగతిని ఎకనామిక్ సర్వే 2025-26 కళ్లకుకట్టింది
- జరిగిన అభివృద్ధిని దాచిపెట్టాలని రేవంత్ బృందం ఎన్ని దుష్టపన్నాగాలు పన్నినప్పటికీ కుదరట్లేదు



హైదరాబాద్: కాంగ్రెస్ సర్కార్ డైవర్షన్ పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ఒక అక్రమ కేసులో కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చి డైవర్షన్ డ్రామా ఆడుదామని అనుకున్న సీఎం రేవంత్ రెడ్డికి చెంపపెట్టులా అదే రోజు తెలంగాణలో బీఆర్ఎస్ పాలనలో జరిగిన అద్భుత ప్రగతిని ఎకనామిక్ సర్వే 2025-26 కళ్లకుకట్టిందని అన్నారు. అర చేతితో సూర్యకాంతిని మిగతా.. 2లో

# ముగిసిన మయన్మార్ ‘స్కామ్ మాఫియా‘ కథ..

## 11 మంది మింగ్ ఫ్యామిలీ సభ్యులకు చైనాలో మరణశిక్ష అమలు!



2లో

- మయన్మార్‌లోని కోకాంగ్ ప్రాంతంలో వేల కోట్ల సైబర్ మోసాలు
- నిందితుడు మింగ్ కుటుంబంపై చైనా ఉక్కుపాదం
- 14 మంది చైనా పౌరుల హత్య, అక్రమ నిర్బంధం, కిడ్నాపులే లక్ష్యంగా సాగిన మాఫియా ఆగడాలు

ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే

# బెంగాల్‌లో గెలిచేదెవరు?

- బెంగాల్‌లో ‘దీదీ‘ హవా.. పుంజుకుంటున్న బీజేపీ
- నేడు లోక్‌సభ ఎన్నికలు జరిగినా టీఎంసీ తన పట్టును నిలబెట్టుకుంటుందన్న సర్వే
- గత ఆగస్టు సర్వేతో పోలిస్తే బీజేపీ తన స్థానాలను 11 నుంచి 14కి పెంచుకునే అవకాశం
- రాష్ట్రంలో సున్నాకి పడిపోనున్న కాంగ్రెస్ ప్రాతినిధ్యం
- ‘మూడ్ ఆఫ్ ది నేషన్‘ సర్వేలో ఆసక్తికర అంశాలు



ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు మరో రెండు నెలల సమయం ఉన్న తరుణంలో.. రాష్ట్ర ఓటర్ల నాడిని ‘ఇండియా టుడే - సి ఓటర్‘ సర్వే ఆవిష్కరించింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికలు జరిగితే బెంగాల్‌లో మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ తిరుగులేని శక్తిగా నిలుస్తుందని ఈ సర్వే స్పష్టం మిగతా.. 2లో

రేవంత్ రెడ్డి హార్వర్డ్ కోర్సు పూర్తి..

# తొలి సీఎంగా చరిత్ర

- హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ లో లీడర్ షిప్ కోర్సును పూర్తి చేసుకున్న రేవంత్
- సర్టిఫికెట్ అందించిన హార్వర్డ్ అధ్యాపకులు
- శిక్షణలో సాధారణ విద్యార్థిలా గడిపిన రేవంత్




హైదరాబాద్: రాజకీయాలు, పాలనా వ్యవహారాలతో అనునిత్యం ఎంతో బిజీగా ఉండే తెలంగాణ ముఖ్యమంత్రి అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. అమెరికాలోని ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ లో ‘లీడర్ షిప్ ఇన్ ది ట్వంటీ ఫస్ట్ సెంచరీ: కాన్ఫ్లిక్ట్ అండ్ కరేజ్‘ ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ ను విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న రేవంత్ కు హార్వర్డ్ అధ్యాపకులు సర్టిఫికెట్ మిగతా.. 2లో

# అసలు పని ఇప్పుడే మొదలైంది

## అన్ని రంగాల్లో ఏపీని నెంబర్ వన్ గా నిలపడమే లక్ష్యమని స్పష్టీకరణ

- ★ కాకినాడ జేఎన్టీయూలో విద్యార్థులతో లోకేశ్ ముఖాముఖి కార్యక్రమం
- ★ పాదయాత్ర అనుభవాలు ప్రభుత్వంలో అమలు చేస్తున్నామన్న యువనేత
- ★ నైతిక విలువల కోసం చాగంటిని సలహాదారుగా నియమించామని వెల్లడి



అమరావతి: “ప్రభుత్వంలోకి రావడంతోనే మా పని పూర్తికాలేదు, అసలు పని ఇప్పుడే మొదలైంది“ అంటూ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చి, ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టడమే తమ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. శుక్రవారం కాకినాడ జేఎన్టీయూలో ‘హలో లోకేశ్‘ పేరిట నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన విద్యార్థులతో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి జేఎన్టీయూ ఈసీఈ మూడో సంవత్సరం విద్యార్థిని ప్రాప్తి యాంకర్ గా వ్యవహరించారు. జీవితంలో తీసుకునే కొన్ని నిర్ణయాలే భవిష్యత్తును నిర్దేశిస్తాయని, తన జీవితంలో పాదయాత్ర అలాంటి కీలక నిర్ణయమని మిగతా.. 2లో



2లో

# రేవంత్ ను తెలంగాణ సమాజం క్షమించదు

## హరీశ్ రావు

- తెలంగాణ జలాలను ఏపీకి దోచిపెడుతున్నారని హరీశ్ మండిపాటు
- కత్తి చంద్రబాబుది, పొడిచేది రేవంత్ రెడ్డి అని విమర్శ
- చంద్రబాబుకి గురుదక్షిణ చెల్లిస్తున్నాడని మండిపాటు

## జాతీయ సదస్సు బ్రోచర్ ను ఆవిష్కరించిన మంత్రి సీతక్క



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రభుత్వ డిగ్రీ కళాశాల నేలకొండపల్లి భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న రెండు రోజుల జాతీయ సదస్సు బ్రోచర్‌ను గురువారం పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క మేడారం లోని హరిత కాకతీయ హోటల్ లో ఆవిష్కరించారు. ఈ జాతీయ సదస్సు "ఎకోస్ ఆఫ్ ది పాస్ట్, బీమ్స్ ఆఫ్ లైట్: ఎక్స్ ప్లోరింగ్ ది సైంటిఫిక్ పినామినా బిహైండ్ తెలంగాణ ఆర్కిటెక్చర్"అనే అంశంపై మార్చి 6,7 తేదీల్లో నేలకొండపల్లి డిగ్రీ కళాశాల లో జరగనుంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో ఒక మంచి అంశాన్ని ఎంచుకుని సదస్సు నిర్వహించడం అభినందనీయమన్నారు. రూరల్ కళాశాలల్లో ఇలాంటి సదస్సులు నిర్వహించటం వల్ల అక్కడి విద్యార్థులకు పరిశోధనలపై ఆసక్తి పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఈ సదస్సు కన్వీనర్ డాక్టర్ నర్సింగు శ్రీనివాసరావును మంత్రి అభినందించారు. అదేవిధంగా మేడారం సమ్మక్క- సారలమ్మ జాతరలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సూదుర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అందించే వివిధ సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ, ఇతర ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పాల్గొన్నారు.

## భారత జెర్సీ మీ లక్ష్యం కావాలి

### గాయాల్లేని క్రీడా ప్రయాణమే నిజమైన విజయం
### డాక్టర్ ఎమ్ జీ వి ప్రవీణ్ కుమార్




ఖమ్మం, నేటి శుభోదయ ::: భారత మహిళా క్రికెట్ జట్టులో మీ పేరు తప్పక ఉండాలన్న లక్ష్యంతో ముందుకు సాగాలని ఖమ్మం ప్రముఖ ఈఎన్‌టీ వైద్యులు డాక్టర్ ఎమ్ జీ వి ప్రవీణ్ కుమార్ మహిళా క్రికెటర్లకు పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎస్.ఆర్ అండ్ బి.జి.ఎన్.ఆర్ ప్రభుత్వ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన ఇందిరాగాంధీ 5వ జాతీయ స్థాయి సీనియర్ మహిళా టీ--20 క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్తరప్రదేశ్, విధర్భ తదితర రాష్ట్రాల మహిళా జట్లు పాల్గొన్నాయి. డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రాణం పెట్టి ఆడుతున్న మీ కృషి ఎప్పటికీ వృథా కాకూడదని, లక్ష్యాన్ని స్పష్టంగా నిర్దేశించుకుని క్రమశిక్షణతో సాధన చేస్తే భారత జట్టులో స్థానం సాధించడం ఖాయమని అన్నారు. విజయం ఎంత ముఖ్యమో ఆరోగ్యం అంతకంటే ముఖ్యమని పేర్కొంటూ, క్రీడల్లో గాయాలు కాకుండా జాగ్రత్తలు పాటిస్తూ క్రీడా మెలకువతో ఆడాలని సూచించారు. ప్రారంభానికి ముందు క్రీడాకారిణులను పరిచయం చేసుకుని వారిని ఉత్సాహపరుస్తూ పలు విలువైన సూచనలు చేశారు. అనంతరం డాక్టర్ ఎమ్ జీ వి ప్రవీణ్ కుమార్ బ్యాట్ పట్టి బ్యాటింగ్ చేసి క్రీడాకారిణుల్లో క్రీడాస్ఫూర్తిని నింపారు. జాతీయ స్థాయి మహిళా టోర్నమెంట్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తున్న ఖమ్మం క్రికెట్ అసోసియేషన్ కన్వీనర్ మహమ్మద్ మతిన్ కృషిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల మహిళా క్రికెట్ జట్ల సభ్యులు, క్రీడా నిర్వాహకులు, అధికారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## బిజెపి దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షునిగా రాజేంద్రప్రసాద్



**(నేటి శుభోదయ):** ఏలూరు జిల్లా బిజెపి దళిత మోర్చా ఉపాధ్యక్షునిగా నూజివీడు పట్టణానికి చెందిన తిరువీదుల రాజేంద్రప్రసాద్ మాస్టారు ను శుక్రవారం నియమించారు. జిల్లా బిజెపి దళిత మోర్చా అధ్యక్షుడు బుర్రే శ్రీకర్ ఈ మేరకు నియామక ప్రకటన చేశారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ గా పనిచేసిన రాజేంద్రప్రసాద్ పదవీ విరమణ అనంతరం బిజెపి లో చేరారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వ ప్రతిభ, బడుగు బలహీన వర్గాలకు బిజెపి ఇస్తున్న ప్రాధాన్యతకు ఆకర్షితులైన పార్టీలో చేరినట్లు రాజేంద్రప్రసాద్ తెలిపారు. తనపై నమ్మకంతో దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించిన బిజెపి జిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్ ,బుర్రే శ్రీకర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. సహకరించిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బోను అప్పారావు. పట్టణ బిజెపి అధ్యక్షురాలు మల్లిపూడి నాగరాణి మరియు నూజివీడు బిజెపి శ్రేణులకు ఆయన ధన్యవాదాలు చెప్పారు. పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని రాజేంద్రప్రసాద్ మాస్టారు తెలిపారు. రాజేంద్రప్రసాద్ నియామకం పట్ల బిజెపి నాయకులు, కార్యకర్తలు తమ హర్షం వ్యక్తం చేశారు.

## 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కట్ల సంతోష్



వైరా, నేటిశుభోదయ ::: వైరా మున్సిపాలిటీ తోమిదో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కట్ల సంతోష్ రెండు సెట్ల నామినేషన్ దాఖలు ఇవ్వడం జరిగింది. ఈ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్యదేవర శ్రీధర్, చెరుకూరి కిరణ్, మునగాల పుల్లయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు మేదరమెట్ల పూర్ణచంద్రరావు, మందడపు వాసు, కొక్కిరేణి లింగయ్య, గుర్రం పూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఖిల్లా వద్ద ఉన్న రోప్ వే పనులను పరిశీలించిన కమిషనర్ ఆగస్త్య





ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో పర్యాటకాభివృద్ధిని మరింత ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఖిల్లా వద్ద చేపడుతున్న రోప్‌వే పనులను శుక్రవారం మున్సిపల్ కమిషనర్ ఆగస్త్య సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.



ఈ సందర్భంగా రోప్‌వే ప్రాజెక్ట్‌కు సంబంధించిన ప్రస్తుత పనుల పురోగతిని కమిషనర్ సమీక్షించారు. పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా, నిర్దేశిత ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ వేగవంతంగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రోప్‌వే నిర్మాణంతో ఖిల్లాకు వచ్చే పర్యాటకులకు, నగర పర్యాటక రంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని కమిషనర్ తెలిపారు.

# భవిష్యత్ భారత మహిళా క్రికెట్ శిరోమణులు మీరే కావాలి

### క్రీడలకు తన ప్రోత్సాహం ఎల్లవేళలా ఉంటుంది
### శభాష్ మహమ్మద్ మతీన్
### డైరెక్టర్ సందీప్ ఆర్య కృషి అభినందనీయం
### యూపీ వర్సెస్ విధర్భ జట్ల మధ్య పోటీలను
### ప్రారంభించిన ఎంపీ రఘురామిరెడ్డి




ఖమ్మం, నేటి శుభోదయ ::: మహిళా క్రికెట్ క్రీడ నేడు దేశ సరిహద్దులను దాటి అంతర్జాతీయ స్థాయిలో వేగంగా ప్రజాదరణ



పొందుతోందని, ఇందిరాగాంధీ 5వ జాతీయ సీనియర్ మహిళా టీ--20 క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న క్రీడాకారిణులు భవిష్యత్ భారత మహిళా క్రికెట్ శిరోమణులుగా ఎదగాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ఆకాంక్షించారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎస్.ఆర్ అండ్ బి.జి.ఎన్.ఆర్ ప్రభుత్వ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ఉత్తరప్రదేశ్ -- విధర్భ జట్ల మధ్య జరిగిన తొలి మ్యాచ్‌ను ప్రారంభించారు. ముందుగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన మహిళా క్రీడాకారిణులను పరిచయం చేసుకొని, వారి శిక్షణ విధానాలు, క్రీడలతో పాటు విద్యను ఎలా సమన్వయం చేసుకుంటున్నారనే అంశాలపై ఆరా తీశారు. అనంతరం స్వయంగా బ్యాటింగ్ చేసి క్రీడాకారిణుల్లో క్రీడాస్ఫూర్తిని నింపారు. ఎంపీ మాట్లాడుతూ గతంలో మహిళలు వంటింటికే పరిమితమయ్యే పరిస్థితి ఉండేదని, నేటి ఆధునిక యుగంలో మహిళలు క్రీడారంగంలోనే కాదు, అంతరిక్ష రంగంలో కూడా సత్తా చాటుతూ మహిళా సాధికారతకు ప్రతీకలుగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. పురుషులతో సమానంగా మహిళలు క్రికెట్‌లో రాణిస్తున్నారని, మహిళా క్రికెట్‌ను ఆషామాషీగా చూడరాదని స్పష్టం చేశారు. ఎనిమిది రాష్ట్రాల సీనియర్ మహిళా క్రికెట్ జట్లు పాల్గొన్న ఈ జాతీయ స్థాయి టీ--20 టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులు మహమ్మద్ మతిన్ కృషిని ఎంపీ ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఖమ్మంకు తరచూ మహిళా క్రికెట్ జట్లను తీసుకువస్తూ క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్న డైరెక్టర్ సందీప్ ఆర్య సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల మహిళా క్రికెట్ జట్ల సభ్యులు, క్రీడా నిర్వాహకులు, అధికారులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి రహిత సమాజ నిర్మాణమే ధ్యేయం : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### కుష్టు వ్యాధి మందులతో
### పూర్తిగా నయమవుతుంది
### కుష్టు వ్యాధిగ్రస్థులపై వివక్ష చూపొద్దు
### మహాత్మాగాంధీ మార్గదర్శకాలు
### పాటించడమే వారికిచ్చే ఘన నివాళి
### జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన
### కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




ఖమ్మం, నేటి శుభోదయ ::: కుష్టు వ్యాధి రహిత సమాజ నిర్మాణమే ధ్యేయంగా ప్రతిఒక్కరు తమవంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చేపట్టిన జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో



జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ముందుగా మహాత్మా గాంధీ వర్థంతి ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్, మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ మార్గదర్శనంలో నడవడమే ఆయానకిచ్చే ఘన నివాళి అన్నారు. మహాత్మా గాంధీ ని ఒక జర్నలిస్ట్ మీ జీవితం ద్వారా ఏం చెప్పదల్చుకున్నారు అని అడుగగా, నా జీవితమే ఒక సందేశమని మహాత్మా గాంధీ అన్నారని తెలిపారు. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని, వివక్షకు గురై ఎన్నో అవమానాలకు మహాత్మా గాంధీ గురయ్యారని అన్నారు. ఒక తెల్ల జాతీయుడు, మహాత్మా గాంధీ ని జాతి వివక్ష తో రైలు నుండి గెంటివేసినప్పుడు, సత్యానికి, న్యాయానికి మహాత్మా గాంధీ పోరాడారన్నారు. ఉప్పు సత్యాగ్రహం, దండి సత్యాగ్రహం లాంటి ఎన్నో ఉద్యమాలతో హింసకు తావులేకుండా, అహింసా మార్గంలో స్వాతంత్ర్యాన్ని సాధించారన్నారు. కుష్టు రోగులకు సమాజంలో వివక్ష, ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి, వారికి ఆరోగ్యం, సమాజంలో వివక్ష తొలగించే విధంగా సబర్మతి ఆశ్రమంలో మహాత్మా గాంధీ సేవలందించారన్నారు.




కుష్టు వ్యాధి ఎవరి తప్పు కాదని, బాధితులను వివక్షకు గురిచేయవద్దని కలెక్టర్ అన్నారు. మందులతో పూర్తిగా నయమయ్యే జబ్బని, కుష్టు రోగులకు సహాయంగా నిలవాలని అన్నారు. కుష్టు వ్యాధికి పూర్తి ఉచితంగా చికిత్స అందిస్తున్నామని, 12 నెలలు మందులు వాడితే పూర్తిగా నయమవుతుందని తెలిపారు. కుష్టు వ్యాధి లక్షణాలు, మచ్చలు ఏర్పడినప్పుడే, వెంటనే దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లాలన్నారు. జిల్లాలో గుర్తించిన 74 మంది కుష్టువ్యాధిగ్రస్థుల ఉచిత చికిత్స అందిస్తున్నామన్నారు. అనుమానిత ప్రతిఒక్కరికి పరీక్షలు చేయాలన్నారు. స్పర్శ కుష్టు వ్యాధి ప్రచార కార్యక్రమాన్ని 30 జనవరి నుండి 13 ఫిబ్రవరి వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ అన్నారు. కుష్టు రహిత సమాజ నిర్మాణం, వ్యాప్తిని అడ్డుకోవడం, వ్యాధిగ్రస్తులపై ఉన్న కళంకాన్ని తొలగించి, వారికి గౌరవప్రదమైన జీవనాన్ని అందించడమే లక్ష్యంగా వెళ్ళాలన్నారు. కుష్టు వ్యాధిపట్ల ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించాలన్నారు. గ్రామస్థాయిలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేయాలన్నారు. కార్యక్రమంలో కుష్టు వ్యాధి నిర్మూలనకై అధికారులు, సిబ్బందిచే వాగ్దానం చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, అదనపు వైద్య ఆరోగ్య అధికారి డా. చందు నాయక్, ఉప జిల్లా వైద్య అధికారి డా. వేణు మనోహర్, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, వైద్యాధికారులు, వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరో వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన డాక్టర్ కాపా చంద్రకళ



వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపాలిటీ ఆరో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రముఖ వైద్యులు డాక్టర్ కాపా మురళీకృష్ణ సతీమణి డాక్టర్ కాపా చంద్రకళ రెండు సెట్ల నామినేషన్ పత్రాలను రైతు శిక్షణ కేంద్రాల్లో ఉన్న నామినేషన్ కేంద్రంలో రిటర్నింగ్ ఆఫీసర్ కు శుక్రవారం దాఖలు చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వుంద్రు శ్యాంబాబు, చింతలపూడి వెంకటేశ్వరరావు, లగడపాటి ప్రభాకర్ రావు, తోటకూర శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్ ఉద్యోగులకు అండగా తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఆయుష్ శాఖలో పదవీ విరమణ చేసిన 23 మంది రిటైర్డ్ ఉద్యోగులకు ఖమ్మం జిల్లా తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం వారు సభ్యత్వ



నమోదు కార్యక్రమంలో భాగంగా ఆయుర్వేదిక్ హాస్పిటల్ యోగా షెడ్ నందు కార్యక్రమాన్ని మాజీ ఆయుష్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సగ్గుర్తి ప్రకాష్ ప్రారంభించారు. జిల్లా మాజీ అధ్యక్షులు వి టి దాస్, ఆయుష్ శాఖ నాల్గవ తరగతి మాజీ అధ్యక్షులు పి గణపతిరెడ్డి, వీరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మేదరమెట్ల సుబ్బయ్య, కార్యదర్శి తుల్లూరి వేణు, కోశాధికారి సాధినేని పూర్ణచంద్రరావు, రమణ యాదవ్, టి ఎన్ జి ఓస్ నాయకులు యర్రా రమేష్, మాదుపల్లి బాబు, జిల్లేపల్లి జయపాల్, ఆయుష్ రిటైర్డ్ ఉద్యోగులు కే సైదులు, వి టి దాస్, వి సుందరరావు, పి గణపతిరెడ్డి, కే బ్రమ్మయ్య, కే మాలతీ, ఎన్ సీతారాములు, కే రాంనర్సు, ఎల్ సొందు తదితరులు కీలక పాల్గొన్నారు. కార్యక్రమము లో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులకు , ఆయుష్ సీనియర్ మాజీ పార్మసిస్ట్ కే సైదులు,మాజీ సీనియర్ ఎం ఎన్ ఓ, కే బ్రహ్మయ్య, కే మాలతీ,లను ఘనంగా సన్మానించారు.

## మహిళా క్రికెటర్లకు బంగారు భవిష్యత్తు

### గెలుపోటములను పట్టించుకోకుండా ముందుకు సాగండి
### ఇందిరాగాంధీ జాతీయ మహిళా టి20 క్రికెట్ టోర్నీలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి
### క్రీడాకారులకు పౌష్టికాహార కిట్లు అందజేత



ఖమ్మం, నేటి శుభోదయ ::: మన అమ్మాయిలు ఐసీసీ వరల్డ్ ఛాంపియన్ షిప్ గెలిచాక.. మహిళా క్రికెట్ కు మరింత ఆదరణ పెరిగిందని, బంగారు భవిష్యత్తు ఉంటుందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. శుక్రవారం ఖమ్మంలోని ఎస్ఆర్అండ్ బీజీఎన్ఆర్ కళాశాల మైదానంలో ఇందిరాగాంధీ ఐదో జాతీయ సీనియర్ మహిళా టీ-20 క్రికెట్ టోర్నీని ప్రారంభించి, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రికెటర్లకు పౌష్టికాహారంతో కూడిన స్నాక్స్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగ అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యమిస్తుందని తెలిపారు.



క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ప్రతిభ కలిగిన వారిని ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు కృషి జరుగుతోందని, గెలుపోటములను పట్టించుకోకుండా పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. పోటీలను విజయవంతంగా కొనసాగిస్తున్న నిర్వాహకులు ఎండి.మతిన్ ను ఎంపీ అభినందించారు.

### బ్యాట్ పట్టి, జోష్ నింపి



ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి మహిళా క్రికెటర్లతో కలిసి కాసేపు క్రికెట్ ఆడారు. బ్యాట్ పట్టి.. ఉత్సాహంగా ఆడి క్రీడాకారుల్లో కొత్త ఉత్సాహం నింపారు.

### సీఎం కప్ క్రీడా పోటీల సందర్శన, సింథటిక్ ట్రాక్ పనుల పరిశీలన

సర్దార్ పటేల్ స్టేడియంలోని స్విమ్మింగ్ పూల్ పరిసరాల్లో కొనసాగుతున్న సీఎం కప్ క్రీడా పోటీలను ఎంపీ రఘురాం రెడ్డి పరిశీలించారు. అలాగే స్టేడియంలో కొనసాగుతున్న సింథటిక్ ట్రాక్ నిర్మాణ పనులను పరిశీలించి నాణ్యతగా కాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా క్రీడల అధికారి సునీల్ రెడ్డి, కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్, కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, తుమ్మా అప్పిరెడ్డి, పలువురు నాయకులు, క్రీడా అధికారులు, కోచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ కి ఘన నివాళి



దమ్మపేట ప్రతి నిది నేటి శుభోదయ- స్థానిక మండల కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో గల మహాత్మా గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు మాట్లాడుతూ, గాంధీజీ చూపిన అహింసా మార్గం, సత్యనిష్ఠ నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి రాంభద్రం రావు, అత్తులూరి పోసి, కృష్ణ, వినోద్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు..

## నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్ద సుధాకర్ రెడ్డి



నేటి శుభోదయ వికారాబాద్ 30జనవరి : వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు అనంతగిరిపల్లిలో కాంగ్రెస్ పార్టీ తరఫున నామినేషన్ సమర్పించిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ అర్ద సుధాకర్ రెడ్డి ఈ సందర్భంగా విస్తృత మద్దతు పొందారు. ఆయనతో పాటు వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్ , సామ ప్రభాకర్ రెడ్డి, రెడ్డినాయక్ , అలాగే మాజీ కౌన్సిలర్లు ప్రభాకర్ రెడ్డి , మురళి , శేఖర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై ఉత్సాహంగా నినాదాలు చేస్తూ తమ మద్దతును తెలియజేశారు. ప్రస్తుతం వికారాబాద్‌లో జరుగుతున్న ప్రచారంలో ముందంజలో ఉన్న నాయకుడిగా అర్ద సుధాకర్ రెడ్డి నిలుస్తున్నారు. అన్ని వర్గాల ప్రజల నుంచి ఆదరణ పొందిన నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ప్రజల సమస్యలపై అవగాహన, అందుబాటులో ఉండే నాయకత్వం, ప్రతి వర్గంతో స్నేహపూర్వకంగా మెలగగలగడం ఆయనకు బలంగా మారాయి. అధికార పార్టీతో సమన్వయం చేసుకుంటూ పట్టణ అభివృద్ధికి అవసరమైన పనులను ముందుకు తీసుకెళ్లే సామర్థ్యం ఆయనకు ఉందన్న నమ్మకం ప్రజల్లో వ్యక్తమవుతోంది. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి దృక్పథాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అర్ద సుధాకర్ రెడ్డి కీలక పాత్ర పోషిస్తున్నారు. పట్టణంలో మౌలిక వసతులు, సంక్షేమ పథకాలు, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా పని చేస్తానని ఆయన స్పష్టం చేస్తూ వస్తున్నారు. అన్ని వర్గాలను కలుపుకుంటూ, సమిష్టి అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఆయన నాయకత్వం విజయపథంలో దూసుకుపోతుందనే అభిప్రాయం వికారాబాద్ ప్రజల్లో బలంగా వినిపిస్తోంది.

## ఏన్కూర్ లో... మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు



ఏన్కూర్, నేటి శుభోదయ:: ఏన్కూరు మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల క్రీడా ప్రాంగణంలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో సీఎం కప్ 2026 క్రీడా పోటీలను శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా పోటీలను మార్కెట్



కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్, తాహసిల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో పల్లి భాగ్య శ్రీ రెండు రోజులపాటు జరిగే కబడ్డీ, వాలీబాల్ , ఖో ఖో,అథ్లెటిక్స్ పోటీలను కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చి రామ్ నాయక్ మాట్లాడుతూ.... విద్యార్థులు క్రీడా పోటీలు ఆరోగ్యకరమైన జీవన విధానం గా అలవాటు చేసుకోవాలని,



క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని అయినప్పటికీ పట్టుదలతో క్రీడల్లో రాణించాలని అన్నారు. విద్యార్థులు క్రీడల తో పాటు చదువు కూడా సమాన ప్రతిభను కనబరిచి పాఠశాలకు ,తల్లిదండ్రులకు, రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈ ఓ .నాగిరెడ్డి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వేము రాజు , గర్ల్స్ హైస్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మ నాయక్, టి ఎల్ పేట గ్రామ సర్పంచ్ ప్రవీణ్ కుమార్ నాయక్, పి ఈ టీ లు రమేష్ ,నరసయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు శోభన్ నాయక్, భువనేశ్వర్ రాజు, వీరు నాయక్ వివిధ పాఠశాల ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## 20 వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు




వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు నామినేషన్ దాఖలుచేశారు. వైరా వెటర్నరీ హాస్పిటల్ లోని రైతు శిక్షణ నామినేషన్ కేంద్రంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వరలక్ష్మి శ్యాం బాబు మాట్లాడుతూ ప్రజాసేవలో ఉండి అనేక సేవా కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి మన వైరా మున్సిపాలిటీలో తమ వంతు కృషిచేసి ప్రజాసేవ



చెయ్యాలని ఆలోచనతో ముందు అడుగు వేస్తున్నాను. నా ప్రయత్నానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దలు ప్రముఖులు సంఘాలు, పార్టీలకు అతీతంగా అభివృద్ధి కోరుకునే ప్రజల అందరికీ తెలియజేస్తూ మీ అందరి సహకారం సపోర్టు చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని మీరు నేను మన ప్రతి అడుగు ప్రజల కోసం మన ప్రాంత అభివృద్ధి కొరకు మన అందరి ప్రయత్నం కొరకు 20వ వార్డు కౌన్సిలర్ గా అవకాశం కల్పిస్తారని కోరుకుంటున్నాను అని వరలక్ష్మి శ్యాంబాబు అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## కేసీఆర్‌పై రాజకీయ కక్షసాధింపు ఆపాలి

### హైవేపై బీఆర్ఎస్ భారీ నిరసన




దమ్ము పేట ప్రతినిధి నేటి శుభోదయ–: తెలంగాణ జాతిపిత కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజకీయ కుతంత్రాలు సాగిస్తోందని ఆరోపిస్తూ దమ్మపేట మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మందలపల్లి ఎక్స్ రోడ్డు (హైవే) వద్ద భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొడ్డా రమేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు, తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. గత పది నెలలుగా పాలనను గాలికొదిలేసి, ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని అన్నారు. ఎన్నికలు సమీపిస్తే ప్రతిసారీ బీఆర్ఎస్ నాయకత్వంపై అక్రమ కేసులు నమోదు చేయడం కాంగ్రెస్‌కు అలవాటైందని మండిపడ్డారు. 14 ఏళ్ల ఉద్యమంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, పదేళ్ల పాలనలో రాష్ట్ర అభివృద్ధికి పునాది వేసిన నాయకుడు కేసీఆర్ అని ఆయన కొనియాడారు. హరీష్ రావు, కేటీఆర్‌ల తర్వాత ఇప్పుడు కేసీఆర్‌కు సిట్ (క్రాస్) నోటీసులు ఇవ్వడం వెనుక రాజకీయ కక్ష తప్ప మరేమీ లేదని అన్నారు. విచారణ పేరుతో కేసీఆర్ కుటుంబాన్ని ఇబ్బందులకు గురిచేయాలని ప్రయత్నిస్తే ప్రజలు సహించరని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే ఈ రాజకీయ నాటకాలకు ముగింపు పలికి, అక్రమ నోటీసులను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు, మాజీ సొసైటీ చైర్మన్ రావు జోగేశ్వరావు, మండల ఉపాధ్యక్షుడు గాజుబోయిన యేసుబాబు, యువజన విభాగ నియోజకవర్గ అధ్యక్షుడు యార్లగడ్డ శ్రీనివాసరావు, నాయకపోడు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు రావుల శ్రీనివాసరావు, సర్పంచ్‌లు కొమరం సుశీల, యట్ల రామదాసు, ఉప సర్పంచ్ రామకృష్ణ, మహేష్, మాజీ ఎంపీటీసీ కాసిని శ్రీను, మండల నాయకులు జలగం వాసు, దేవరపల్లి అజయ్, అల్ల జంగం, తుమ్మల లక్ష్మణరావు, చీకటి రామయ్య, అడపా కృష్ణయ్య, సోయం రాజబాబు, అబ్దుల్ జిన్న, పాస్యం ప్రసాద్, కోర్స వెంకటేశ్వరావు, ఎస్సీ సెల్ నాయకుడు మద్దెల పుల్లారావు, కార్మిక సంఘం నాయకుడు గాజుబోయిన శ్రీనివాసరావు (ఆటో), కొలికపోగు ధర్మ, వార్డు సభ్యులు ఉయ్యాల వెంకటేశ్వరావు, సున్నం నరేంద్ర, వల్లెపు నాగేశ్వరావు, మడిపల్లి పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 1న మల్కాజ్‌గిరిలో 'రన్ 4 భారతమాత' 5కే

నేరేడ్ మెట్, జనవరి 30:**(నేటి శుభోదయ):** జాతీయత, దేశభక్తి భావాలను పెంపొందించే లక్ష్యంతో రన్ 4 భారతమాత బృందం ఆధ్వర్యంలో తొమ్మిదవ వార్షిక 'రన్ 4 భారతమాత' 5కే రన్‌ను ఫిబ్రవరి 1, 2026 (ఆదివారం) ఉదయం 6 గంటలకు సఫిల్‌గూడ మినీ ట్యాంక్ బండ్ చౌరస్తా వద్ద నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గత ఎనిమిదేళ్లుగా విజయవంతంగా కొనసాగుతున్న ఈ కార్యక్రమానికి ఆసక్తి ఉన్నవారు ఆన్‌లైన్‌లో లేదా స్పాట్ రిజిస్ట్రేషన్ ద్వారా నమోదు చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్ ఫీజు రూ.20 మాత్రమేనని వెల్లడించారు. ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ దేశభక్తి రన్‌ను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# ఖమ్మం పర్యాటక భవిష్యత్తుకు దిశానిర్దేశం

- ఖిల్లా రోప్‌వే పనులపై మంత్రి తుమ్మల ఫోకస్
- ఖమ్మం ఖిల్లా రోప్ వే పనులు పురోగతిపై మంత్రి తుమ్మల సమీక్ష
- మంత్రి తుమ్మల తో భేటీ అయిన రోప్ వే సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సీ.ఈ.ఓ రంజిత్ పక్రాసీ
- పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, కమీషనర్ వల్లూరి క్రాంతి, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య తో ఫోన్ లో మాట్లాడిన మంత్రి తుమ్మల
- రోప్ వే నిర్మాణం కోసం నిధులు విడుదల చేసి పనులు వేగవంతం అయ్యేలా చొరవ తీసుకోవాలని కోరిన మంత్రి తుమ్మల
- ఖమ్మం పర్యాటక రంగంలో మకుటంలా ఖిల్లా రోప్ వే నిర్మాణం : మంత్రి తుమ్మల



హైదరాబాద్ , ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం పర్యాటక రంగాన్ని కొత్త మలుపు తిప్పే ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుగా భావిస్తున్న చారిత్రక ఖిల్లా రోప్‌వే నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఖమ్మం నగరానికి పర్యాటక కేంద్రంగా ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. సచివాలయంలో కీలక భేటీ శుక్రవారం హైదరాబాద్‌లో రోప్‌వే నిర్మాణ బాధ్యతలు చేపట్టిన రోప్‌వే సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సీఈఓ రంజిత్ పక్రాసీ మంత్రి తుమ్మలతో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఖిల్లా రోప్‌వే నిర్మాణ పనుల పురోగతి, ఇప్పటివరకు పూర్తైన దశలు, భవిష్యత్తు కార్యాచరణపై విస్తృతంగా చర్చ జరిగింది.

### పనుల స్థితిగతులపై సమీక్ష

రోప్‌వే నిర్మాణ పనులు ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయో సీఈఓ రంజిత్ పక్రాసీ మంత్రి తుమ్మలకు సవివరంగా వివరించారు. భూసేకరణ, సాంకేతిక అంశాలు, నిర్మాణ పనుల షెడ్యూల్‌పై సమగ్ర నివేదిక సమర్పించారు. పనులు మరింత వేగంగా సాగేందుకు అవసరమైన అంశాలను మంత్రి తుమ్మల అడిగి తెలుసుకున్నారు.

### పర్యాటక శాఖ మంత్రి మరియు అధికారులతో ఫోన్‌లో సమీక్ష

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు టూరిజం కమిషనర్ వల్లూరి క్రాంతితో ఫోన్‌లో మాట్లాడారు. ఖిల్లా రోప్‌వే నిర్మాణానికి అవసరమైన నిధులను వెంటనే విడుదల చేసి, పనులు ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ప్రాజెక్టుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు.

### ఖమ్మం మున్సిపల్ కమిషనర్‌కు స్పష్టమైన ఆదేశాలు

ఖిల్లా రోప్‌వే నిర్మాణ పనులు పునాది స్థాయిలో వేగవంతం అయ్యేలా చూడాలని ఖమ్మం మున్సిపల్ కమిషనర్ కు మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. రోప్‌వే కంపెనీ ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ చిన్నచిన్న సమస్యలు కూడా వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఎక్కడా పనులు ఆగకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.

### ఖమ్మం పర్యాటకానికి కీలక ప్రాజెక్టు

చారిత్రక ప్రాధాన్యం కలిగిన ఖమ్మం ఖిల్లా ప్రాంతానికి రోప్‌వే నిర్మాణం పూర్తయితే పర్యాటక రంగంలో కొత్త అధ్యాయం మొదలవుతుందని మంత్రి తుమ్మల అభిప్రాయ పడ్డారు. రోప్‌వే ద్వారా ఖిల్లా ప్రాంతాన్ని సందర్శించే పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని, దీంతో ఖమ్మం నగర ఆర్థిక వ్యవస్థకు కూడా ఊతం లభిస్తుందని తెలిపారు.

### ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం

ఖమ్మం పర్యాటక రంగంలో మకుటంలా నిలిచే ఈ రోప్‌వే నిర్మాణానికి అవసరమైన అన్ని సహాయ సహకారాలను ప్రభుత్వ పరంగా అందిస్తామని మంత్రి తుమ్మల హామీ ఇచ్చారు. రోప్‌వే కంపెనీ సీఈఓ రంజిత్ పక్రాసీకి పూర్తి భరోసా కల్పిస్తూ, పనులు నిర్ణీత గడువులో పూర్తయ్యేలా ప్రభుత్వ యంత్రాంగం అంతా కలిసి పనిచేస్తుందని తెలిపారు.

### ఉపాధి అవకాశాలు స్థానిక అభివృద్ధి

ఖిల్లా రోప్‌వే ప్రాజెక్టు పూర్తయితే పర్యాటకుల సంఖ్య పెరగడమే కాకుండా, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. హోటళ్లు, రవాణా, గైడ్ సేవలు తదితర రంగాలకు డిమాండ్ పెరిగే అవకాశముందని చెబుతున్నారు. ఖమ్మం నగరాన్ని పర్యాటక పటంలో ప్రత్యేకంగా నిలబెట్టే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఖిల్లా రోప్‌వే ప్రాజెక్టు భవిష్యత్తులో జిల్లాకు కీలక ఆర్థిక వనరుగా మారుతుందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు.

## ధన్యజీవి ఏపూరి సీతయ్య : సీపీఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు

ఖమ్మం, చింతకాని, నేటి శుభోదయ ::: సీపీఐ సీనియర్ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధుడు నాగిలిగొండ గ్రామానికి చెందిన ఏపూరి సీతయ్య ధన్యజీవి అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. నాగిలిగొండ గ్రామానికి చెందిన ఏపూరి సీతయ్య (90) బుధవారం అనారోగ్యంతో మరణించిన విషయం విదితమే. ఆయన మరణవార్త తెలుసుకున్న కూనంనేని శుక్రవారం నాగిలిగొండ లోని ఆయన నివాసానికి వెళ్లి సీతయ్య, మృతదేహంపై పార్టీ జెండా ఉంచి





పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ సీతయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో కొరియర్ గా పనిచేశారని, బ్రతికినంతకాలం ఎర్రజెండా ని ఎత్తుకొని పార్టీ అభివృద్ధి కోసం ఎంతగానో కృషిచేశాడన్నారు.ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమం బలపడటానికి సీతయ్య పాత్ర ఎనలేనిదన్నారు. సీతయ్య కుటుంబం కూడా తండ్రి బాటలోనే నడుస్తుందన్నారు. సీతయ్య కుమారుడు రవీంద్రబాబు జిల్లా కార్యవర్గ సభ్యుడిగా పనిచేస్తున్నాడన్నారు. సీతయ్య కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో పార్టీ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొండవర్తి గోవిందరావు, ఎర్రా బాబు దొండపాటి రమేష్, ఏపూరి లతాదేవి, పోటు కళావతి, ఏనుగు గాంధీ, పావులూరి మల్లిఖార్జునరావు, కూచిపూడి రవి, ఏనుగు వెంకటేశ్వరరావు, పార్టీ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, సహాయ కార్యదర్శి అబ్బూరి మహేష్, జిలా కౌన్సిల్ సభ్యులు రాసాల మోహన్ రావు, తాటి నిర్మల, కన్నెబోయిన విజయమ్మ, ఏసు, నేరడ, బస్వాపురం సర్పంచులు దూసరీ నేతాజీ, ఆవుల నర్సింహారావు, సిపిఐ నాయకులు తాళ్లూరి యాదగిరి, తాళ్లూరి పుల్లయ్య, బొడ్డు కొండలరావు, నక్కనబోయిన కృష్ణ నారపోగు నాగార్జున నాగిలిగొండ శాఖ కార్యదర్శి చాట్ల రమేష్ , బాబు, ముఖర్జీ, షేక్ హుస్సేన్, ఏపూరి నర్సయ్య తదితరులు నివాళులర్పించారు.

### పలు పార్టీ నాయకుల నివాళి

సీతయ్య మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు, మడుపల్లి భాస్కర్, పెంట్యాల అప్పారావు, పెంట్యాల పుల్లయ్య, మాజీ ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, ఆలస్యం బసవయ్య, కాంద్ర పిచ్చయ్య, టీడీపీ మండలఅధ్యక్షుడు తెలుకుంట్ల శ్రీను, బొరాన మండల కార్యదర్శి బొడ్డు వెంకటరామారావు, మాజీ వైస్ ఎంపీపీ గురిజాల హనుమంతరావు, మంకెన రమేష్, వేముల నర్సయ్య, వంకాయలపాటి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ చాట్ల సురేష్, గడ్డం శ్రీను, సీపీఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, నాయకులు కొంద్రు జానకిరామయ్య, ఓబెనబోయిన వీరబాబు, మద్దిని బసవయ్య తదితరులు నివాళులర్పించారు.

## ప్రియదర్శిని కళాశాలలో ఘనంగా ట్రెడిషనల్ డే, ఫుడ్ ఫెస్టివల్

ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన విద్యార్థినుల సాంస్కృతిక ప్రతిభను ప్రోత్స హించేందుకు ట్రెడిషనల్ డే,ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ మన భారతీయ సంప్రదాయాలు, సంస్కృతి ప్రపంచానికి గర్వకారణం. నేటి యువత ఆధునిక విద్యతో పాటు మన ఆచారాలు, విలువలను తెలుసుకొని ముందుకు సాగాలని. ట్రెడిషనల్ డే వంటి కార్యక్రమాలు విద్యార్థినుల్లో మన సంస్కృతిపై గౌరవాన్ని పెంపొందిస్తాయని,





అదేవిధంగా ఫుడ్ ఫెస్టివల్ ద్వారా వివిధ ప్రాంతాల ఆహార సంప్రదాయాలను తెలుసుకోవడం, పరస్పర స్నేహభావాన్ని పెంచుకోవడం జరుగుతుందని, ఈ కార్యక్రమాలు విద్యార్థినులలో సృజనాత్మకతను, నాయకత్వ లక్షణాలను మరింతగా అభివృద్ధి చేస్తాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. గోపాల్ మాట్లాడుతూ విద్య అనేది కేవలం పుస్తకాల జ్ఞానానికే పరిమితం కాకుండా, విద్యార్థినులలో సాంస్కృతిక విలువలు, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఎంతో ఉందని , అందుకే ప్రియదర్శిని కళాశాలలో విద్యతో పాటు సహపాఠ్య కార్యక్రమాలకు కూడా సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని, ఈ కార్యక్రమం విద్యార్థినులలో టీమ్‌వర్క్, నిర్వహణ సామర్థ్యం, నాయకత్వ లక్షణాలను మరింతగా అభివృద్ధి చేస్తుందని, ప్రియదర్శిని కళాశాల విద్యార్థినులు చదువుతో పాటు సాంస్కృతిక రంగాలలో కూడా ప్రతిభను చాటుకోవడం ఎంతో గర్వకారణమని భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థినుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ ట్రెడిషనల్ డే



కార్యక్రమం మన భారతీయ సంస్కృతి, సంప్రదాయ వైభవాన్ని యువతకు చేరువ చేసే అద్భుతమైన వేదిక, అలాగే ఫుడ్ ఫెస్టివల్ ద్వారా విద్యార్థినులు మన దేశ ఆహార సంప్రదాయాలను, వివిధ రాష్ట్రాల ప్రత్యేక వంటకాల విశిష్టతను తెలుసుకునే అవకాశం లభిస్తుందని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థినులకు కేవలం ఆనందాన్ని మాత్రమే కాకుండా, జీవితంలో అవసరమైన అనేక నైపుణ్యాలను అందిస్తాయని తెలిపారు. ఈ ఫుడ్ ఫెస్టివల్‌లో విద్యార్థినులు వివిధ రకాల సంప్రదాయ వంటకాలను ప్రదర్శించి సందర్శకులను ఆకట్టుకున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఉత్తర, దక్షిణ భారతీయ ప్రత్యేక వంటకాల స్టాళ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఇంజం నరసింహారావు మాట్లాడుతూ ట్రెడిషనల్ డే మరియు ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఎంతో విజయవంతంగా నిర్వహించిన విభాగ అధ్యాపక బృందాన్ని మరియు విద్యార్థినులను హృదయపూర్వకంగా అభినందిస్తు భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తూ కళాశాల ఖ్యాతిని మరింత పెంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కాటేపల్లి అప్పారావు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



# అట్టహాసంగా సిపిఐ అభ్యర్థుల నామినేషన్

## పాల్గొన్న భాగం హేమంతరావు, దండి సురేష్






ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎదులాపురం మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా 28, 29, 30, 31,32 ,24 ,19, 16, 3 వార్డులకు సిపిఐ అభ్యర్థులు శుక్రవారం అట్టహాసంగా నామినేషన్లు దాఖలు చేశారు. తొలుత ఎర్రజెండాల రెపరెపల నడుమ ద్విచక్ర వాహన ర్యాలీగా నామినేషన్ కేంద్రం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా అభ్యర్థుల నామినేషన్లలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుచ్చకాయల కమలాకర్, మెడకంటి చిన్న వెంకటరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, వెంపటి సురేందర్, నాయకుడు చిన్న సైదిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపాలిటీ నాయకులు, యువజన సంఘం సభ్యులు, మహిళా సమైక్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# గాంధీ చూపిన అహింస మార్గంలోనే సేవ...

## వర్ధంతిలో ఘన నివాళులు



నేరేడ్ మెట్, జనవరి 30:**(నేటి శుభోదయ):** మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మానవసేవే మాధవసేవ గ్రూప్ ఆధ్వర్యంలో మల్కాజ్గిరి నియోజకవర్గం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్‌లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మానవసేవే మాధవసేవ గ్రూప్ అధ్యక్షుడు కుమ్మరి రాజు మాట్లాడుతూ, అహింసను ఆయుధంగా మార్చుకొని దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన మహా పురుషుడు మహాత్మా గాంధీ అని అన్నారు. గాంధీతో పాటు ఎందరో మహనీయులు చేసిన త్యాగాల ఫలితంగానే మన దేశానికి స్వాతంత్రం లభించిందని, అలాంటి మహనీయులను వారి జయంతి, వర్ధంతి సందర్భాల్లో స్మరించుకొని గౌరవించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డిపల్లి శ్రీనివాస్ ముదిరాజ్, జంగాల శ్రీరామ్ యాదవ్, శ్రీనివాస్ చారి, యాదగిరి, హాస్టల్ లింగం, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యుల్ కులాల అభివృద్ధి శాఖ ఖమ్మం జిల్లా వారి ఆధ్వర్యంలో పౌర హక్కులపై రామన్నపేట ఎస్ సి కాలనీలో అవగాహన సదస్సు

## పౌర హక్కుల పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి : వక్తలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: సమాజంలో ప్రతి ఒక్కరూ పౌరులకు రాజ్యాంగం కల్పించిన హక్కుల పై అవగాహన కలిగి ఉండాలని ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు అన్నారు. శుక్రవారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం కార్పొరేషన్ 60వ డివిజన్ రామన్నపేట లో పౌరహక్కుల పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి పౌరహక్కుల పై అవగాహన ఉండాలని, ఎవరికైనా పౌర హక్కుల భంగం కలిగితే మా దృష్టికి తీసుకరావచ్చని అన్నారు. పోలీస్ శాఖ నుండి కూడా సహాయం పొందవచ్చని తెలిపారు. హెచ్ డబ్లూఓ నెల్లూరి విజయ మాట్లాడుతూ మీకు నేరుగా అవగాహన కల్పించాలనే ఉద్దేశం తో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ ఎస్ ఐ భీమా, ఆర్ ఐ లు కృష్ణ , సత్యనారాయణ, విఆర్ ఓ బ్రహ్మం తో పాటు రామన్నపేట గ్రామపెద్దలు భోజెడ్ల సూర్యారావు, గుత్తా నరేష్, షేక్ జానిమియా, పీట్ల కృష్ణ మూర్తి, పడిగెల నాగేశ్వరరావు, ఆరెంపల కొరివి,దోసపాటి శ్రీను,ఆరెంపల అంబేద్కర్,ఆరెంపల వెంకులు, వంకాయల యోహాను,బంక వెంకన్న,ఆరెంపల నరేష్,కీసరి నాగరాజు, డాక్టర్ నగేష్, నామ ఏసురత్నం,సాత్విక్,సన్నీ తో పాటు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొనడం జరిగింది.

# ప్రాథమిక పాఠశాలకు సౌండ్ సిస్టం విరాళంగా అందజేత



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం (నేటిశుభోదయ)జనవరి 30.: సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామంలో గల ప్రాథమిక ఉన్నత పాఠశాలకు డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి మైక్ సెట్(సౌండ్ బాక్స్) కొనుగోలుకు అవసరమైన 20,000 రూపాయలను విరళంగా అందజేశరు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతు గ్రామీణ ప్రాంతంల్లోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అందరు సహకరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నరు. విద్యార్థులకు మెరుగైన విద్య వాతావరణం కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. విరళం అందించిన వెల్మ భాస్కర్ రెడ్డికి గ్రామ ప్రజలు, పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఈ సహకరం విద్యర్థులకు ఎంతో ఉపయోగపడుతుందని వారు అభిప్రాయపడ్డరు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ యూత్ ప్రెసిడెంట్ తుంపల్లి మహేందర్, గడ్కోల్ గ్రామ సర్పంచ్ లతశంకర్, కొండపుర్ సర్పంచ్ మానసశ్రీధర్, గోప్యతండ సర్పంచ్ సంతోష్ నాయక్, గడ్కోల్ ఉప సర్పంచ్ సంపత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు సంతోష్ నాయక్, మాజీ ఎంపీటీసీ గొల్ల లింబన్న, మామిడి రాములు, ముషీర్ నగర్ మజీ ఎంపీటీసి నౌసీలాల్, నిరజ్, మోతె నవీన్, బసంత్, రమేష్ రెడ్డి, గొల్ల శ్రీనివాస్ యాదవ్, విడిసి సభ్యులు మల్కి సంజీవ్, విజయ్, సంతోష్, యువనాయకుడు జయరం, అలాగే పాఠశాల ఉపాధ్యయులు తదితరులు పాల్గొన్నరు.

# రంపఎర్రంపాలెం లో స్పర్శ లెప్రసి పై అవగాహన కార్యక్రమం



నేటిశుభోదయ-గోకవరం.: మండలంలోని రంప యర్రంపాలెం గ్రామము నందు స్పర్శ లెప్రసీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సర్పంచ్ బాధంపూడి హర్షిత సమక్షంలో జి. కొత్త పల్లి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. వివక్షతను అంతం చేయడం గౌరవాన్ని కాపాడడం అనే నినాదం తో జనవరి 30నుండి ఫిబ్రవరి 13వరకు ప్రజలకు అందుబాటులో ఆరోగ్య పరీక్షలు చేస్తారని, ప్రజలందరూ సహకరించాలని వైద్యాధికారి డాక్టర్. తిరన్ తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ నాయకులు గ్రామప్రజలు పాల్గొని లెప్రసి అంతం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో సత్యం వెంకటేశ్వరరావు, నారా ప్రసాద్,బాదంపూడి ప్రకాష్, జాజుల అవతారం వైద్య సిబ్బంది ఏమ్. ఎల్. హెచ్. పి.మాధురి, హెల్త్ అసిస్టెంట్ రమణ ఆశాలు విమల, అచ్చియమ్మ, పాపారత్నం, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు ఫిజియోథెరపీ అవగహన సదస్సు ఏర్పటు




నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం (నేటిశుభోదయ)జనవరి 30.: ధర్పల్లి మండల పరిషత్ కార్యాలయంలో నిమ్స్ ఆసుపత్రి ఫిజియోథెరపీ వైద్యుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. మండల పరిషత్ పంచాయతీ, ఉపాధి హామీ సిబ్బంది, ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు వైద్యులు వివరించారు. నిత్యం పని ఒత్తిడిలో ఉండే సిబ్బంది ఫిజియోథెరపీ ద్వార ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో సూచించారు. కార్యక్రమంలో చెలిమెల శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిన్న బాలురాజు తదితరులు పాల్గొన్నారు.

# గడ్డం అనన్య నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్

## కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థి గా గడ్డం అనన్య



నేటి శుభోదయ వికారాబాద్ 30 జనవరి : వికారాబాద్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 17వ వార్డు నుంచి కౌన్సిలర్ అభ్యర్థిగా గడ్డం అనన్య నామినేషన్ దాఖలు చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. గౌరవ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కుమార్తె అయిన అనన్య కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలోకి దిగడంతో ఈ పోటీపై మొదటి నుంచే ఆసక్తి నెలకొంది. నామినేషన్ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్‌తో పాటు పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు. అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఉండటం అనన్యకు ప్రధాన బలంగా మారగా, తండ్రిగా, శాసనసభ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్ స్వయంగా రంగంలోకి దిగే అవకాశం ఉండటం ఆమె విజయానికి మరింత బలం చేకూర్చే అంశంగా భావిస్తున్నారు. కుమార్తె గెలుపుకోసం పార్టీ అంతర్గత శక్తులను కూడా ఏకతాటిపైకి తీసుకొచ్చే ప్రయత్నాలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ అన్ని రాజకీయ సమీకరణాలు కలిసి అనన్య అభ్యర్థిత్వాన్ని బలమైనదిగా మార్చుతున్నాయని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# మధురపూడి విమానాశ్రయంలో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే బలరామకృష్ణ..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); కాకినాడ పర్యటన నిమిత్తం శుక్రవారం మధురపూడి విమానాశ్రయానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఘన స్వాగతం పలికారు. కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, తదితరులు కూడా ఆయనకు స్వాగతం పలికారు. మంత్రి నారా లోకేష్ ఉదయం 9:30 గంటల ప్రాంతంలో గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో ఇక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మధురపూడి విమానాశ్రయంలో స్థానిక ఎమ్మెల్యే బలరామకృష్ణ తో పాటు ఎన్డీఏ పార్టీ ప్రముఖులు, జిల్లా అధికారులు లోకేష్ కి ఘనంగా స్వాగతం పలికారు. కొద్దిసేపు వారితో ఆయన మాట్లాడిన అనంతరం రోడ్డు మార్గం గుండా బూరుగుపూడి, దోసకాయలపల్లి, రాజానగరం మీదుగా ప్రత్యేక కాన్వాయలో కాకినాడ బయలుదేరి వెళ్లారు. రాత్రి 9 గంటల ప్రాంతంలో మంత్రి లోకేష్ ఇక్కడి నుంచి తిరిగి బయలుదేరి హైదరాబాద్ వెళ్ళనున్నారు.



# ఎస్.టి.యూ ఆధ్వర్యంలో దశల వారీ పోరాటం



నేటిశుభోదయ-గోకవరం.: ప్రభుత్వం అధికారంలో వచ్చే ముందు ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు మ్యానిఫెస్టోలో ఇచ్చినహామీలు అయిన 12 వ వేతన సవరణ సంఘం ఏర్పాటు చేసి 30% మధ్యంతర భృతి, ఆర్థిక బకాయిలు, సీపీ ఎస్. రద్దు చేసి ఓ.పి.ఎస్. విధానం అమలు చేయటం , పదవి విరమణ చేసిన వారికి మొదటి రోజు నుండే పెన్షన్ సౌకర్యాలు, బకాయిల పడ్డ 4 డి.ఏ. మంజూరు తదితర హామీలు అమలు కోరుతూ ఎస్.టీ.యూ రాష్ట్ర శాఖ దశల వారీ పోరాట కార్యక్రమంలో 3 దశల పోరాటం లో భాగంగా 1 దశ గా జనవరి 30 న మండల గోకవరం తహసీల్దార్ కి వినతి పత్రం సమర్పణ నిమిత్తం డిప్యూటీ తహసీల్దార్ కి ఎస్.టి.యూ గోకవరం మండల శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.టి.యూ మండల శాఖ అధ్యక్షులు ఓ.వి రమణ శర్మ, ప్రధాన కార్యదర్శి కె. నాగేంద్ర బాబు, అధ్యక్షులు బి. రామకృష్ణ, ఆర్థిక కార్యదర్శి కె. రామ చంద్రుడు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణ, మండల బాధ్యులు సిహెచ్. వెంకట రావు,కె. కుమారి, రుజ్వాన్ ఖాతూన్, బి. సూరిబాబు, రిటైర్డ్ ఉపాధ్యాయులు కె. నాగేంద్ర రావు పాల్గొన్నారు.

# మహాత్మ జాతిపితకు ఘన నివాళి అర్పించిన కాకిశ్వర్ ముదిరాజ్

## జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 30:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కేంద్రంలో కాకి ఈశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి కార్యక్రమము ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహేశ్వరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మొహమ్మద్ అబ్దుల్ జావిద్. అల్లే బిక్షపతి. మహేశ్వరం గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్. ఎండి తండా ఇందిరమ్మ కమిటీ సభ్యులు వి. నాగేందర్ నాయక్. కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షులు గద గూటి హరికృష్ణ ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మహేశ్వరం మండల్ చైర్మన్ మహ్మద్ ఇర్షాద్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా. మహేశ్వరం మండల యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నడికుడ రాకేష్ ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోల్కొండ సాంబయ్య. మోతే యాదయ్య. గగనం అంజయ్య. గడ్డం నారాయణరెడ్డి. యువ నాయకుడు పినముని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# భద్రాచలం కు పాదయాత్రగా అన్నపూర్ణ సమేత అభయాంజనేయ భక్త బృందం



దమ్మపేట ప్రతి నిది నేటి శుభోదయ- దమ్మపేట మండల కేంద్రానికి చెందిన అన్నపూర్ణ సమేత అభయాంజనేయ భక్త బృందం ఆధ్వర్యంలో అయోధ్య రామ మందిరం ధ్వజోత్సవం పూర్తయిన సందర్భంగా దమ్మపేట నుండి భద్రాచలం వరకు భక్తిశ్రద్ధలతో పాదయాత్ర నిర్వహించారు. శ్రీ సీతారామచంద్రస్వామివారి దర్శనం కోసం భక్తులు ఉత్సాహంగా ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. భక్తులు మార్గమంతా భజనలు, నామస్మరణలతో భక్తి భావాన్ని వ్యక్తపరుస్తూ భద్రాచలం చేరుకుని శ్రీ సీతారామచంద్రస్వామివారిని దర్శించుకోనున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు యాత్ర విజయవంతం కావాలని, అందరూ క్షేమంగా గమ్యస్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ పాదయాత్రలో రామదండు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కొండపల్లి నాగవర్ధని, శ్రీదేవి, వెంకటాచారి, చెన్నారావు, రమేష్,సుధా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా

## సమావేశం నిర్వహించిన తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి.ప్రభాకర్ రెడ్డి



యాడికి జనవరి 30 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల కేంద్రమైన యాడికి నందు వెలసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరిలో జరగనున్న బ్రహ్మోత్సవాల గురించి చర్చించుటకు శుక్రవారం ఉదయం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం నందు తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి.ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన ఆలయ ప్రధాన అర్చకులు, ఆయకట్టు దారులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలతో కలిసి తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి.ప్రభాకర్ రెడ్డి సమావేశం నిర్వహించడం జరిగినది. మున్సిపల్ చైర్మన్ జె.సి.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో జరగబోయే శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు మొదలైనప్పటినుండి బ్రహ్మోత్సవాలు ముగిసే వరకు అందరి సహకారంతో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిద్దామని తెలిపారు. ఈ సమావేశంలో మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.



# గాంధీజీ ఆశయాలు నేటి తరానికి ఆదర్శం

## – సర్పంచ్ రమేష్ యాదవ్



కేశంపేట,నేటి శుభోదయ: కేశంపేట మండల పరిధిలోని చింతకుంటపల్లి గ్రామంలో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పోచమోని రమేష్ యాదవ్ మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గాంధీజీ ఆశయాలు, అహింస మార్గం నేటి తరానికి మార్గదర్శకమని, సత్యం, శాంతి, సమానత్వ విలువలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ మురళి, ఉపాధ్యాయులు సుచరిత, ఉపసర్పంచ్ సంధ్య శ్రీకాంత్, మాజీ ఉపసర్పంచ్ పద్మ, మాజీ ఎంపీటీసీ యాదగిరి పాల్గొన్నారు. అలాగే గ్రామస్తులు కాశిమ్ అలీ, కుమార్, వినోద్, మహిబెల్లి తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకం

## బీస కరుణాకర్ రెడ్డి



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయ కమిటీ సభ్యుడు బీస కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బీస కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య సాధనలో మహాత్మా గాంధీ పోషించిన పాత్ర చరిత్రాత్మకమని అన్నారు. అహింస, సత్యాగ్రహం, సమానత్వం వంటి విలువలతో దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు. ఆయన ఆశయాలు నేటి తరానికి కూడా మార్గదర్శకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవి నాయక్, మాజీ ఎంపీటీసీ రంగయ్య, మాజీ సర్పంచ్ పోగుల భీమయ్య నరసింహారెడ్డి, వార్డు సభ్యులు పోగుల నర్సింలు, పోగుల నరేష్, గుత్తి చంద్రయ్య, లచ్చి రామ్ నాయక్ పాల్గొన్నారు. అలాగే నాయకులు లలామెని చంద్రయ్య, గుత్తి శేఖర్, రాఘవాచారి, సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్, రొయ్యల నరసింహులు, జైపాల్ రెడ్డి, కావలి సత్తయ్య, లింగందన కృష్ణయ్య గౌడ్, లాలమెని లక్మయ్య, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో దాగి ఉన్న సైన్స్ అండ్ ఆర్ట్స్ నమూనాల ప్రదర్శన






నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (నేటిశుభోదయ)జనవరి 30.: సిరికొండ మండల కేంద్రంలోని పీఎం శ్రీ తెలంగాణ ప్రభుత్వ ఆదర్శ పాఠశాల మరియు కళాశాల ఆవరణంలో విద్యార్థుల సృజనాత్మకతను చాటిచెప్పేలా నిర్వహించిన కళా మరియు కారకౌశల ప్రదర్శన విద్యార్థులు తల్లిదండ్రులు, సందర్శకులను విశేషంగా అకట్టుకుంది. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యలను వెలికితీసే ఉద్దేశంతో పాఠశాల ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో ఈ ప్రదర్శనను అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రదర్శన విశేషాలు వైవిద్య భరితమైన నమునలు. విద్యార్థులు వ్యర్థ పదార్థల నుండి ఉపయోగకరమైన వస్తువులు మట్టితో చేసిన కళకృతులు, పెయింటింగ్స్, ఎంబ్రాయిడింగ్ వర్క్స్, మరియు వివిధ రకాల హ్యాండీక్రాఫ్ట్ లను ప్రదర్శించారు. సాంకేతికత మరియు సాంప్రదయం భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే చిత్రపటాలతో పాటు ఆధునిక సైన్స్ అండ్ ఆర్ట్స్ మేళవింపుతో రూపొందించిన నమూనలు ప్రత్యేక ఆకర్షణంగా నిలిచాయి. నైపుణ్య ప్రదర్శన విద్యార్థులు తాము తయారుచేసిన వస్తువుల వెనుక ఉన్న ఉద్దేశ్యన్ని మరియు తయారీ విధానాన్ని సందర్శకులకు వివరించిన తీరు వారి ఆత్మ విశ్వాసాన్ని చాటిచెప్పింది. ఈ కార్యక్రమంనికి హాజరైన ఉపాధ్యాయులు మాట్లాడుతూ నేటి విద్యవిధానంలో కేవలము పుస్తక పఠనమే కాకుండ ఇలాంటి కళా ప్రదర్శనల ద్వార విద్యార్థులలో ఆలోచన శక్తి మరియు సృజనాత్మకత పెరుగుతయిని తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులకి అన్ని రంగాల్లో తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఈ ప్రదర్శన విజయవంతం కావడనికి సహకరించిన ఉపాధ్యాయ బృందన్నికి మరియు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

# ముగిసిన మున్సిపల్ నామినేషన్ల పర్వం

### ర్యాలీలు, నినాదాలతో మారుమోగిన పట్టణాలు... 'చైర్మన్ పీఠం మాదే'నని నేతల ధీమా



శామీర్ పేట, జనవరి 30:(**నేటి శుభోదయ**): మేడ్చల్ జిల్లా పరిధిలోని ఎంసిపల్లి, అలియాబాద్, ఎల్లంపేట మున్సిపాలిటీలలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల పర్వం ఘనంగా ముగిసింది. నామినేషన్ చివరి రోజున పట్టణాల్లో రాజకీయ ఉత్సాహం ఉరకలెత్తింది. వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీలతో నామినేషన్ కేంద్రాలకు చేరుకున్నారు. ప్రధాన రహదారులు నినాదాలతో మారుమోగాయి. డప్పుల మోతలు, జానపద కళాకారుల నృత్యాలు, జెండాలతో అలంకరించిన వాహనాల నడుమ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నామినేషన్ కేంద్రాల వద్ద భారీగా జనసంద్రం నెలకొనడంతో పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. నామినేషన్లు సమర్పించిన అనంతరం పార్టీ నేతలు,




కార్యకర్తలు 'గెలుపు మాదే... చైర్మన్ పీఠం మాదే' అంటూ నినాదాలు చేస్తూ తమ అభ్యర్థులకు ఉత్సాహం నింపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ, భారతీయ జనతా పార్టీ, తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీల అభ్యర్థులు ప్రధానంగా పోటీలో ఉండటంతో పోరు ఉత్కంఠగా మారింది. మున్సిపల్ పాలనపై పట్టుకోసం అన్ని పార్టీలు గట్టి వ్యూహాలతో బరిలోకి దిగడంతో, ఈ ఎన్నికలు హోరాహోరీగా సాగే సూచనలు కనిపిస్తున్నాయి. నామినేషన్ల ఘట్టం ముగియడంతో ఇక ప్రచార రంగం మరింత వేడెక్కనుంది.

# కల్తీ నెయ్యి తోనే స్వామివారి ప్రసాదాలు తయారు చేశారు.... బయట పెట్టిన సిట్..

### రూ 59.71 లక్షల కేజీల కల్తీ నెయ్యితోనే 234 కోట్లు దోచేసిన వైనాన్ని బయటపెట్టిన సీట్..... పాలు వెన్న లేకుండా రసాయనాలతో చేసిన నెయ్యితో భారీ మోసం..... టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



నేటి శుభోదయ అమరావతి జనవరి 30 : వైసీపీ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రంలో అవినీతి అక్రమాలు జరిగాయని వైసిపి ప్రభుత్వంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డు తయారీలో వాడింది ముమ్మాటికి కల్తీ నెయ్యి అని,ఆ కల్తీ నెయ్యితోనే స్వామివారి ప్రసాదాలు తయారు చేసి తీరని పాపం చేశారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్లరమేష్. మండిపడ్డారు అమరావతిలో శనివారం అయిన విలేకరులతో మాట్లాడుతూ తిరుమలలో కల్తీ నెయ్యి 59.71 లక్షల కేజీల కల్తీ నెయ్యితోనే 234 కోట్ల రూపాయలు దోచేసిన వైనాన్ని సిట్ అధికారులు బయటపెట్టారని ఆయన తెలిపారు సుప్రీం కోర్టు ఆధ్వర్యంలో దర్యాప్తు నిర్వహిస్తున్న సిబిఐ సీట్ అధికారులు కూడా ఇదే విషయాన్ని నిర్ధారించారని ఆయన తెలిపారు ఇప్పుడు జగన్ రెడ్డి ఈ విషయం పై ఏమి సమాధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు చుక్క పాలు లేకుండా రసాయనాలతోనే ఆ పవిత్ర పదార్థాలతో కోట్లాది లడ్డు తయారు చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీస్తారని ఆయన విమర్శించారు తిరుమలలో లడ్డు ప్రసాదం కల్తీ నెయ్యితో తయారు చేశారని జగన్ ముఠా హస్తముందని సిట్ అధికారులు తేల్చారని ఆయన తెలిపారు కల్తీ నెయ్యితోనే స్వామి వాఆ కల్తీ నెయ్యితోనే స్వామి వారి ప్రసాదాలు తయారుచేశారని సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో దర్యాప్తు నిర్వహిస్తున్న సిబిఐ, సిట్ అధికారులు కూడా నిర్ధారించారు. అయిదేళ్ల వైసీపీ పాలనలో 1.61 కోట్ల కిలోల నెయ్యి కొనుగోలు చేయగా అందులో 60 లక్షల కిలోల కల్తీ నెయ్యితో దాదాపు 20 కోట్ల శ్రీవారి లడ్డూలు తయారుచేసి మహాపాపానికి పాల్పడ్డారని ఆయన విమర్శించారు స్వామి వారి ప్రసాదాల్లో ఉపయోగించే నెయ్యిలో జంతు కొవ్వు ఉందన్న ఎన్ డి డి బి. నివేదికను కూడా సిట్ ధృవీకరించిందని ఆయన తెలిపారు స్వామి వారి ప్రసాదాల్లో ఉపయోగించే నెయ్యిలో కల్తీ జరగలేదని, ఎన్ డి డి బి నివేదిక తప్పని చెప్పే దమ్ము, ధైర్యం జగన్ రెడ్డికి గానీ, వైసీపీ నేతలకు ఉందా? అని ఆయన ప్రశ్నించారు. ఎన్ డి డి బి. టీటీడీకి ఇచ్చిన నివేదికలో జంతు కొవ్వు కలిసిందన్న విషయాన్ని కూడా పొందుపరిచారని, కల్తీ నెయ్యి అని నాటి టీటీడీ ఈవోకి అధికారికంగా ల్యాబ్ నివేదిక ఇచ్చినా ఎటువంటి చర్య తీసుకోలేదని ఆయన విమర్శించారు హోటల్లో గ్లాస్ నచ్చలేదంటే వెంటనే మార్చేస్తారు. అలాగే వైసీపీ హయాంలో టెండర్ నిబంధనలు నచ్చలేదంటే గ్లాస్ మార్చినంత సులువుగా మార్చేశారని. 2019-24 మధ్య టీటీడీలో టెండర్ నిబంధనలను వైసీపీ ముఖ్యుల సిఫారసులతో ఇష్టానుసారంగా మార్చారని ఆయన విమర్శించారు. కల్తీ నెయ్యి తయారు చేసేందుకు మెనోగ్లిజరైడ్ పామాయిల్ ను ఎవరెవరి వద్ద కొన్నారో కూడా సాక్ష్యాధారణంతో సహా బయటపడిందని ఆయన తెలిపారు జగన్ కంపెనీలోని హవాలా మార్గంలో కోట్లాది రూపాయలు వచ్చి చేరిన విధంగానే కల్తీ నెయ్యి వ్యవహారం కూడా వైసీపీ పెద్దలకు హవాలా మార్గంలో కోట్లాది రూపాయలు ముట్టాయని ఆయన విమర్శించారు వైష్ణవి డైయిరీ బోలే బాబా డెయిరీల నుంచి కోట్లాది రూపాయలను హవాలా మార్గంలో వైసిపి నేతలకు చేరాయని ఆయన విమర్శించారు

# బూరుగుపూడి గేట్లో 'రుడా' చైర్మన్, నియోజకవర్గ ఇంచార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి కార్యాలయం వద్ద రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు ఘన స్వాగతం పలికిన తెలుగు తమ్ముళ్లు..!!

### ఎయిర్పోర్టు ప్రధాన రహదారి పొడవునా.. స్వాగత ద్వారాలు, పసుపు తోరణాలతో ముస్తాబు....





కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యా, కమ్యూనికేషన్ శాఖ మంత్రి నారా లోకేష్ రాజమండ్రి ఎయిర్పోర్ట్ నుండి నేరుగా కాకినాడ పలు అభివృద్ధి కార్యక్రమాలకు వెళ్లే మార్గమధ్యలో 'రూడా' చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాజానగరం నియోజకవర్గ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో అపూర్వ స్వాగతం లభించింది. కోరుకొండ మండలం బూరుగుపూడి గేట్ వద్ద గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఆయనకు హృదయపూర్వక స్వాగతం పలకడానికి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని వెంకటరమణ చౌదరి పిలుపు నివ్వడంతో నియోజకవర్గం నలుమూలల నుంచి అత్యధిక సంఖ్యలో టిడిపి శ్రేణులు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ మధురపూడి విమానాశ్రయం నుంచి కాకినాడ పర్యట నిమిత్తం వెళుతుండగా మార్గ మధ్యలో టిడిపి కార్యాలయం ముందు అత్యధిక సంఖ్యలో హాజరైన తెలుగు తమ్ముళ్లు అభిమానానికి లోకేష్ ముగ్దులై తన కాన్వాయ్ ని కొద్దిసేపు ఆపారు. ఈ సందర్భంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు లోకేష్ కు గుమ్మడికాయతో దిష్టి తీసి, హారతులు పట్టారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలకు లోకేష్ అభివాదాలు తెలియజేశారు. బొడ్డు వెంకటరమణ చౌదరితో కలిసి కార్యకర్తలకు చేతులు ఊపుతూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. లోకేష్ పర్యటన సందర్భంగా మధురపూడి విమానాశ్రయం నుంచి బురుగుపూడి గేట్, దోసకాయలపల్లి, రాజానగరం వరకు మార్గమధ్యలో భారీ ఎత్తున స్వాగత ద్వారాలు, టిడిపి జెండాలు, లోకేష్ కటౌట్లు ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతమంతా స్వాగత ద్వారాలు, తోరణాలతో పసుపు మయంగా మారిపోయింది. టిడిపి కార్యకర్తలు, అభిమానులతో నిండిపోయింది..

# దారి దోపిడి కేసును చేదించిన జహీరాబాద్ పోలీసులు..

### సుమారు 4.70 లక్షల విలువ గల దొంగ సొత్తు స్వాధీనం, నిందితుల రిమాండ్.. కేసు చేదనలో కీలకంగా వ్యవహరించిన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్




సంగారెడ్డి జిల్లా జహీరాబాద్, జనవరి 30 నేటి శుభోదయ: వివరాల్లోనికి వెళితే: తేదీ 22.01.2026 నాడు సాయంత్రం సుమారు 7:30 గంటల సమయంలో ఫిర్యాది ఆదర్శనగర్ కాలనీలో గల తన ఇంటికి వెళ్తుండగా పల్సర్ బైక్ పైన వచ్చిన ఇద్దరు వ్యక్తులు కత్తితో బెదిరించే ఆమె మెడలో ఉన్న రెండున్నర తులాల



పుస్తెలతాడును దొంగిలించుకుని వెళ్లారని జహీరాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ నందు దరఖాస్తు చేయగా కేసు నమోదు చేయడం జరిగింది. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ గారి ఆదేశానుసారం జహీరాబాద్ డిఎస్పి సైదా నాయక్ ఆధ్వర్యంలో ఇన్స్పెక్టర్ శివలింగం, టౌన్ ఎస్ఐ వినయ్ కుమార్, ఐడి పార్టీ సిబ్బందితో కూడిన బృందాలను ఏర్పాటు చేసి కేసు చేదించడానికి ముమ్మర తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీలలో భాగంగా ఈ రోజు తేదీ 30.01.2026 నాడు ఉదయం అందాజ 7 గంటల సమయంలో జహీరాబాద్ పట్టణంలో అల్గోల్ చౌరస్తా వద్ద గల మెహెఫీల్ హోటల్ వద్ద ఎస్ఐ వినయ్ కుమార్, ఐడి పార్టీ సిబ్బందితో వాహన తనిఖీ నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తులు పల్సర్ బైక్ పైన సంగారెడ్డి వైపు నుండి వస్తూ పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వారిని పట్టుకొని విచారించగా ఆదర్శనగర్ కాలనీలో దారి దోపిడీకి పాల్పడినది తామేనని అంగీకరించారు. నిందితుల నుండి 2.5 తులాల పూసతెల తాడు, 2-కత్తులు, 1-పల్సర్ బైక్ స్వాదినం చేసుకొని జుడీషియల్ రిమాండుకు తరలించడం జరిగింది. నిందితుల వివరాలు: 1) ఆయాజ్ తండ్రి ఆబేద్, వయస్సు 24 సం., వృత్తి: డ్రైవర్, గౌతం నగర్, పటాన్ చెర్వు. 2) మహ్మద్ నిజాం, వయస్సు 31 సం., వృత్తి కులీ పని, వేంకటేశ్వర



కాలనీ పటాన్ చెర్వు. (ఇరువురు కర్ణాటక రాష్ట్రానికి చెందినవారు) ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ నందు జహీరాబాద్ డిఎస్పీ సైదా నాయక్ మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ గారి ఆదేశానుసారం స్పెషల్ టీం లను ఏర్పాటు చేసి, సాంకేతిక పరిజ్ఞానం, సిసి టీవీల ఆదారంగా నిందితులను ఛేదించడం జరిగిందని అన్నారు. జిల్లా ప్రజలు సిసి టీవీల ప్రాధాన్యతను గుర్తించి, సిసిటీవి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ కేసు చేదనలో కీలకంగా వ్యవహరించిన ఇన్స్పెక్టర్ శివలింగం, ఎస్ఐ వినయ్ కుమార్, ఐడి పార్టీ సిబ్బందిని అభినందించి, రివార్డ్ లకు ప్రపోసల్ పంపించడం జరుగుతుంది అన్నారు.

# విద్యార్థుల సంక్షేమానికి ఎనలేని ప్రాధాన్యత ఇవ్వాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 30 నేటి శుభోదయ: ప్రభుత్వ గురుకులాలు,సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల భద్రత,సంక్షేమానికి ఎనలేని ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ గురుకులాలు,హాస్టళ్ల ప్రాంతీయ సమన్వయకర్తలు (ఆర్.సీ.ఓ)లు, నిర్వాహకులతో కలెక్టర్ సమీక్ష జరిపారు.ఇటీవల కామారెడ్డి జిల్లాలో చోటుచేసుకున్న సంఘటనలను ఉటంకిస్తూ,ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ తరహా ఉదంతాలు చోటుచేసుకోకుండా పిల్లల సంక్షేమంపై ప్రత్యేక



దృష్టిని కేంద్రీకరించాలని అధికారులను ఆదేశించారు.ప్రత్యేకించి బాలికల వసతి గృహాలు,గురుకులాల నిర్వహణ విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు.బాలికల హాస్టళ్లలో ఇతరులు ఎవరూ ప్రవేశించకుండా కట్టడి చేయాలని,తల్లిదండ్రులు వస్తేనే వారి వెంట ఇంటికి పంపాలని సూచించారు.సీ.సీ కెమెరాలు తప్పనిసరిగా పని చేయాలని అన్నారు.వసతి గృహాల ప్రాంగణాలు,పరిసరాలలో ఎక్కడైనా గుంతలు వంటివి ఉంటే తక్షణమే పూడ్చి వేయించాలని అన్నారు.పరిసరాల పరిశుభ్రత,శుభ్రమైన నీటి సరఫరా,ఆహార పరిశు భ్రత,పౌష్టిక ఆహారం అందించడానికి కావలసినటువంటి ఏర్పాట్లను అనునిత్యం పర్యవేక్షించాలన్నారు.గురుకులాలు,సంక్షేమ హాస్టళ్లలోని పరిసర ప్రాంతాలలో పిచ్చి మొక్కలు,గడ్డి వంటివి పెరగకుండా చూడాలని,పాముకాటు వంటి ప్రమాదాల నివారణకు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.క్రమం తప్పకుండా ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలన్నారు.మెనూ ప్రకారం శుభ్రమైన ఆహార పదార్థాలను అందించడానికి వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించడానికి,కలుషిత ఆహారం ద్వారా వ్యాధులు సోకకుండా ఫుడ్ పాయిజన్ సమస్యను నివారించడానికి శానిటేషన్ సిబ్బందికి, వంటగదిలో పని చేసే సిబ్బందికి తగిన సూచనలు చేయాలన్నారు. వంట పాత్రలు శుభ్రంగా కడిగేలా పర్యవేక్షణ జరపాలని,నిల్వ ఉంచిన నాన్ వెజ్ ను అందించకూడదని ఆదేశించారు.విద్యార్థులతో ఆప్యాయంగా వ్యవహరిస్తూ,తమ సొంత బిడ్డలుగా వారి సంక్షేమానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.విద్యార్థుల భద్రత విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్, ఆర్.సీ.ఓలు,హాస్టళ్ల నిర్వాహకులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


# గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న



సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ కూకట్పల్లి 30, 2026.: కూకట్పల్లి హౌసింగ్ బోర్డ్ లో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న, కోశాధికారి పుట్టినగేష్.అనంతరం ఆకాంక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు, సీనియర్ జర్నలిస్ట్ రామారావు ఆధ్వర్యంలో రాజేశ్వరి అనాధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రెటరీ అంజిబాబు జర్నలిస్ట్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక పాఠశాలకు సౌండ్ సిస్టం విరాళంగా అందజేత



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం (నేటిశుభోదయ) జనవరి 30.: సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామంలో గల ప్రాథమిక ఉన్నత పాఠశాలకు డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి మైక్ సెట్(సౌండ్ బాక్స్) కొనుగోలుకు అవసరమైన 20,000 రూపాయలను విరళంగా అందజేశరు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతు గ్రామీణ ప్రాంతంల్లోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అందరు సహకరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నరు. విద్యార్థులకు మెరుగైన విద్య వాతావరణం కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. విరళం అందించిన వెల్మ భాస్కర్ రెడ్డికి గ్రామ ప్రజలు, పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఈ సహకరం విద్యర్థులకు ఎంతో ఉపయోగపడుతుందని వారు అభిప్రాయపడ్డరు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ యూత్ ప్రెసిడెంట్ తుంపల్లి మహేందర్, గడ్కోల్ గ్రామ సర్పంచ్ లతశంకర్, కొండపుర్ సర్పంచ్ మానసశ్రీధర్, గోప్యతండ సర్పంచ్ సంతోష్ నాయక్, గడ్కోల్ ఉప సర్పంచ్ సంపత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు సంతోష్ నాయక్, మాజీ ఎంపీటీసీ గొల్ల లింబన్న, మామిడి రాములు, ముషీర్ నగర్ మజీ ఎంపీటీసి నౌసీలాల్, నిరజ్, మోతె నవీన్, బసంత్, రమేష్ రెడ్డి, గొల్ల శ్రీనివాస్ యాదవ్, విడిసి సభ్యులు మల్కి సంజీవ్, విజయ్, సంతోష్, యువనాయకుడు జయరం, అలాగే పాఠశాల ఉపాధ్యయులు తదితరులు పాల్గొన్నరు.

# పాత్రికేయ రంగంలో చిరస్మరణీయుడు మల్లెపూల నరేంద్ర




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 30 నేటి శుభోదయ: పాత్రికేయ రంగంలో మల్లెపూల నరేంద్ర చిరస్మరణీయుడని నరేంద్ర మెమోరియల్ స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ డి.సాయిలు అన్నారు.శు క్రవారం నిజామాబాద్ నగరంలోని ప్రెస్ క్లబ్ లో స్వర్గీయ జర్నలిస్ట్ మల్లెపూల నరేంద్ర 35వ వర్ధంతి స్మారక క్రీడల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో జర్నలిజం వృత్తి కత్తి మీద సాములాగా తయారైందని,ప్రభుత్వాలకు,ప్రజలకు వారధిగా నిలుస్తున్న జర్నలిస్టుల పైన దాడులు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు.స్వర్గీయ జర్నలిస్ట్ మల్లెపూలు నరేంద్ర1990 దశకంలో ఒకవైపు నక్సలైట్లు,మరోవైపు పోలీసులు ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటున్న సమయంలో అధికారులు వెళ్ళలేని గ్రామాలకు సైతం తానే ఒంటరిగా వెళ్లి వారి సమస్యలను వెలికి తీసేవాడన్నారు.అలాంటి సందర్భంలో వార్త సేకరణకై వెళ్లి నక్సలైట్ల పోలీసుల ఎదురుకాల్పుల్లో మరణించడం చాలా బాధాకరమన్నారు.నరేంద్రను ఆదర్శంగా తీసుకొని ఎంతో మంది యువకులు పాత్రికేయ రంగానికి వచ్చారని గుర్తు చేశారు.ఒక వ్యక్తి మరణిస్తే సంవత్సరమో రెండు మూడు సంవత్సరాలో సంస్మరణ నిర్వహిస్తారని కానీ మల్లెపూల నరేంద్ర మరణించి 35 సంవత్సరాలు గడుస్తున్నా జిల్లా జర్నలిస్టులు అతనిని స్మరించుకోవడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా జర్నలిస్టులకు నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వాగ్మారే సుభాష్,ఆర్గనైజింగ్ కార్యదర్శి బొచ్చ రాజు,జర్నలిస్టుల అటాక్స్ కమిటీ



చైర్మన్ బొబ్బిలి నర్సయ్య,ఐజెయు జనరల్ సెక్రెటరీ అరవింద్ బాలాజీ,ఫెడరేషన్ జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాశీచందర్ రెడ్డి,నరేంద్ర మెమోరియల్ స్పోర్ట్స్ కమిటీ కన్వీనర్ మల్లెపూల నర్సయ్య,సీనియర్ జర్నలిస్టులు,వీడియో జర్నలిస్టు ఫోటో జర్నలిస్టులు,నగర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ లో 70 లక్షల గంజాయి స్వాధీనం.. ఒకరు అరెస్ట్




సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ జనవరి 30 నేటి శుభోదయం : మండలంలోని పంచగామ శివారులో అక్రమంగా సాగు చేస్తున్న గంజాయిపై ఎక్సైజ్ పోలీసులు మెరుపు దాడి చేశారు. ఈ దాడుల్ లో ?70 లక్షల విలువైన 678 గంజాయి మొక్కలు, 18 కిలోల ఎండు గంజాయి, ఒక కిలో విత్తనాలతో పాటు ?30 వేల నగదును సీజ్ చేసినట్లు ఎక్సైజ్ డీటీఎఫ్ దుబ్బాక శంకర్ తెలిపారు. నిందితుడు నాగయ్య మారాజ్ ను అదుపులోకి తీసుకున్నారు. గంజాయి సాగు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# పైతాన్,ఏ.ఐ.లపై వర్క్ షాప్




ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక ఎస్ ఆర్ బి.జి.ఎన్.ఆర్ కళాశాలలో శుక్రవారం నాడు కంప్యూటర్ సైన్స్- అప్లికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో పైతాన్ - ఏఐ అనే అంశం మీద వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టెక్ వర్టెక్స్ సంస్థ అధినేత జహీర్ ముఖ్య వక్తగా పాల్గొని ,ఈ సందర్భంగా మాట్లాడుతూ సాఫ్ట్వేర్ రంగంలో ఏఐ, పైథాన్ కోర్సులను అధ్యయనం చేయడం ద్వారా ప్రస్తుత పోటీ ప్రపంచంలో వేగంగా మారుతున్న సాంకేతిక యుగంలో డిజిటల్ ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులు సుదూర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ కోర్సులను అధ్యయనం చేయాలని సూచించారు. అనంతరంకళాశాల విద్యార్థులకు వర్క్ షాప్ లో భాగంగా ప్రాథమిక అంశాలపై పరీక్ష నిర్వహించి, ప్రథమ, ద్వితీయ బహుమతులను అందజేశారు .ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ కే నాగేశ్వరరావు మాట్లాడుతూ పెరుగుతున్న ఏఐ ప్రాధాన్యతను, ఉపాధి అవకాశాలు తెలియజేశారు. ఈ వర్క్ షాప్ లో కంప్యూటర్ సైన్స్ విభాగం అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమంలో గంజాయి సాగు: 2.5 లక్షల విలువైన మొక్కలు, ఎండు గంజాయి స్వాధీనం

సంగారెడ్డి జిల్లా: జనవరి 30 నేటి శుభోదయ : నారాయణఖేడ్ మండల పరిధిలోని పంచగామ గ్రామ శివారులో ఓ ఆశ్రమం వద్ద అక్రమంగా గంజాయి సాగు చేస్తున్నారనే సమాచారంతో ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్ లో 678 కు పైగా గంజాయి మొక్కలు, ఎండు గంజాయి, గంజాయి విత్తనాలు లభించాయి. వీటి విలువ అంతర్జాతీయ మార్కెట్ లో సుమారు 2.5 లక్షల రూపాయలు ఉంటుందని అధికారులు తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేసి, కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు సంగారెడ్డి ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సిఐ దుబ్బాక శంకర్ విలేకరుల సమావేశంలో వెలడించారు. గంజాయి సాగుపై సమాచారం అందిస్తే వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు.

## వెంకటాపూర్ లో నర్సరీ పనులు ప్రారంభం

### నాణ్యమైన విత్తనాలు నాటి,లక్ష్యానికి అనుగుణంగా పూలు,పండ్ల మొక్కలను పెంచాలి



### సర్పంచ్ పుష్పమ్మ, అంజన్ రెడ్డి

నేటిశుభోదయ: తలకొండపల్లి: తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో నర్సరీ పనులను గురువారం సర్పంచ్ బుజ్జూరు పుష్పమ్మ, అంజన్ రెడ్డి ప్రారంభించారు.నాణ్యమైన విత్తనాలు నాటి,లక్ష్యానికి అనుగుణంగా పూలు,పండ్ల మొక్కలను పెంచాలని..సర్పంచ్ పుష్పమ్మ అర్జున్ రెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలు నాటి, లక్ష్యానికి అనుగుణంగా పూలు,పండ్ల మొక్కలను పెంచాలని సిబ్బందికి సూచించారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించడం అందరి బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు ,గ్రామ పెద్దలు, పావని శివ కుమార్ గౌడ్, ఆయిల్ వెంకటయ్య గౌడ్, పబ్బతి రాములు, ఆయిల్ శివరాజ్ గౌడ్,ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు,గ్రామ సిబ్బంది లాలు తదితరులు పాల్గొనడం జరిగింది. ఉపాధి కూలీలు,తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన జనరల్ అబ్జర్వర్





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 30 నేటి శుభోదయ: మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు సీహెచ్.సత్యనారాయణ రెడ్డి నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను శుక్రవారం పరిశీలించారు.నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలోని 13,14,15 డివిజన్ల నామినేషన్ల స్వీకరణ కేంద్రంతో పాటు అర్సపల్లి వాటర్ ట్యాంక్ జోన్ ఆఫీసు,బోధన్,ఆర్మూర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు,భీంగల్ మండల పరిషత్ కార్యాలయాలను సందర్శించి,నామినేషన్ల స్వీకరణ తీరును క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు.నిబంధనలకు అనుగుణంగా స్వీకరణ ప్రక్రియ జరుగుతోందా అని నిశిత పరిశీలన చేశారు.నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలు,హెల్ప్ డెస్క్ లను పరిశీలించారు.నామినేషన్ల స్క్రూటినీ,ఉపసంహరణ, పోలింగ్,కౌంటింగ్ ఏర్పాట్ల సన్నద్ధతపై అధికారులతో చర్చించి,బ్యాలెట్ బాక్సులు,ఎన్నికల మెటీరియల్ గురించి అడిగి తెలుసుకున్నారు.టీ పోల్ యాప్ లో ఎన్నికల రిపోర్టులు అప్లోడ్ చేస్తున్న వైనాన్ని పరిశీలించారు.అబ్జర్వర్ వెంట బోధన్,ఆర్మూర్ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో,అభిగ్యాన్ మాల్వియ,నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,మున్సిపల్ కమిషనర్లు ఉన్నారు.

## బంగారు పతకం సాధించిన గుదే సుభాషిణి కి ఘన సత్కారం

### ఎన్. టి. ఆర్. స్టేడియం జిమ్ కు మరో ఆణిముత్యం

### ఎన్. టి. ఆర్.స్టేడియం జీవితకాల సభ్యుడు లంకదాసరి ప్రసాదరరావు



**(నేటి శుభోదయ):** నందమూరి తారకరామారావు స్టేడియం కీర్తి ప్రతిష్టలు పెంచే విధంగా జిమ్ కోచ్ లు మరింత మంది క్రీడాకారులను తీర్చిదిద్దాలని ఎన్టీఆర్ స్టేడియం కమిటీ జీవితకాల సభ్యుడు మున్సిపల్ మాజీ చైర్మన్, లంకదాసరి ప్రసాదరరావు కోరారు. జిమ్ విద్యార్థిని గుదే సుభాషిని నేషనల్స్ లో బంగారు పతకం సాధించిన ఘనత స్టేడియం జిమ్ కు చెందుతుందని అన్నారు. మంచి మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దుతూ మునుముందు మరింత మంది క్రీడాకారులకు పత కాలు సాధించడానికి, గుడివాడ ఖ్యాతిని నలు దిశల వ్యాప్తి చేయడానికి కోచ్ లు శ్రమించాలని ఆయన అన్నారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియం జిమ్ విద్యార్థిని గుదే సుభాషిని జనవరి 18వ తేదీ నుంచి 21 వరకు ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హరిద్వార్ లో జరిగిన సుభ్రత క్లాసిక్ నేషనల్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని డెడ్ లిఫ్ట్ లో 120 కేజీల బరువును ఎత్తి బంగారు పతకాన్ని సాధించింది. అంతేకాక జూనియర్స్ విభాగంలో మూడు రకాల బరువులని ఎత్తి 260 కేజీలతో సెకండ్ ప్రైజ్ గా సిల్వర్ పతకాన్ని సాధించింది. శుక్రవారం ఉదయం ఎన్టీఆర్ స్టేడియం జిమ్ములో స్టేడియం కమిటీ సభ్యులు, జిమ్ కోచ్ ల సమక్షంలో జిమ్ క్రీడాకారులు, క్రీడాకారినికి దుశ్శాలువా తో ఘనంగా సత్కరించారు. అనంతరం మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో స్టేడియం కమిటీ సభ్యులు వల్లభనేని లక్ష్మీ కృష్ణ వరప్రసాద్, మున్నలూరి చిన్ని, తెలుగుదేశం పార్టీ నాయకులు గుత్తా చంటి, స్టేడియం కోచ్ లు మారెళ్ళ వెంకటేశ్వరరావు, నరేంద్ర, ఉష, ప్రముఖ ఆడిటర్ ఎమ్మార్ ప్రసాద్, స్టేడియం జిమ్ క్రీడాకారుడు అజయ్ దేవన్ ముద్దా, డాక్టర్ సాగిరాజు ఉదయ భాస్కర్ రాజు, లాయర్ ఉబ్బాల శ్రీనివాసరావు, ఆర్ఎంపీల సంఘ నాయకుడు గుదే నాగ చంద్రశేఖర్ (కిరణ్), గుదే సుభాషిని తండ్రి గుదే అంబేద్కర్, పలువురు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## విద్యార్థినులను ఆప్యాయంగా పలకరించిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 30 నేటి శుభోదయ: మున్సిపల్ ఎన్నికల వేళ విధి నిర్వహణలో తీరిక లేని విధంగా పని ఒత్తిడి ఉన్నప్పటికీ,తనను కలిసేందుకు వచ్చిన విద్యార్థినుల కోసం కలెక్టర్ ఇలా త్రిపాఠి తన విలువైన సమయాన్ని వెచ్చిస్తూ ఆప్యాయంగా పలకరించి చాక్లెట్లు పంచి పెట్టారు.బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని కలెక్టర్ శుక్రవారం సాయంత్రం పరిశీలించారు.అయితే,కలెక్టర్ వచ్చిన విషయం తెలుసుకున్న సమీపంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు జిల్లా పాలనాధికారిని కలిసేందుకు కళాశాల వద్దకుచేరుకున్నారు.తిరుగు ప్రయాణం అవుతున్న సమయంలో వారిని గమనించిన కలెక్టర్, బాలికలను తన వద్దకు పిలిపించుకుని ఒక్కొక్కరితో కరచాలనం చేస్తూ ఆప్యాయంగా పలకరించారు.చక్కగా చదువుకోవాలని హితవు పలుకుతూ,వారికి చాక్లెట్లు అందించారు.జిల్లా పాలనాధికారిని నేరుగా కలిసిన క్షణాలను విద్యార్థినులు ఆస్వాదిస్తూ,తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.



## యలమంచి ఉదయ్ కిరణ్ జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం..




శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి..: సామాజిక మార్పు దిశగా యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ అంకితభావం తో సామాజిక సంక్షేమం సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా నిరంతర ప్రజాసేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ సమాజంలో కీలక పాత్ర పోషిస్తూ తన అంకితభావాన్ని మరోసారి చాటింది. ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఉదయ్ కిరణ్ జన్మదిన సందర్భంగా అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రజానీకం వారి ట్రస్ట్ నిరంతరం నిర్వహిస్తున్న ప్రజా సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ, పల్లె నుంచి పట్టణ స్థాయి వరకు సామాజిక సేవలో ఆదర్శంగా నిలుస్తోందని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన యలమంచి ఉదయ్ కిరణ్ ట్రస్ట్ సభ్యులు శ్రీ గోకినపల్లి రమేష్ ట్రస్ట్ చేపడుతున్న విస్తృత సేవా కార్యక్రమాలను వివరించారు. ముఖ్యంగా మియాపూర్ డివిజన్ పరిధిలో చలివేంద్రాల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, జియోమెట్రీ బాక్సుల పంపిణీ, వృద్ధాశ్రమాల్లో ఫలాల పంపిణీ, అనాథాశ్రమాల్లో అన్నదానం, ఉచిత వైద్య శిబిరాలు (మెగా మెడికల్ క్యాంపులు) ద్వారా ఉచిత వైద్య పరీక్షలు, మందులు, డయాగ్నస్టిక్ సేవలు, ఉచిత కంటి పరీక్ష శిబిరాలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు మందుల పంపిణీ వంటి కార్యక్రమాలను వివరించారు. అలాగే వికలాంగ పిల్లలకు సహాయ కార్యక్రమాలు, వికలాంగులకు ఆహారం మరియు పుస్తకాల పంపిణీ, పేద కుటుంబాలకు బెడ్షీట్ల పంపిణీ, విద్యార్థులకు ఆర్థిక సహాయం, యువత క్రీడలకు ప్రోత్సాహం ఇచ్చేలా అవార్డులు, క్రీడా సామగ్రి పంపిణీ, మహిళా దినోత్సవ వేడుకలు, సామాజిక అవగాహన కోసం క్యాలెండర్ పంపిణీ, జిహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులు, ఫ్రంట్లైన్ సిబ్బందికి ఆహార పంపిణీ, వేసవి కాల ఉపశమన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సమాజానికి అందిస్తున్న విశిష్ట సేవలకు గాను యలమంచి ఉదయ్ కిరణ్ కి సేవా రత్న నేషనల్ అవార్డు, సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్, ప్రెస్ వింగ్స్ క్లబ్ అందించిన బెస్ట్ అచీవ్మెంట్ అవార్డు, డా. ఏ.పీ.జే. అబ్దుల్ కలాం జాతీయ సేవా రత్న పురస్కారం వంటి అనేక ప్రతిష్ఠాత్మక అవార్డులు లభించాయని ఈ సందర్భంగా తెలిపారు.సామాజిక సేవతో పాటు పార్టీ కార్యక్రమాల్లో కూడా ట్రస్ట్ సభ్యులు చురుకుగా పాల్గొంటున్నందుకు నాయకులు ప్రశంసలు వ్యక్తం చేస్తూ, సంస్థాగత నాయకత్వం మరియు సామాజిక బాధ్యతలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్న యలమంచి ఉదయ్ కిరణ్ సేవలను కొనియాడారు. మియాపూర్ ప్రజలు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం కు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కామినేని వాసు, కే.వి. రావు, రాహుల్, కృష్ణ, గోకినపల్లి రమేష్, వంశీ, ప్రవీణ్, సాయి, రత్నచారి, వినోద్, వినయ్, సాయి నిఖిల్, రాజేష్, శివ, ఢిల్లీ సాయి, గోపీ, ప్రసాద్, రాజు, గురువు, దేవేందర్, నాని, దినేష్ గౌడ్, కార్తిక్, కేశవ రావు, మూర్తి గారు, శ్రీకాంత్, సరార్, నరేష్, స్వామి, అనిల్, భాస్కర్, నాయుడు, సత్య, పండు, విశాల్, సాయి, వాసు, శంకర్, సుబ్బారాయుడు, గోపీనాథ్, సుబ్బారెడ్డి, రత్నాకర్, వెంకటేశ్వర రావు, వీరభద్ర రావు, వెంకట్ నాయుడు, నవీన్, బలమురళి, శ్రీనివాస్, చిరంజీవి, సతీష్, సుబ్బు, ధర్మ, శ్రీకాంత్ రెడ్డి, ప్రణీత్, శ్రీకాంత్ కొమ్మినేని, రవి, హనుమంత్, గీత గారి, రామ, కోటేశ్వర రావు, శివాజీ, బుచ్చిబాబు, వంశీ కృష్ణ, సర్దార్, హరి, అరవింద్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాల ద్వారానే సమాధానం చెబుతాం

### టీజేయు రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాద్ రావు.



గజ్వేల్ నియోజకవర్గం 30 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా మర్కుక్ సిద్దిపేట జిల్లా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ (టీజేయు) జిల్లా సమావేశానికి తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఒక యూనియన్ నాయకుడు కేసీఆర్‌ను జోకితే, మరో యూనియన్ నాయకుడు రేవంత్ రెడ్డిని జోకుతున్నారు. దీని వల్ల జర్నలిస్టులకు ఒరిగింది ఏమీ లేదు. సొంత లాభాల కోసమే కొందరు యూనియన్ నాయకులు పనిచేస్తున్నారు” అంటూ తీవ్ర విమర్శలు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులను అక్రిడేషన్ కార్డుల పేరుతో వేధించిందని, ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నవే తీసేయాలని చూస్తోందని



ఆరోపించారు. తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేసిన వారికే సీఎం రేవంత్ రెడ్డి పట్టం కడుతున్నారని మండిపడ్డారు. అన్యాయాలకు పోరాటాల ద్వారానే సమాధానం చెబుతాం. ఒక పోరాటంతో కేసీఆర్‌ను ఓడించాం ఇంకో పోరాటంతో రేవంత్ రెడ్డిని కూడా ఓడిస్తాం” అని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశానికి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మరాటి కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ, తెలంగాణ జర్నలిస్టు యూనియన్ పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకుంటుందని, జర్నలిస్టులు కొట్లాడాలి కానీ అడుక్కోవద్దని అన్నారు. టీజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ కాలం నుంచీ నేటి వరకు ప్రతి జర్నలిస్టు సమస్యపై యూనియన్ పోరాటం చేస్తూనే ఉందని, జర్నలిస్టుల హక్కుల సాధనతో పాటు యూనియన్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ, అక్రిడేషన్ కార్డులు, ఇండ్లు, హెల్త్ కార్డుల కోసం టీజేయు చేసిన పోరాటం ఏ ఇతర సంఘం చేయలేదని తెలిపారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా జంగని బాలక్రిష్ణ, దేవులపల్లి భూపతి, ప్రధాన కార్యదర్శి (సిద్దిపేట) తూర్పుంటి శ్రీనివాస్, సంఘటనా కార్యదర్శి శ్రీకాంత్ చారి, కార్యదర్శి పశుపతి, సహాయ కార్యదర్శి భరత్, సలహాదారులు సాగర్, ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రవి, గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు గుడాల శేఖర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి ఎల్లంరాజు, మరాఠీ బాలచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ కిడ్జ్ లో అంబరాన్నంటిన క్రీడా సంబురం

### స్మార్ట్ కిడ్జ్ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించిన జిల్లా క్రీడా అధికారి టి సునీల్ రెడ్డి

### పోటాపోటీగా విద్యార్థుల క్రీడా పోటీలు

### క్రీడా స్ఫూర్తిని చాటిచెప్పిన - స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు




ఖమ్మం,నేటి శుభోదయ ::: స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శుక్రవారం క్రీడా సంబురాలు అంబరాన్నంటాయి. పాఠశాల చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ విద్యార్థుల క్రీడా నైపుణ్యాలను వెలికితీసాయి. తొలుత ముఖ్య అతిథి జిల్లా క్రీడాభివృద్ధి అధికారి తుంబూరు సునీల్ రెడ్డి క్రీడాజ్యోతిని వెలిగించి రంగురంగుల బెలూన్లను ఆకాశంలోకి ఎగరవేసి క్రీడా పోటీలను




ప్రారంభించారు. ఈ సందర్భంగా డి ఎస్ డి ఓ సునీల్ రెడ్డి మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తితో అన్ని రంగాలలో ఉన్నత స్థాయిలో రాణించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రోత్సహించడానికి పాఠశాల యాజమాన్యం నిర్వహిస్తున్న స్పోర్ట్స్ మీట్ పట్ల అభినందనలు తెలిపారు. గెలుపోటములను స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో రాణించాలని కోరారు.స్మార్ట్ కిడ్జ్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి క్రీడా పోటీలలో పతకాలు సాధించడం హర్షనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో ఇకముందు ఉన్నత స్థాయి క్రీడా వేడుకలలో నైపుణ్యాలను ప్రదర్శించాలని ఆకాంక్షించారు. పాఠశాల చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ విద్యార్థుల క్రీడా ప్రతిభను వెలికి తీయడానికి ప్రతి సంవత్సరం లాగానే ఈసారి కూడా వార్షిక స్పోర్ట్స్ మీట్ ను నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీలలో పాఠశాలలోని అన్ని తరగతుల విద్యార్థులు దాదాపు 270 మంది వివిధ పోటీలలో తమ సత్తా చూపుతున్నారని పేర్కొన్నారు. చదువుతోపాటు అన్ని రంగాలలో తమ పాఠశాల విద్యార్థులను ఉన్నతంగా రాణించేలా తీర్చిదిద్దుతున్నామని తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు వివిధ క్రీడలలో నిర్వహించిన పోటీలలో విద్యార్థులు పోటాపోటీగా పాల్గొన్నారు. విద్యార్థులకు కబడ్డీ , కో కో, రన్నింగ్, లాంగ్ జంప్, హర్డిల్స్, మ్యూజికల్ చైర్, ఆబ్స్టాకిల్ రేస్, బ్యాగ్ ప్యాకింగ్ రేస్, మ్యాథ్ రేస్, బాల్ అండ్ క్యాప్ రేస్, సాక్ రేస్, జిగ్ జాగ్ రేస్ , బాల్ కలెక్షన్ రేస్, ఫ్లెమింగో రేస్, లెమన్ అండ్ స్పూన్ రేస్, చికెన్ రేస్, క్యాచ్ ది కోన్, కలెక్టింగ్ ద క్యాప్స్ రేస్, హెడ్ అండ్ హ్యాండ్ బ్యాలెన్సింగ్ , స్కిప్పింగ్, క్యాప్ ద కోన్ రేస్ తదితర క్రీడా పోటీలలో విద్యార్థులు తమ క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించారు. స్పోర్ట్స్ మీట్ శనివారం సాయంత్రం వరకు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానోత్సవం నిర్వహిస్తామని పాఠశాల చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య తెలిపారు. ఈ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మోటివేషన్ ప్రోగ్రాం విజయవంతం



గజ్వేల్ నియోజకవర్గం 30 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ, లయన్స్ క్లబ్ ఆఫ్ మహతి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ సంజయ్ గుప్తా అధ్యక్షతన విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ కార్యక్రమం 2 వ రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లయన్స్ క్లబ్ ప్రముఖులు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం మోటివేషన్ క్లాస్ నిర్వహించడం, శుభ పరిణామమని, విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత విలువలతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరాలని కోరారు, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ అమర్నాథ్ రావు, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు ఉప్పల మెట్టయ్య, లయన్స్ క్లబ్ ఆఫ్ మహతి అధ్యక్షరాలు లయన్ డాక్టర్ శైలజ, డాక్టర్ లింగం, లయన్ నంగునూరు సత్యనారాయణ, నేతి శ్రీనివాస్, డాక్టర్ కుమారస్వామి, గుడాల రాధాకృష్ణ, రావికంటి చంద్ర శేఖర్, మల్లేశం గౌడ్, రాజారాం, టీచర్ సంతోష్, లయన్స్ క్లబ్ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజల సంతృప్తి స్థాయి పెంచేలా ఉద్యోగులు పనిచేయాలి

### - బాపట్ల ఆర్డీవో గ్లోరియా




బాపట్ల నేటి శుభోదయ జనవరి 30 : ప్రభుత్వ సంక్షేమ పథకాలు,సేవలు అందించడంలో ప్రజల సంతృప్తి స్థాయి ని పెంచే విధంగా ఉద్యోగులు పనిచేయాలని బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా చెప్పారు. శుక్రవారం బాపట్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల కి చెందిన స్వర్ణ గ్రామం ఉద్యోగుల సమావేశం లో ఆర్డీవో పాల్గొని ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన అనేక పథకాలు అమలులో అవినీతి కి, అలసత్వానికి తావు లేకుండా పారదర్శకంగా సేవలందించి ప్రజల ప్రేమాభిమానాలు పొందాలని, విధులు పట్ల నిర్లక్ష్య ధోరణి తో వుండే వారి పై ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేసి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆర్డీవో గ్లోరియా తెలిపారు. సభకి అధ్యక్షత వహించిన బాపట్ల మండలం స్వర్ణ గ్రామం అధికారి పల్నాటి శ్రీరాములు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు సక్రమంగా అందించాలనే లక్ష్యంతో ఏకీకృత కుటుంబ సర్వే ని నిర్వహించి ప్రతి కుటుంబానికి ఉగాది నాటికి ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు ఇస్తుందని కాబట్టి ఈ సర్వేను వేగవంతం చేయాలని చెప్పారు. సమావేశం లో బాపట్ల మండలం లోని 21 స్వర్ణ గ్రామాల ఉద్యోగులు పాల్గొన్నారు.

## 4వ వార్డులో హోరెత్తుతున్న బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి రొట్టెల శ్రీనివాస్ ప్రచారం



గజ్వేల్ నియోజకవర్గం 30 జనవరి 2026 : నేటి శుభోదయ: గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. బీజేపీ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి రొట్టెల శ్రీనివాస్ చేపట్టిన ఇంటింటి ప్రచారం క్షేత్రస్థాయిలో ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. శుక్రవారం వార్డులోని ప్రతి గడపకూ వెళ్తూ, ప్రజల కష్టసుఖాలను అడిగి తెలుసుకుంటూ ఆయన ముందుకు సాగుతున్నారు. ఈ సందర్భంగా రొట్టెల శ్రీనివాస్ మాట్లాడుతూ, పార్టీ అగ్ర నాయకత్వం ఆశీస్సులతో, ప్రజా సేవ చేయాలనే సంకల్పంతో మీ ముందుకు వస్తున్నట్లు తెలిపారు. వార్డులోని ప్రజల సమస్యలను తన సొంత సమస్యలుగా భావించి, వాటి పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వార్డులో తాగునీటి ఎద్దడి, విద్యుత్ దీపాల సమస్య, అధ్వానంగా ఉన్న రోడ్ల పరిస్థితిని మెరుగుపరుస్తానని పేర్కొన్నారు. వార్డులో వైకుంఠధామం (శ్మశాన వాటిక) లేకపోవడం వల్ల ప్రజలు అంత్యక్రియల సమయంలో పడుతున్న ఇబ్బందులను ఆయన ప్రధానంగా ప్రస్తావించారు. ప్రజలు నన్ను నమ్మి ఆశీర్వదించి గెలిపిస్తే, నేను గెలిచిన వెంటనే ప్రాధాన్యత క్రమంలో వైకుంఠధామాన్ని నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తెస్తాను అని శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు. వార్డు అభివృద్ధి చెందాలన్నా, ప్రజా సమస్యలు తీరాలన్నా కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు ఎల్లేష్, దేవేందర్, కృష్ణ, వెంకటయ్య, మల్లేశం, మధు, కార్తీక్, బాబు, వినయ్, దాసు, చిన్న రాజలింగం, రవి, రాజు, కుమార్, భాగ్యమ్మ, మంగ, వజ్రమ్మ, లక్ష్మీ, కార్యకర్తలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 30 ( నేటి శుభోదయ)దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు.**

## ఆలేరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల నామినేషన్

### ర్యాలీ లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 30 (నేటి శుభోదయ)ఆలేరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ల అభ్యర్థుల నామినేషన్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీలో లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పట్టణంలోని దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మున్సిపల్ కార్యాలయం వరకు నిర్వహించిన ఈ ర్యాలీకి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. భారీ జన సంద్రోహంతో సాగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా నడిచారు. ర్యాలీ సందర్భంగా బీర్ల అయిలయ్య గారు మాట్లాడుతూ, పట్టణాల అభివృద్ధి ప్రజా ప్రతినిధుల చేతుల్లోనే ఉందని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించగలిగేది కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, అదే విధంగా మున్సిపాలిటీల్లో కూడా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నామని స్పష్టం చేశారు. ఆలేరు పట్టణంలో ప్రధాన సమస్యల పరిష్కర దిశగా పని చేస్తామన్నారు.పట్టణంలో ప్రజాప్రభుత్వం వచ్చేకే అండర్ పాస్ నిర్మాణం జరిగిందని,నూతన మున్సిపల్ కార్యాలయం నిర్మాణం చేస్తామన్నారు.వృద్ధులకు వికలాంగులకు మున్సిపల్ కార్యాలయం ప్రాంతంలో పెన్షన్స్ ఇచ్చేలాగా కృషి చేస్తామన్నారు.బహదూర్ పేట ను మళ్ళీ గ్రామ పంచాయితీ చేస్తామన్నారు. పట్టణంలో నివసిస్తున్న ఆంధ్రాకుటుంబలకు స్మశానవాటిక నిర్మాణం చేస్తామన్నారు. అదేవిధంగా ఇళ్ల నిర్మాణం, తాగునీరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం, మహిళా సంఘాల బలోపేతం, యువతకు ఉపాధి అవకాశాలు వంటి అంశాల్లో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయని పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని, అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను భారీ మెజారిటీతో గెలిపించాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ నామినేషన్ ర్యాలీ కాంగ్రెస్ పార్టీ బలాన్ని, ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబించిందని నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ జెండాలు, నినాదాలతో పట్టణమంతా మార్మోగగా, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా నినాదాలు చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.




## నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 30 నేటి శుభోదయ : మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల దాఖలు ప్రక్రియ చివరి రోజైన శుక్రవారం నాడు కలెక్టర్ ఇలా త్రిపాఠి విస్తృతంగా పర్యటిస్తూ,నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించారు.బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన నామినేషన్ల స్వీకరణ తీరును పరిశీలించి,అధికారులకు సూచనలు చేశారు.అదేవిధంగా నిజామాబాద్ నగరంలోని బడా బజార్ వాటర్ ట్యాంక్ మున్సిపల్ జోన్ ఆఫీసును సందర్శించి నామపత్రాల స్వీకరణ ప్రక్రియను నిశితంగా పరిశీలించారు.చివరి రోజున సాయంత్రం 5.00 గంటల లోపు వచ్చిన వారికి నామినేషన్లు దాఖలు చేసేందుకు అవకాశం కల్పిస్తున్నారా అని గమనించారు.నామినేషన్లు అందించేందుకు స్వీకరణ కేంద్రం ఆవరణలో నిరీక్షిస్తున్న వారికి అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించి,తాగునీరు వంటి వసతులు సమకూర్చాలని అధికారులను ఆదేశించారు.హెల్ప్ డెస్క్,వీడియోగ్రఫీ,పోలీస్ బందోబస్తు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ,సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు.నోటీసు బోర్డులపై నోటిఫికేషన్ పత్రాలను ప్రదర్శించారా అని తనిఖీ చేశారు.ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు సమర్పించిన వారి వివరాలను పక్కాగా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు.దాఖలైన నామినేషన్లకు సంబంధించిన అఫిడవిట్ లను నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తూ,సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు.నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు.ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ,ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు.ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా,పై అధికారులను సంప్రదించాలని సూచించారు.కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో,నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,ఇతర అధికారులు ఉన్నారు.



## పద్మారెడ్డి మాతృమూర్తి దశదిన కర్మకు హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి, జనవరి 30: రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నోముల పద్మారెడ్డి గారి మాతృమూర్తి నోముల అనసూజ దశదినకర్మకు హాజరై వారి చిత్ర పటానికి నివాళులు అర్పించారు ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచులు నర్సిమ,రాంరెడ్డి,నాయకులు సుధీర్ రెడ్డి,తుప్పుడు క్రిష్ణ, శ్రీరామ్,శివచారి, మోహన్,శ్రీశైలం, రాములు, శ్రీను తదితరులు నివాళులు అర్పించారు.

## మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను కలిసిన నెర్రపల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గం



### నర్రపల్లి గ్రామ సర్పంచ్ హేమలత శ్రీహరి.

### ఉప సర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి.

ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి జనవరి 30: ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగా రెడ్డిని తిరుమల హిల్స్ లోని మర్యాద పూర్వక కలిసిన నేర్రపల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గం, అలాగే గ్రామ అభివృద్ధి కి సహకరించాలని కోరిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబెర్స్ సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తొందర్లో పోల్కంపల్లి నుంచి బాటసింగారం వరకు డబల్ రోడ్ వేయిస్తానని హామీ ఇయ్యడం జరిగింది. అలాగే గ్రామంలో యువత కి లైబ్రరీ ఏర్పాటు మరియు అండర్ డ్రైనేజీ పోషగోని నర్సింహా ఇంటి నుంచి ఇస్మాయిల్ కుంట వరకు నిధులు ఇయ్యాలని వినతి పత్రం ఇయ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోదండ్ల హేమలత శ్రీ హరి, ఉప సర్పంచ్ వేణు గోపాల్ రెడ్డి వార్డు మెంబెర్స్ మేకల పద్మ -జంగయ్య యాదవ్,అరుణ్ కుమార్ యాదవ్, అఖిల, నర్సింహా, రేణుక-శ్రీనివాస్, బాలయ్య, శ్రీధర్. తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీలో పలువురి చేరికలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 30 నేటి శుభోదయ: శుక్రవారం 51 డివిజన్ మాజీ కార్పొరేటర్ బాలకిషన్ ఇందూరు అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా,జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా దేశ ప్రధాని సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన నేను భారతీయ జనతా పార్టీ లో చేరడం జరిగిందని బాలకిషన్ తెలిపారు. జరగబోయే ఇందురు మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు భారతీయ జనతా పార్టీ గెలుచుకోవడమే కాకుండా మన ఇందూరు మన మేయర్ అనే నినాదం తో ముందుకు వెళుతూ భారతీయ జనతా పార్టీ గెలుపులో కీలకపాత్ర పోషిస్తానని తెలిపారు.ఎంపీ అరవింద్ ధర్మపురి,ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా,జిల్లా అధ్యక్షుడు దినేష్ అడుగుజాడల్లో పనిచేస్తూ పార్టీని ముందుకు తీసుకెళ్లడానికి అహర్నిశలు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ప్రభాకర్,జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మీనారాయణ,పిల్లి శ్రీకాంత్,ముందడ పవన్,హరీష్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి కి మద్దతు నిలవండి-మున్సిపాలిటీల అభివృద్ధికి పాటుపడండి..

**బిజెపి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్..**

**బిజెపి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి-**

**షాద్ నగర్ మున్సిపాలిటీని అభివృద్ధి వైపు నడపండి..**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..**

**బిజెపి అభ్యర్థుల నామినేషన్ ర్యాలీ..**

**భారీగా తరలి వచ్చిన బిజెపి శ్రేణులు**





షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 30 : మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా ఈరోజు షాద్ నగర్ మున్సిపాలిటీలో బిజెపి అభ్యర్థుల నామినేషన్ ర్యాలీ భారీగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బిజెపి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గారు, బిజెపి రాష్ట్ర నాయకులు ప్రకాష్ రెడ్డి గారు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి గారు, అందె బాబయ్య గారు, దేపల్లి అశోక్ గౌడ్, వెంకటేష్ గుప్త, మహేందర్ రెడ్డి, మనోహర్ రెడ్డి, అముదాపురం నర్సింహా, ప్యాట అశోక్, వంశీ కృష్ణ, హరి భూషణ్, మల్చలం మురళి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్ భూపాల్ గారు మాట్లాడుతూ... గత ప్రభుత్వాలు అబద్ధపు హామీలతో ప్రజలను పూర్తిగా మోసం చేసారని మండిపడ్డారు. మున్సిపాలిటీల అభివృద్ధి లో గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించాయని విమర్శించారు. గత పదకొండు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే మున్సిపాలిటీల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులకు మద్దతు ఇచ్చి, మున్సిపాలిటీ అభివృద్ధి కి సహకరించండి అని అన్నారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూ మున్సిపాలిటీల అభివృద్ధి బిజెపి తోనే సాధ్యమని, గత ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో వైఫల్యం చెందాయని అన్నారు. నిరుద్యోగ యువత ను, మహిళలను, కార్మికులను, బడుగు బలహీన వర్గాల ప్రజలను మోసం చేసిన పార్టీలు కాంగ్రెస్ బీఆర్ఎస్ అని అన్నారు. ఆ రెండు పార్టీలు ఒకటేనని, ఆ రెండు పార్టీ లను ప్రజలు నమ్మవద్దని, ప్రజలు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించి, షాద్ నగర్ మున్సిపాలిటీని అభివృద్ధి పదం లో నడపాలని కోరారు. ఈ సందర్భంగా అందె బాబయ్య గారు మాట్లాడుతూ అణగారిన వర్గాల ప్రజల అభివృద్ధి యే బిజెపి లక్ష్యమని, మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులకు మద్దతు ఇచ్చి వికసిత్ భారత్ లో మన వంతు కృషి చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమం బోయ కురుమయ్య, మోటె శ్రీనివాస్, ఎన్ ప్రవీణ, ఎంకనోళ్ల వెంకటేష్, విట్యాల నర్సింలు, బిజెపి మండల అధ్యక్షులు చిట్యం లక్ష్మీకాంత్ రెడ్డి, పిట్టల సురేష్, రొల్లు రాధిక, పోటీ చేసే అభ్యర్థులు కార్యకర్తలు ప్రజలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మన చదువును ప్రపంచం మెచ్చాలి..

**కులం, డబ్బు కాదు.. అక్షరమే గొప్పవాడిని చేస్తుంది..**

**ఆచార్య హరగోపాల్ ఇందుకు ఉదాహరణ..**

**త్వరలో ప్రభుత్వ పాఠశాలలో ఉచిత అల్పాహారం..**

**ఏకైకృత పాఠశాలతో కులమత బేధాలు దూరం..**

**దేశంలో భూ సంస్కరణలు తెచ్చిన నేత బూర్గుల రామకృష్ణారావు**

**మొగిలిగిద్ద పాఠశాల 150 ఏళ్ల వార్షికోత్సవంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 30 : అక్షరంతోనే అభ్యుదయం వస్తుంది.. అక్షరమే మనిషి జీవితాన్ని మారుస్తుంది.. జ్ఞానం ముందు ఏ ఆస్తి పనికిరాదు.. అందుకే విద్యాభివృద్ధికే ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది. అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఫరూక్ నగర్ మండలం మొగిలిగిద్ద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 150వ వార్షికోత్సవ వేడుకలలో రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక పరిస్థితి అనుకూలిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా అల్పాహారం ఏర్పాటు చేయాలని



సీఎం రేవంత్ రెడ్డి తో పాటు యావత్ క్యాబినెట్ ఆలోచన చేస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నియోజక వర్గంలో అల్పాహార పథకం పైలెట్ ప్రాజెక్టు కింద ఇప్పటికే ప్రారంభించామని వివరించారు. మా సంకల్పం గొప్పది ఆర్థిక పరిస్థితులు అనుకూలిస్తే, అన్ని వనరులు సమకూరితే తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలో అల్పాహారం పథకం ప్రవేశపెడతామని తెలిపారు. ఎదిగే వయసులో పిల్లలకు సరైన ఆహారం లేక పరిపూర్ణంగా ఎదగలేక పోతున్నారనే ఆలోచనతో ప్రభుత్వం ఈ దిశగా ఆలోచన చేస్తుందని తెలిపారు. కామన్ స్కూల్ విధానం ఉంటేనే సమాజం ఉమ్మడి కుటుంబం గా ఎదుగుతుంది చిన్ననాటి నుంచే అందరం కలిసిపోయాం అనే భావన కులం, మతం, ధనిక , పేద తేడా లేదన్న నిర్మాణాత్మక ఆలోచన సమాజంలో పెరుగుతుందనే ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మొట్టమొదటిసారి ఒక్కో పాఠశాలను 25 ఎకరాలు విస్తీర్ణంలో 200 కోట్ల బడ్జెట్ తో రాష్ట్రవ్యాప్తంగా 100 నియోజక వర్గాల్లో 20వేల కోట్లు వెచ్చిస్తూ ఒకేసారి నిర్మాణాలు ప్రారంభించామని వివరించారు. తెలంగాణ రాష్ట్రం ప్రపంచంతో పోటీ పడాలంటే గొప్ప మానవ వనరులు ఉండాలి, మానవ వనరులకు సానపడితేనే రాష్ట్రం ఆర్థికంగా బలపడుతుంది అందుకు కావలసింది ఉచితంగా అందరికీ విద్య, వైద్యం ప్రజా ప్రభుత్వం ప్రధానంగా ఈ రెండు అంశాలపైనే దృష్టి సారించి ముందుకు పోతుందని అన్నారు. ఈ ఆలోచనలో భాగంగానే పాఠశాల నిర్వాహకులు పిలవగానే గత సంవత్సరం జనవరి మాసంలో సీఎం రేవంత్ రెడ్డి మొగిలిగిద్ద పాఠశాలకు వచ్చి పది కోట్లు కేటాయించారని వివరించారు. ఆ నిధులతో పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. గత పాలకులు ఐటీఐలను అనాధలుగా వదిలేస్తే మారిన కాలానికి అనుగుణంగా వాటిలో శిక్షణ ఇవ్వాలని, ఆధునిక యంత్ర పరికరాలను తీసుకువచ్చి ప్రస్తుతం మార్కెట్లో ఉన్న పారిశ్రామికవేత్తలను తీసుకువచ్చి ఉపాధి పొందేందుకు అవసరమైన సిలబస్ను రూపొందించామని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోని ఐటిఐలను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా మారుస్తున్నామని తెలిపారు.

### సంక్షేమాలలో ముందడుగు..

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సంక్షేమ కార్యక్రమాలలో ముందడుగు వేసిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే 15 రోజుల వ్యవధిలోనే అధికారులతో నివేదిక తెప్పించుకొని డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచామని తెలిపారు. హైదరాబాద్ చుట్టూ ఆధునిక ఆసుపత్రుల నిర్మాణం జరుగుతుంది, జిల్లా కేంద్రాల్లోని ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునికరించామని వివరించారు. రాష్ట్రంలోని మహిళలందరికీ నాణ్యమైన చీరలు ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి పంపిణీ చేస్తున్నాం వారిని మహాలక్ష్ములుగా గౌరవిస్తున్నామని తెలిపారు. మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నాం మొదటి సంవత్సరం 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామంటే అంతా నవ్వారు కానీ మేం పట్టుదలతో మొదటి ఏడాది 26 వేల కోట్ల వడ్డీ లేని రుణాలకు సంబంధించిన చెక్కులను మహిళా సంఘాలకు పంపిణీ చేసి ఇది సాధ్యమని నిరూపించినట్లు వివరించారు. హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలు ఈ తరానికి తెలిసి ఉండకపోవచ్చు ఈ దేశంలో భూ సంస్కరణలకు ఆద్యుడు బూర్గుల రామకృష్ణారావు అని వివరించారు. దివంగత ముఖ్యమంత్రులు బూర్గుల రామకృష్ణారావు, మర్రి చెన్నారెడ్డి తో పాటు ఉత్తరప్రదేశ్ మాజీ గవర్నర్ సత్యనారాయణ రెడ్డి, ప్రముఖ ప్రొఫెసర్ హ రగోపాల్ వంటి అనేకమంది ప్రముఖులను మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల దేశానికి సమాజానికి అందించిందని తెలిపారు. రాజు దైవంశ సంభూతుడు అన్న భావన ఒకవైపు, భూమికోసం భుక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటం మరోవైపు కొనసాగుతున్న రాష్ట్రంలో గ్రంథాలయ ఉద్యమాలు నడిపించి నిజాం వ్యతిరేక పోరాటం చేసిన గొప్ప నాయకుడు బూర్గుల రామకృష్ణారావు అని తెలిపారు. బూర్గుల మొదట న్యాయవాద వృత్తిని చేపట్టిన తన జీవితం ప్రజల కోసం ఉపయోగపడాలని రాజకీయాల్లోకి వచ్చారని డిప్యూటీ సీఎం తెలిపారు. హైదరాబాద్ ముఖ్యమంత్రిగా 1950- 54 మధ్యకాలంలో కౌలు గారి చట్టం తీసుకువచ్చి సాగు చేసుకునే వారికి భూమిపై హక్కులు కల్పించి దేశంలో భూసంస్కరణలకు బూర్గుల ఆధ్వర్యంలో నిలిచారని తెలిపారు. జాగిరి దారి వ్యవస్థ, వెట్టి చాకిరి నుంచి విముక్తి కల్పించారని తెలిపారు. దేశంలో 1970లో తీసుకువచ్చిన భూ సంస్కరణల చట్టానికి బూర్గుల బాధ్యుడిగా నిలిచారని తెలిపారు. సాయుధ పోరాటం వంటి సమస్యలకు ప్రజాస్వామ్య పద్ధతిలో పరిష్కారం చూపిన మహానేత బూర్గుల అని వివరించారు. 150 సంవత్సరాల చరిత్ర కలిగిన మొగిలిగిద్ద పాఠశాల గొప్పది ఈ పాఠశాలలో 1952 వరకు ఉర్దూ మీడియం లో కొనసాగగా, ఆ తరువాత తెలుగు మీడియాను ప్రవేశపెట్టారని వివరించారు. 2008లో దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ఉండాలని పట్టుబట్టి ప్రవేశపెట్టారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టడంపై ఆరోజు శాసనమండలిలో చర్చ జరుగుతుండగా నాటి సీఎం వైఎస్ ఆనాడు ఎమ్మెల్సీగా ఉన్న తన వైపు చూసి మాట్లాడవలసిందిగా సూచించారని గుర్తు చేశారు. బిడ్డలు చదువుకుంటే ఉద్యోగాలు, ఉపాధి సాధిస్తారని తల్లిదండ్రులు కూలి నాలి చేసి పంపుతున్నారు తీరా ఉద్యోగం రాకపోతే వారు కూలీలుగా మారిపోతున్నారు ప్రపంచీకరణ నేపథ్యంలో ఇంగ్లీష్ తప్పనిసరి అయింది, ప్రపంచం కు గ్రామంగా మారింది, ఇంగ్లీష్ ప్రపంచ భాష అది నేర్చుకుంటేనే ఉపాధి భవిష్యత్తు ఉంటుందని ఆనాడు సభలో తన అనుభవాలను వివరించిన విషయాన్ని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ ప్రొఫెసర్ హరగోపాల్ విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ సోమిరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, గ్రామ సర్పంచ్ కృష్ణయ్య అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ బండారి సంతోష తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ లక్ష్మీనారాయణ**

**షాద్ నగర్ లో విస్తృత కార్డన్ సెర్చ్ ఆపరేషన్ విజయవంతం**

**పత్రాలు లేని 61 ద్విచక్ర వాహనాలు సీజ్.. పలు కేసులు నమోదు**





షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 30 : ప్రజలు నేరాల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలని పోలీసు శాఖ సహకారం ఎల్లవేళలా ఉంటుందని షాద్ నగర్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఎసిపి) లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఈశ్వర్ కాలనీ ప్రాంతంలో ఏసీపీ లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో పట్టణ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ సారథ్యంలో పోలీసులు పెద్ద ఎత్తున నాకబంది, కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ముందస్తు చర్యగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్ ఏర్పాటు చేశామని, ప్రజల్లో శాంతి భద్రత బావం పెంపొందించడంతో పాటు ప్రజల్లో ఏలాంటి భయం లేకుండా స్వేచ్ఛగా ఉండే విధంగా చూస్తున్నామని తెలిపారు. ముందస్తు శాంతిభద్రతల పరిరక్షణ చర్యలలో భాగంగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టామన్నారు. ఈ ఆపరేషన్ లో సరైన పత్రాలు లేని 61 బైకులను సీజ్ చేయడం జరిగిందని వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎసిపి పేర్కొన్నారు. మరో 2 ఎక్సయిజ్ కేసులు, ఒక గుట్కా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పట్టణంలోని కాలనీలలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని అనుమానాస్పద స్థితిలో ఉన్న వ్యక్తులు గాని తారసపడినప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు స్వచ్ఛందంగా నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, సైబర్ నేరాల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. తనిఖీల్లో వంద మంది సిబ్బంది పాల్గొన్నారు

## ఫిబ్రవరి 5 న చలో ఢిల్లీ టీఎస్ యుటిఎఫ్

**టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి డాక్టర్ జగన్నాథ్.**

**మంచాల మండలం టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షుడు అజ్మత్ ఖాన్.**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి జనవరి 30: టీచర్ల సమస్యలను నిరంతరం టీఎస్ యుటిఎఫ్ పరిష్కారం కోసం పోరాటం చేస్తుందని, రంగారెడ్డి జిల్లా టీఎస్ యుటిఎఫ్ కోశాధికారి డాక్టర్ జగన్నాథ్ మాట్లాడుతూ,టెట్ మినహాయింపు కోరుతూ ఫిబ్రవరి 5న చలో ఢిల్లీ విజయవంతం చేయండి సీనియర్ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నుంచి మినహాయింపు ఇవ్వాలని, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని, జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని టీఎస్ యుటిఎఫ్ రంగారెడ్డి జిల్లా కోశాధికారి డాక్టర్ జగన్నాథ్ ప్రభత్వా నికి విజ్ఞప్తి చేశారు. అలాగే పాఠశాలల మూసివేతలు, విలీనాలను తక్షణమే నిలిపివేసి, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, కాంట్రాక్టు మరియు తాత్కాలిక ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలని ఆయన కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం జాతీయ ఉపాధ్యాయ ఫెడరేషన్ల పిలుపు మేరకు ఫిబ్రవరి 5న నిర్వహించనున్న పార్లమెంట్ మార్చ్ (చలో ఢిల్లీ) కార్యక్రమానికి ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన ట్లాడుతూ, ఫిబ్రవరి 5న ఉదయం 10 గంటలకు న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్దకు ఉపాధ్యాయులు అందరూ చేరుకోవాలని కోరారు. జంతర్ మంతర్ వద్ద జరిగే నిరసన కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు, వివిధ జాతీయ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొంటారని తెలిపారు.ఈ సమావేశంలో మంచాల మండల అధ్యక్షుడు డాక్టర్ అజ్మత్ ఖాన్ మండల ప్రధాన కార్యదర్శి తుల్జారామ్ కోశాధికారి ప్రభు ఉపాధ్యక్షులు మండల యాదయ్య మరియు శ్యామల విశారద జిల్లా కౌన్సిలర్లు మోతి లాల్, వెంకట నరసయ్య శివరాజ, మజారుల్లా ఖాన్, రుబీనా తదితరులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## సజావుగా సాగిన బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఎన్నికలు

### షాద్ నగర్ లో ఓటు హక్కును వినియోగించుకున్న న్యాయవాదులు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 30 : బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ 2026 ఎన్నికలు పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ అడిషనల్ డిస్టిక్ కోర్ట్ ప్రాంగణంలో జరిగిన ఎలక్షన్లలో 165 ఓట్లకు గాను 161 ఓట్లు పోలైనాయి. ప్రశాంతమైన వాతావరణంలో న్యాయవాదులందరూ శుక్రవారం ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓట్ల సమయం ముగిసిన అనంతరం బాక్సులను సీల్ చేసి బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ హైకోర్టు వారికి చేరవేయడం జరుగుతుందని తెలిపారు. వచ్చేనెల 10వ తారీకు కౌంటింగ్ ప్రారంభమవుతుందనీ ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారిగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కొత్త రవి, పోలింగ్ ఆఫీసర్ గుండుబాయి శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్ అంతారం నరసింహులు, సుపరిండెంట్ నాగమల్లేశ్వరి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నర్వ వేణుగోపాల్ రావు, కాంటెస్ట్ అభ్యర్థులు బీ జగన్మోహన్ రెడ్డి, దానక్క సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ ఏ పి ఓ కృష్ణయ్య కు సన్మానం

### మాజీ ఉప సర్పంచ్,తలకొండపల్లి బీజేవైఎం, కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ, అనిల్



తలకొండపల్లి: నేటిశుభోదయ:: తలకొండపల్లి మండల తహసిల్దార్ కార్యాలయంలో ఏపీవోగా విధులు నిర్వహిస్తున్న కృష్ణయ్యకు జనవరి 26 రిబబ్లిక్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి చేతుల మీదుగా రంగారెడ్డి జిల్లా ఉత్తమ ఏ పి ఓ గా అవార్డు అందుకున్న తలకొండపల్లి ఏ పి ఓ మొద్దముల కృష్ణయ్య కు పద్మ మాజీ ఉప సర్పంచ్ తలకొండపల్లి,బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ అనిల్ ముదిరాజ్ శుభాకాంక్షలు తెలిపి సాల్వతో సన్మానం చేయడం జరిగింది.పద్మ అనిల్ ముదిరాజ్ మాట్లాడుతూ ఏ పి ఓ కృష్ణయ్య ను ఆదర్శంగా తీసుకొని అధికారులు వారి పనిని బాధ్యతగా భావించి తమ విధిని నిర్వహిస్తే అవార్డులు వారి సొంతం అవుతాయని,మండలానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొని వొచ్చిన కృష్ణయ్య కు మరొక్క సారి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్,అనిత,వినోద్,కృష్ణ,రాధాకృష్ణ, రవి నాయక్,గిరి,లింగస్వామి,తానయ్య, లింగస్వామి,యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ పోటీల్లో మెరిసిన గ్రామీణ క్రీడాకారులు

### అథ్లెటిక్స్‌లో కొత్తపేట, కేశంపేట క్రీడాకారుల ఆధిపత్యం



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండల కేంద్రంలోని జడ్పీ హెచ్ ఎస్ లో ఇటీవల నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీలు ఉత్సాహంగా సాగాయి. వివిధ గ్రామాల నుంచి వచ్చిన బాలబాలికలు తమ ప్రతిభను ప్రదర్శించి క్రీడా స్ఫూర్తిని చాటారు. 100 మీటర్ల పరుగులో (బాలురు) రాకేష్ (కొత్తపేట) మొదటి స్థానం, సాయి తేజ (కేశంపేట) రెండో స్థానం, విశాల్ (కేశంపేట) మూడో స్థానం సాధించారు. బాలికల విభాగంలో సుప్రియ (కొత్తపేట) మొదటి స్థానం, అక్షర (పాపిరెడ్డి గూడా) రెండో స్థానం, అక్షర (కేశంపేట) మూడో స్థానం దక్కించుకున్నారు. 200 మీటర్లలో (బాలురు) చైతన్య (కేశంపేట) విజేతగా నిలిచారు. రామ్ చరణ్ (పాపిరెడ్డి గూడా) రెండో స్థానం, రాజేష్ (కొత్తపేట) మూడో స్థానం సాధించారు. బాలికల్లో వైష్ణవి (కొత్తపేట) మొదటి స్థానం, అవంతిక (పాటిగడ్డ) రెండో స్థానం, అఖిల (కొత్తపేట) మూడో స్థానం పొందారు. 400,600, 800,1000 మీటర్ల పోటీల్లో కూడా పాపిరెడ్డి గూడా,కొత్తపేట,కేశంపేట,పాటిగడ్డ, నిర్ధవెల్లి తదితర గ్రామాల క్రీడాకారులు మెరిశారు. దీర్ఘదూర పరుగుల్లో అజయ్, అభిలాష్, అంజలి, విజయలక్ష్మి లాంటి క్రీడాకారులు అద్భుత ప్రదర్శన కనబరిచారు. షాట్ పుట్ (బాలురు) విభాగంలో మణికంఠ (కొత్తపేట) మొదటి స్థానం, సాయికుమార్ (తూర్పు గడ్డ తండా) రెండో స్థానం సాధించగా, ప్రణయ్ మూడో స్థానంలో నిలిచారు. కార్యక్రమంలో అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు

## కొత్త ఎల్లయ్య స్కూల్ నాలెడ్జ్ కార్నివల్





సికింద్రాబాద్ జిల్లా నేటి శుభోదయ ప్రతినిధి సాయి : సికింద్రాబాద్ మంజు థియేటర్ ప్రాంతంలోని కొత్త ఎల్లయ్య మెమోరియల్ స్కూల్లో ఈ నెల 31, ఫిబ్రవరి 1వ తేదీల్లో నాలెడ్జ్ కార్నిషలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జాన్సీ తెలిపారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గణితం, విజ్ఞాన శాస్త్రం, సామాజిక శాస్త్రాలకు సంబంధించి పాఠ్య పుస్తకాల్లోని అంశాలను పిల్లలు స్వహస్తాలతో తయారు చేసిన ప్రాజెక్టులను ఇందులో ప్రదర్శిస్తారని చెప్పారు. చదువుతో పాటు పాఠ్యాంశాన్ని చేతులతో చేసి అర్థం చేసికోవడం ద్వారా వారిలో దానిపై మరింత అవగాహన కలుగడంతో పాటు ఇంకా ఆసక్తి పెంచుకోవడం దాన్ని ఎప్పటికీ గుర్తుంచుకోవడం జరుగుతుందన్నారు. ఇందులో నర్సరీ నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులు మూడు సబ్జెక్టుల్లో వీటిని తయారు చేశారని ఆమె వివరించారు. ఈ కార్నివల్ కేవలం తమ పాఠశాల విద్యార్థులకే కాకుండా విజ్ఞానాన్ని అందరికి పంచాలనే ఉద్దేశ్యంతో ఇతర ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులకు కూడా ఆహ్వానిస్తున్నామని చెప్పారు. ప్రతి రోజు ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు ఈ కార్నివల్ కొనసాగుతుందని తెలిపారు. ఇందులో అత్యంత ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందిస్తున్నామని చెప్పారు.




# బీజేపీ గాంధీ పేరును రూపుమాపాలనే కుట్ర చేస్తుంది

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 30 నేటి శుభోదయ: శుక్రవారం భారత జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.అదేవిధంగా గాంధీ చౌక్ లోని గాంధీ విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నగేష్ రెడ్డి,నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగేష్ రెడ్డి మాట్లాడుతూ



దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన వ్యక్తుల్లో మహాత్మా గాంధీ కీలకపాత్ర పోషించారని,శాంతి,అహింస అనే మార్గం పై బ్రిటిష్ వారిని గడగడలడించిన వ్యక్తి అని,స్వతంత్రం వచ్చిన తర్వాత 1948 లో కొందరు దుష్టశక్తులు గాంధీని హత్య చేయడం జరిగిందనీ, మతాలకు అతీతంగా ప్రజలందరూ కలిసి ఉంటేనే దేశం అభివృద్ధి చెందుతుంది అని నమ్మిన వ్యక్తి గాంధీ అని అన్నారు.ఈ రోజు దేశం అభివృద్ధి చెందింది అంటే ఆది గాంధీ చూపిన శాంతి మార్గం వల్లనే అని,దేశ ప్రజలు మతాలకు అతీతంగా కలిసి ఉండి గాంధీ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు.2004లో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత యూపీఏ చైర్ పర్సన్ గా సోనియా గాంధీ,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డి తెలంగాణలో పర్యటించినప్పుడు చాలామంది వలసలు వెళుతున్నారని వలసలను ఆపడానికి వంద రోజులు ఉపాధి హామీ



పనిని ప్రారంభించడం జరిగిందని,మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉండి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందనీ,దీనికి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అని పేరు పెట్టారని 100 రోజుల పనిని సంవత్సరంలో ఎప్పుడైనా గ్రామ సభలో సర్పంచ్ సమక్షంలో 100 రోజులలో ఎప్పుడు ఏ పని చేయాలి అని గ్రామ ప్రజలే నిర్ణయించుకునే స్వేచ్ఛను అందించడం జరిగిందని,ప్రస్తుతం బిజెపి గాంధీ పేరు వింటేనే భయపడుతూ గాంధీ పేరూను మార్చాలనే కుట్రతో ఉపాధి హామీ పని పేరును మారుస్తూ జీ రామ్ జీ అని పెట్టడం జరిగిందని,అదేవిధంగా పని దినాలను125 రోజులకు పెంచడం జరిగిందని చెప్తున్నారని అందులో 70 రోజులు కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది అని మిగతా 50 రోజులు రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని బిజెపి చెప్తుందని దీనివల్ల అన్ని రాష్ట్రాలపై అధిక భారం పడుతుంది అని,దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఉపాధి హామీ పని యొక్క100 రోజుల భారాన్ని కేంద్ర ప్రభుత్వమే భరించింది అని నగేష్ రెడ్డి తెలియజేశారు.అదేవిధంగా బిజెపి ప్రభుత్వం కూడా ఉపాధి హామీ పనిలోని పూర్తి పని దినాల భారాన్ని భరించాలని,గాంధీ పేరును పాత పద్ధతిలోనే యధా విధంగా కొనసాగించాలని,రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలలో సర్పంచులు,రాష్ట్ర ప్రభుత్వం కూడా తీర్మానం చేయడం జరిగిందని దేశ ప్రజలందరూ బిజెపి చేస్తున్న కుట్రలను గమనిస్తున్నారని,బిజెపి తమకు బలం ఉంది అని అనుకుంటున్నారని రాబోయే 2029 ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని,రాహుల్ గాంధీ ప్రధానిగా మళ్లీ ఉపాధి హామీ పనిని మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం అని మారుస్తామని ఉపాధి హామీ పనిని కొనసాగిస్తామని నగేష్ రెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్,మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు గణరాజ్,నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి,డిచ్పల్లి సర్పంచ్ ఫోరం అధ్యక్షులు వాసు,నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు వినయ్,నగర మైనారిటీ అధ్యక్షులు ఎజాస్,మార్కెట్‌కమిటీసభ్యులు ఈసా,స్వప్న,బంటు బలరాం,సలీం, నూర్,అయ్యుబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచార ఖర్చులపై పకడ్బందీ నియంత్రణ

### అనుమానాస్పద లావాదేవీలపై గట్టి నిఘా : జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 30 నేటి శుభోదయ: జిల్లాలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా,నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఎన్నికల ప్రచార ఖర్చులపై పకడ్బందీగా నియంత్రణ చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు కిషన్ పమర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఎన్నికలు పూర్తయ్యే వరకు ఏఈఓల బృందాలు అన్నివేళలా అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.శుక్రవారం కలెక్టరేట్ లో ఏం.సి.సి.,ఎం.సి.ఎం.సి.నోడల్ అధికారులు,ఏఈఓలు తదితరులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఎన్నికల వ్యయ నియంత్రణలో అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు (ఏఈఓ)లు కీలక పాత్ర పోషించాలన్నారు.ఎన్నికల ప్రచార ఖర్చులు ప్రతి అభ్యర్థి ఖాతాలో ఖచ్చితంగా నమోదు చేయాలని,ఎన్నికలను ప్రభావితం చేసే ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.ముఖ్యంగా డబ్బు,మద్యం,విలువైన వస్తువులు తదితరాలను అక్రమంగా పంపిణీ చేయకుండా గట్టి నిఘా ఉంచాలన్నారు.అనుమానాస్పద లావాదేవీలు,బల్క్‌గా సరఫరా అవుతున్న వస్తువులు,నగదు కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.వ్యయ నియంత్రణలో భాగంగా ఆయా బృందాలు పరస్పర సమన్వయంతో పని చేయాలన్నారు.ఎన్నికల ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను పకడ్బందీగా అమలు చేయాలని,ఏ చిన్న ఉల్లంఘనకైనా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆయా అధికారులు సమిష్టిగా పని చేసినప్పుడే ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో నోడల్ ఆఫీసర్ ఫర్ ఎక్స్ పెండిచర్ ఆనంద్ కుమార్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నూజివీడు పట్టణంలో వరుణ్ మోటార్స్ వారి పల్సర్ డేర్ ఫెస్ట్



**(నేటి శుభోదయ):** నూజివీడు పట్టణంలో వరుణ్ మోటార్స్ వారి పల్సర్ డేర్ ఫెస్ట్ క్యాంపు శుక్రవారం నిర్వహించారు. పల్సర్ 150 ఎల్ఈడి న్యూ వెర్షన్ ను ఏఎంసీ మాజీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు ప్రారంభించారు. వరుణ్ మోటార్స్ ఏఎస్ఏం సదత్ భాష, డీజీఎం వేమ శ్రీనివాస్ లు మాట్లాడుతూ డ్యూయల్ ఛానల్ ఏబీఎస్ టెక్నాలజీ, నైట్ ట్రాక్స్ మోనో సస్పెన్షన్, సింగిల్ సీట్, డిజిటల్ కన్సోల్ లతో అద్భుతమైన ఫ్యూచర్స్ తో పల్సర్ ఎన్ 160 వాహనాలు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. ప్రతి వాహనం కొనుగోలు మీద మూడు వేల రూపాయల నుండి 6000 రూపాయల వరకు క్యాష్ బ్యాక్ ఆఫర్స్ ఉన్నట్లు చెప్పారు. సెలెక్టెడ్ మోడల్స్ మీద ఐదు ఫ్రీ సర్వీసులు మరియు 2000 రూపాయల ఎక్స్ఛేంజ్ బోనస్ వంటి ఆకర్షణీయమైన ఆఫర్స్ ఇస్తున్నట్లు వివరించారు. ఫైనాన్స్ పై కొనుగోలు చేసిన వినియోగదారులకు తక్కువ డౌన్ పేమెంట్ మరియు అతి తక్కువ వడ్డీకే వాహనాలను విక్రయించడం జరుగుతుందన్నారు. ఈ క్యాంపులో 30 వాహనాల అమ్మకం జరిగినట్టుగా తెలిపారు. క్యాంపు నిర్వహణలో స్టంట్ షో యువకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఇదే క్యాంపులో సర్వీస్ క్యాంప్ కూడా నిర్వహించి 299 రూపాయలకే ఒక లీటర్ ఇంజన్ ఆయిల్, 7పీ సర్వీస్ చేసి, వాహనానికి వాటర్ వాష్ చేయడం జరిగిందన్నారు. ఈ సర్వీస్ క్యాంపులో మొత్తం 250 వాహనాలకు సర్వీస్ చేశామన్నారు. నూజివీడు ఏఎంసీ మాజీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యనమదల శ్రీనివాసరావు (వాసు) లు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలు పొందిన వరుణ్ మోటార్స్ వారి వాహనాలు సరికొత్త ఫ్యూచర్స్ తో అదనపు సౌకర్యాలు అందించడం ద్వారా మరింత ఆదరణ పొంది, అత్యుత్తమ వ్యాపారాలు కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ క్యాంపు లో వరుణ్ మోటార్స్ ఏజీఎం లక్ష్మీనారాయణ, బ్రాంచ్ మేనేజర్ ఎస్ వి ప్రతాప్, సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.



## డ్రంకన్ డ్రైవ్లో ముగ్గురుకి జైలు శిక్షా,14 మందికి జరిమానా




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 30 నేటి శుభోదయ: మద్యం తాగి వాహనాలు నడిపినటువంటి 17 మందికి ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశానుసారం శుక్రవారం పి.ప్రసాద్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కౌన్సిలింగ్ నిర్వహించి,తధానంతరం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ హైమద్ మొయిద్దిన్ ముందర హాజరుపరచగా14 మందికి ఒక్కొక్కరికి 10,000/- చొప్పున రూపాయలు140,000/-జరిమానా విధించి,ముగ్గురికి ఒక్కొక్కరికి వారం రోజుల జైలు శిక్ష విధించడమైనది.

## కౌలు రైతుల భూములు ఫ్యూచర్ సిటీలో కలపొద్దు

### యాచారం తహసిల్దార్ అయ్యప్పకు మెమరండం అందజేత.

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య.

### యాచారం మండలం పార్టీ కార్యదర్శి అల్లంపల్లి నరసింహ.

### సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య .




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి జనవరి 30: యాచారం మండల కేంద్రంలోని మండల ఆఫీస్ ముందు ధర్నా నిర్వహిస్తున్న సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ,సింగారం రెవెన్యూ పరిధిలో తాటిపర్తి కుర్మి ద్ద నందివనపర్తి రక్షిత కౌలు దార్లకు 1400ఎకరాల భూమి పట్టాలు చేయాలనీ . ఫ్యూచర్ సిటీ ఏర్పాటు చేసే ప్రతి పాదన ప్రభుత్వం విరమించుకోవాలని ఎమ్మార్వో ఆఫీస్ ముందు జరిగిన ధర్నాలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య అధ్యక్షతన పెద్ద ఎత్తున జరిగింది ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి యాదయ్య వచ్చి మాట్లాడారు అనంతరం ఎమ్మార్వో కి మెమోరాండం ఇవ్వడం జరిగింది సిపిఎం పార్టీ మండలం కార్యదర్శి ఏ నర్సింహా సర్పంచులు క్రిష్ణ శ్రీవిద్యా శ్రీరాములు పాల్గొని మాట్లాడినారు ఈ కార్యక్రమంలో రైతుల జె రాములు చందు ఎం జంగయ్య ఎం సురేష్ బి క్రిష్ణ జంగయ్య మల్లేష్ చెన్నయ్య మల్లేష్ పౌలు నర్సింహా చెంద్రమ్మ రాములు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.




## జూలపల్లి,గ్రామ అభివృద్దే నా లక్ష్యం సర్పంచ్ శేఖర్

### జూలపల్లి-లింగందాన రహదారికి అడ్డుగా ఉన్న చెట్లు తొలగింపు



నేటిశుభోదయ: తలకొండపల్లి: తలకొండపల్లి మండలం జూలపల్లి గ్రామం నుండి లింగందాన గ్రామాన్ని కలుపుతున్న ప్రధాన రహదారిపై శుక్రవారం గ్రామ అభివృద్ధిలో భాగంగా రెండో విడతగా శుభ్రపరిచే పనులు చేపట్టిన గ్రామ సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్.గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా,రహదారి ఇరువైపులా ప్రయాణానికి అడ్డుగా ఉన్న చెట్లు, పొదలను తొలగించారు. రహదారిపై చెట్లు అధికంగా పెరగడం వల్ల వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో,సురక్షితమైన మరియు సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించాలనే ఉద్దేశంతో ఈ అభివృద్ధి పనులు నిర్వహించినట్లు,జూలపల్లి గ్రామ సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని,వార్డు సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జూలపల్లి 3వ వార్డు సభ్యుడు జి. అల్లాజీ గౌడ్, జి. సత్యం గౌడ్, శ్రీ కె. మధు ముదిరాజ్,పి. రమేష్ స్వామి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ఛత్తీస్ గడ్ లో నలుగురు మావోయిస్టుల ఆయుధాలతో సహా లొంగుబాటు




ఖమ్మం, హైదరాబాద్ , నేటి శుభోదయ ::: చత్తీస్ గడ్ రాష్ట్రంలోని సుకుమా జిల్లా కేంద్రంలో శుక్రవారం ఇద్దరు మహిళ మావోయిస్టులతో సహా నలుగురు మావోయిస్టులు పోలీసు ఉన్నతాధికారుల ఎదుట ఆయుధాలతో సహా లొంగి పోయారు. వివరాలలోకి వెళితే బస్తర్ ఐ జి సుందర్ రాజ్. పి, సుకుమా ఎస్పీ కిరణ్ చౌహాన్, రోహిత్ సాహు, అల్లూరి సీతారామరాజు జిల్లా ఓఎస్డి పంకజ్ కుమార్ మీనా, సిఆర్పిఎఫ్ కమాండెంట్ అరవింద్ పి ఆనంద్ ఎదుట సుకుమా జిల్లా కేంద్రంలో నలుగురు మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఐదు లక్షల రివార్డు కలిగిన కుంట - గొల్లపల్లి కిష్టారం ఏరియా కమాండర్ సోడి జోగా,రు. లక్ష రివార్డుగలిగిన గొల్లపల్లి కిష్టరం యల్ ఓ యస్ కమాండర్ డాబర్ గంగ ఏలియాస్ మడకం గంగ, రు.లక్ష రివార్డు కలిగిన సోడే రాజే, రు. లక్ష రివార్డుగలిగిన మరో మహిళ మావోయిస్టు మడివి బుదరి లొంగి పోయారు. వీరి వద్ద ఉన్న ఒక ఎస్ ఎల్ ఆర్, ఇన్సాస్ రైఫిల్, 303 రైఫిల్ వాటికి ఉన్న రౌండ్ లతో సహా అధికారులకు అప్పగించారు. హింసను ఒదులండి- శాంతిని ఎంచుకోండి. ఐజి సుందర్ రాజ్ ఈ సందర్భంగా బస్తర్ రేంజ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ పి సుందర్ రాజ్ మాట్లాడుతూ మావోయిస్టులు హింసను వదులుకోండని శాంతిని ఎంచుకోవాలని పేర్కొన్నారు. మావోయిస్టు సంస్థ ఇప్పుడు అంతరించిపోయే దశలో ఉందని, ఏంషా మార్గం విధ్వంసానికి మాత్రమే దారితీస్తుందని, పునరావాస మార్గం పట్ల మావోయిస్టుల గౌరవానికి తలుపులు తెరుస్తోందన్నారు. ప్రభుత్వం అందించిన పునరావాస విధానాన్ని సద్వినియోగం చేసుకొని జనజీవన స్రవంతిలో కలవాలని, లొంగిపోయే మిగిలిన మావోయిస్టులు కార్యకర్తలు ఆయుధాల తో సహా లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే లొంగిపోయిన వారికి సురక్షితమైన సురక్షితమైన భవిష్యత్తు, అభివృద్ధి తమ బాధ్యత అని పేర్కొన్నారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



# సర్పంచ్ ఆధ్వర్యంలో దోమల నివారణ




నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (నేటిశుభోదయ) జనవరి 30.: సిరికొండ మండలంలోని జగదంబ తండ గ్రామంలో సర్పంచ్ సుగుణ దోమల నివారణకు మలాథియాన్ మందు స్ప్రే చేపియడం జరిగింది. గ్రామ ప్రజలకు దోమల తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల ప్రజలు అనారోగ్యంకి గురి కాకుండ ఉండలిని గ్రామ సర్పంచ్ సుగుణ ఉపసర్పంచ్ గణేష్ నాయక్ వార్డు సభ్యులు తదితరులు కలిసి దోమల నివారణకు స్ప్రే కార్యక్రమంలో పాల్గొన్నరు.

# గంజాయి కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్



యాడికి జనవరి 30 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : అనంతపురం జిల్లా యాడికి మండలం కోన ఉప్పలపాడు గ్రామం సమీపంలో ఉన్న కోన మల్లేశ్వర స్వామి గుడి సమీప ప్రాంతాలలో వాటర్ ఫాల్స్ వద్ద కొంతమంది వ్యక్తులు ఒక వాహనం పెట్టుకొని అనుమానస్పదంగా ఉన్నారు అను సమాచారం మేరకు యాడికి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అయిన అర్. శ్రీనివాసులు మరియు వారి సిబ్బంది కలిసి యాడికి మండల వ్యవసాయ అధికారి అయిన మహబూబ్బాషా మరియు రెవెన్యూ సిబ్బంది వీఆర్వో తోపాటు అనుమానస్పద వ్యక్తులు ఉన్నచోటకు వెళ్లి వారిని పట్టుకోడానికి ప్రయత్నించిన సమయంలో నలుగురు వ్యక్తులు పారిపోయినారు. ఇద్దరు వ్యక్తులు పట్టుబడినారు. పెద్ద మనుషుల సమక్షంలో పట్టుబడిన వ్యక్తుల గురించి విచారించగా వారి పేర్లు 1) సిహెచ్కే అజయ్ రాజ్ వయసు 25 సంవత్సరాలు సన్నాఫ్ విజయకుమార్, నివాసం గుత్తి ఆర్ఎస్, గుత్తి గ్రామం మరియు మండలం 2)ఎ. అజయ్ వర్మ వయసు 23 సంవత్సరాలు, తండ్రి: జనార్ధన్ నివాసము: గుత్తి టౌన్ తెల్పిన వ్యక్తులు కోన మల్లేశ్వర స్వామి గుడికి సమీపంలో వాటర్ ఫాల్స్ వద్ద ఒక మహేంద్ర ఎక్స్ యు హెచ్.ఆర్.26 బి-క్యు-800 అనువాహమును పెట్టుకొని వారి మిత్రబృందంతో పాటు ఉండి వారి వద్ద ఉన్న చిన్న చిన్న గంజాయి పోట్లములను అమ్మటానికి ప్రయత్నించగా ఈ సమాచారం అందుకొని వారి మీద రైడ్ చేసి పట్టుకోవడం జరిగింది. ఆ క్రమంలో నలుగురు వ్యక్తులు పారిపోవడం జరిగింది.పట్టుబడిన వారి సమాచారం మేరకు మిగిలిన వారిని కూడా త్వరలోనే అదుపులోనికి తీసుకుటకు ప్రయత్నం జరుగుతుందని తెలిపారు.

## ముద్దాయిల నేర వృత్తాంతము:




సిహెచ్కే అజయ్ రాజ్ అను వ్యక్తి కి గుత్తి పోలీసు స్టేషన్ నందు రౌడీ షీట్ కలదు. ఇతని మీద గుత్తి మరియు గుంతకల్ పోలీసు స్టేషన్ ల నందు రాబరీ, దౌర్జన్యము, ప్రజలను భయపెట్టుట మొదలయిన ఆరోపణల మీద కేసులు కలవని సిఐ తెలియజేశారు. ఈ మద్య కొన్ని ప్రసార మద్యములలో మరియు సోషల్ మీడియాలలో యాడికి పోలీసులమీద గంజాయి మత్తులో కొందరి ఆకతాయిల చే అటాక్ జరిగినది అని వస్తున్న వార్తల లో ఎలాంటి వాస్తవములు లేవని సీఐ శ్రీనివాసులు తెలియజేశారు.

# జర్నలిస్టుల ఫ్రీ బస్సు పాసులు ఉమ్మడి జిల్లాలకు వర్తిస్తాయి

### జర్నలిస్టులు ఆందోళన చెందవలసిన అవసరం లేదు

### ఆర్టీసీ ఈడి (ఆపరేషన్) వెల్లడి



విజయవాడ, జనవరి 30 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) : విశాఖ జిల్లా, గాజువాక డిఎం ఆర్టీసీ అధికారిక వాట్సాప్ గ్రూప్ లో జర్నలిస్టుల ఫ్రీ బస్సు పాసులు ఏ జిల్లాలో ఇష్యూ అవుతే ఆ జిల్లాకే వర్తిస్తాయని అనే అధికారిక మెసేజ్ ను ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ నాయకులు ఆర్టీసీ ఈ.డి.(ఆపరేషన్) అప్పలరాజు దృష్టికి తీసుకువెళ్లారు. అంతేకాక వాట్సాప్ లో పాస్ ఇష్యూ అయినా జిల్లా సరిహద్దు దాటితే రాష్ట్ర పాసులకు 1/3 లేదా జిల్లాకు సంబంధించిన పాస్ లు అయితే పూర్తి టికెట్ ను ఇవ్వవలసింది ఆ వాట్సాప్ లో డి ఎం కండక్టర్లను ఆదేశించి ఉన్నారు. ఆర్టీసీ అధికారిక వాట్సాప్ మెసేజ్ ఫోటోను ఈ.డి.కి ఏ.పి.ఎం.పి.ఏ. నాయకులు ఈడికి చూపించారు. వారు వెంటనే స్పందించి ఇది కరెక్ట్ కాదు, జర్నలిస్టుల ఫ్రీ బస్సు పాసులు ఉమ్మడి జిల్లాకు చలామణి అవుతాయని ఆర్టిసి విశాఖ రీజినల్ మేనేజర్ కి ఫోన్ చేసి తెలుపుతూ జర్నలిస్టు మిత్రులతో సమస్య రాకుండా చూడవలసిందిగా ఆదేశించారు. గాజువాక డిపో వెబ్ సైట్లో ఉన్న ఆ సమాచారాన్ని తొలగించవలసిందిగా పేర్కొన్నారు. ఇంకా విశాఖ జిల్లా పరిధిలో ఈ రకమైన సమస్యలు తలెత్తితే ఆర్టీసీ ఆర్ఎం 9959225580 లేదా డిప్యూటీ సిటిఎం 9959225582 కు ఫిర్యాదు చేయవచ్చని ఆర్టీసీ ఈ.డి. పేర్కొన్నారు. ఆర్టీసీ ఈడిని కలిసిన వారిలో ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి పసుపులేటి చైతన్య, నాయకులు ఆర్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నెల రోజుల పాటు ఏపీ అసెంబ్లీ

### పెద్ద ప్లానే
### 60 రోజుల అనర్హత అర్హత ఈ సమావేశాలతో పూర్తి
### దొంగ సంతకాలు, జీతాలు తీసుకుంటున్న వారిపై ఎథిక్స్ కమిటీ సిఫారసులు
### వైసీపీ ఎమ్మెల్యేలకు గడ్డు పరిస్థితి




అమరావతి, నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను ఈసారి ముందెన్నడూ లేని విధంగా అత్యంత సుదీర్ఘంగా నిర్వ హించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఫిబ్రవరి 12న ప్రారంభించి, మార్చి 12 వరకు నెల రోజుల పాటు సభను నడపాలని నిర్ణయించడం వెనుక బలమైన రాజకీయ వ్యూహం కనిపిస్తోంది. ముఖ్యంగా, సభకు వరుసగా గైర్హాజర వుతున్న వైసీపీ ఎమ్మెల్యేల సభ్యత్వంపై వేటు వేసేందుకు అవసరమైన అర్హత సాధించడమే ఈ సుదీర్ఘ షెడ్యూల్ వెనుక ఉన్న అసలు టార్గెట్ అని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## 60 రోజుల అనర్హత అర్హత ఈ సమావేశాలతో పూర్తి

రాజ్యాంగ నిబంధనల ప్రకారం.. ఒక సభ్యుడు వరుసగా 60 పని దినాల పాటు సభకు హాజరు కాకపోతే వారిపై అనర్హత వేటు వేసే అవకాశం ఉంటుంది. ఇప్పటికే సభ ఏర్పడినప్పటి నుండి సమావేశాలకు దూరంగా ఉన్న వైసీపీ సభ్యులను, ఈసారి కూడా రాకుండా ఉంటే ఆ నిబంధన పరిధిలోకి తీసుకు రావాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. అయితే, కేవలం ఒక రోజు హాజరై సంతకం చేసి వెళ్లడం ద్వారా ఈ గండం నుంచి గట్టెక్కవచ్చని వైసీపీ ఎమ్మెల్యేలు భావిస్తున్నట్లు సమాచారం. దీనిని అడ్డుకునేందుకు ప్రభుత్వం నైతికత అనే అస్త్రాన్ని తెరపైకి తెస్తోంది.

## దొంగ సంతకాలు, జీతాలు తీసుకుంటున్న వారిపై ఎథిక్స్ కమిటీ సిఫారసులు

సభకు రాకుండా, చర్చల్లో పాల్గొనకుండా కేవలం సంతకాలు పెట్టి జీతభత్యాలు తీసుకోవడం ప్రజలను వంచించడమేనని ప్రభుత్వం వాదిస్తోంది. ప్రజా సమస్యలపై గళం విప్పాల్సిన బాధ్యతను విస్మరించి, కేవలం సాంకేతిక కారణాలతో సభ్యత్వాన్ని కాపాడుకోవాలని చూడటం వారి నైతిక పతనానికి నిదర్శనమని విమర్శలు గుప్పిస్తోంది. రాబోయే సమావేశాల్లో రాజ్యాంగ స్ఫూర్తిని, అసెంబ్లీ నియమావళిని గౌరవించని వారికి గట్టి గుణపాఠం చెప్పే దిశగా స్పీకర్ నిర్ణయం ఉండబోతోందని సమాచారం. ఎథిక్స్ కమిటీ ఇప్పటికే విచారణ జరుపుతోంది. చర్యలకు సిఫారసు చేస్తూ నివేదిక సమర్పిస్తే అసెంబ్లీ నిర్ణయం తీసుకుంటుంది.

## వైసీపీ ఎమ్మెల్యేలకు గడ్డు పరిస్థితి

వైసీపీ ఎమ్మెల్యేలు ఈసారి కూడా సభకు డుమ్మా కొడితే, చట్టపరమైన చిక్కులు తప్పవని గట్టిసూచనలు కనిపిస్తున్నాయి. అటు ప్రజల్లోనూ దీనిపై వ్యతిరేకత వచ్చే అవకాశం ఉండటంతో, వైసీపీ ఎమ్మెల్యేలు ఇప్పుడు ఉభయ సంకటంలో పడ్డారు. అటు అధినేత ఆదేశాలు పాటించాలా? లేక సభ్యత్వాన్ని కాపాడుకునేందుకు సభకు వెళ్లాలా? అన్నది తేల్చుకోలేక పోతున్నారు. మొత్తానికి ఫిబ్రవరి 12 నుంచి ప్రారంభం కానున్న ఈ సమావేశాలు ఏపీ రాజకీయాల్లో పెను మార్పులకు వేదిక కానున్నాయి.

# ఏపీలో నాలుగు కొత్త విమానాశ్రయాలు

### తాడేపల్లిగూడెంపై కేంద్రం కీలక ప్రకటన
### తాడేపల్లిగూడెంలో కొత్త విమానాశ్రయం ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వం ప్రతిపాదన
### అధ్యయనం చేయాలని ఏఏఐని కోరినట్లు తెలిపిన కేంద్ర మంత్రి
### పరిశీలనలో ఉన్న కుప్పం, శ్రీకాకుళం, ఒంగోలు ఎయిర్‌పోర్టుల ప్రతిపాదనలు
### రాజమండ్రి ఎయిర్‌పోర్ట్ కార్గో టెర్మినల్ సామర్థ్యం వినియోగం కావట్లేదని వెల్లడి



అమరావతి, నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటు దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. తాడేపల్లిగూడెంలో కొత్త ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు అవకాశాలపై అధ్యయనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లు కేంద్రం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయమంత్రి మురళీధర్ మోహోల్ సమాధానమిచ్చారు. ఈ నెలలోనే ఏపీ ప్రభుత్వం నుంచి ఈ అభ్యర్థన అందిందని, విమానాశ్రయానికి అవసరమైన స్థల వివరాలను కూడా ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ)కు అందజేసిందని ఆయన వివరించారు. ఇదిలాఉంటే.. రాష్ట్రంలోని మరో మూడు ప్రాంతాల్లో విమానాశ్రయాల ఏర్పాటుకు సంబంధించి ప్రాథమిక అధ్యయనాలు పూర్తయ్యాయని కేంద్ర మంత్రి తెలిపారు. కుప్పం, శ్రీకాకుళం, ఒంగోలులో ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి ఏఏఐ ఇప్పటికే అధ్యయనం పూర్తి చేసిందన్నారు. ఈ మూడు విమానాశ్రయాల నిర్మాణానికి అవసరమైన భూమి అనుమతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం 'గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్స్' విధానం కింద పౌరవిమానయాన శాఖకు ప్రతిపాదనలు పంపిందని, అవి ప్రస్తుతం పరిశీలనలో ఉన్నాయని మురళీధర్ మోహోల్ పేర్కొన్నారు. మరోవైపు రాజమండ్రి ఎయిర్‌పోర్టులోని కార్గో టెర్మినల్ పూర్తిస్థాయిలో వినియోగంలో లేదని కేంద్రం స్పష్టం చేసింది. ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ప్రశ్నకు మంత్రి బదులిస్తూ ఏటా 17,200 టన్నుల సామర్థ్యం ఉన్న ఈ టెర్మినల్ నుంచి 2024-25లో కేవలం 25 టన్నుల సరుకు మాత్రమే రవాణా అయిందని (0.15 శాతం వినియోగం) తెలిపారు. ఈ కారణంగా అక్కడ అదనపు కార్గో సౌకర్యాలు కల్పించే ఆలోచన లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ లో భారీగా పెరిగిన టోల్ ట్యాక్స్ వసూళ్లు ఇదే సమయంలో ఏపీలో టోల్ ట్యాక్స్ వసూళ్లు గణనీయంగా పెరిగాయని కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ లోక్‌సభలో వెల్లడించారు. రాష్ట్రంలో 2023లో రూ.3,402 కోట్లు, 2024లో రూ.3,495 కోట్లు వసూలు కాగా, 2025లో ఆ వసూళ్లు రూ.4,126 కోట్లకు చేరినట్లు ఆయన తెలిపారు.

# టీవీ మెకానిక్ కుమార్తె గ్రూప్-2 అధికారి

### ఆ అమ్మాయి కష్టం వర్ణాతీతం
### సత్యశ్రీ సక్సెస్ స్టోరీ ఎందరికో ఆదర్శం


ఏలూరు, నేటి శుభోదయ ::: భారీ ఉద్యోగ లక్ష్యాలతో చదువులు ప్రారంభిస్తారు కొందరు విద్యార్థులు. మరికొందరు ఎలాంటి లక్ష్యాలు లేకుండా చదువుకుని చివర్లో ఎవరూ ఊహించని అద్భుతమైన విజయాలు సాధిస్తుంటారు. ఈ రెండో కోవకు చెందిన అమ్మాయి గురించి మనం తెలుసుకోబోతున్నాము.ఓ టివి మెకానికర్ కుమార్తె గ్రూప్-2 సాధించిన తీరు ఎంతో అబ్బురపరుస్తుంది. ఎన్నో మెలికల తిరిగిన ఈ అమ్మాయి చదువు ఎందరికో ఆదర్శంగా నిలుస్తుంది. కష్టపడే చదివితే అనుకున్నది సాధించడం ఎలాగో నిరూపించింది.వివరాల్లోకి వెళితే.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంకు చెందిన కాదులూరి సత్య శ్రీ గురువారం విడుదలైన ఏపీపీఎస్ గ్రూప్ 2 ఫలితాల్లో విజయం సాధించింది.ఈ అమ్మాయి తండ్రి సత్యనారాయణ (పూర్ణ టీవీ మెకానికర్). తల్లి అన్నపూర్ణ గృహిణి. తండ్రి పదో తరగతి చదవగా తల్లి ఎనిమిదవ తరగతి.బంధువులు ఎవరూ ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న దాఖలాలు లేవు.అందరి మాదిరిగానే ఏదో డిగ్రీ చదివించి మంచి అబ్బాయికిచ్చి పెళ్లి చేసేయాలని తండ్రి ఆలోచన. తల్లి మాత్రం తన కుమార్తె పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చే ఉద్యోగం సాధించాలని తపన. ఇలాంటి పరిస్థితుల్లో సత్య శ్రీ ఎలా చదివింది.ఏ విధంగా ఉద్యోగం సాధించింది తెలుసుకుందాం.

## చదువు ఇలా సాగింది

నాలుగో తరగతి వరకు స్థానికంగా ఉండే బ్లూ కాన్వెంట్లో తెలుగు మీడియం చదివింది. అయిదవ తరగతి డాన్ బాస్కో స్కూల్లో ఇంగ్లీష్ మీడియాలో చేరింది. పదో తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించింది. అనంతరం ఇంటర్మీడియట్ మండపేట ఆదిత్య జూనియర్ కళాశాలలో చదివింది. ఆ కళాశాలలో కూడా టాపర్ గానే నిలిచింది. అయితే ఆ తర్వాత ఏం చేయాలన్నది పెద్దగా అవగాహన లేదు.ముందుగా చెప్పాము కదా లక్ష్యం లేని చదువని. తండ్రి మాట విని డిగ్రీలో చేరాలా తల్లి ప్రోత్సాహంతో ఇంజనీరింగ్ చదవాలా అనే తర్జన భర్జనలు. మొత్తానికి తల్లి ప్రోత్సాహంతో తండ్రి ని ఒప్పించి తాడేపల్లిగూడెం వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో వచ్చిన ఫ్రీ సీట్ లో చేరింది. ఆ అమ్మాయికి చదువుపై పెరుగుతున్న శ్రద్ధను చూసి తండ్రి కూడా పూర్తి మద్దతు ఇచ్చారు. అయితే రోజూ బస్సుపై తాడేపల్లిగూడెం వెళ్లి రావడం మంచిది కాదని హాస్టల్ లో ఉండే విధంగా నిర్ణయించారు.

## దినపత్రికలు చదవడం వల్లే

అయితే ఇక్కడ ఒక ఆశ్చర్యకరమైన విషయాలు చెప్పుకోవాలి.హైస్కూల్ లోనే స్మార్ట్ ఫోన్లు వాడే రోజులివి. కాని ఇంజనీరింగ్ లో కూడా ఫోన్ జోలికి వెళ్లలేదు సత్యశ్రీ. ఎందుకంటే అప్పటికే ఈ ఫోన్ తెచ్చే అనర్ధాలు కుటుంబ సభ్యులందరూ గుర్తించారు. అందుకునే ఇంజనీరింగ్ పూర్తిగా ఫోన్ లేకుండా చదువుకునే అగ్రిమెంట్. ఆ నిర్ణయమే ఈ అమ్మాయి భవిష్యత్తుకు అద్భుతమైన బాటలు వేసిందని చెప్పవచ్చు. ఎందుకంటే ఖాళీ సమయాల్లో సెల్ ఫోన్ చూడడం సర్వసాధారణం. సెల్ ఫోన్ కోసం ఖాళీ చేసుకోవడం కూడా సహజమైన రోజులివి. కాని సత్య శ్రీ కి ఫోన్ లేకపోవడం వల్ల ఖాళీ సమయంలో ఆ కళాశాల లైబ్రరీకి వెళ్లడం అలవాటు చేసుకుంది. ఆ లైబ్రరీలో దినపత్రికలను చదువుతూ ఏరోజుకారోజు కొత్త విషయాలను తెలుసుకునేది. ఈ దినపత్రికలు చదవడంలో ఉండే మాజా మామూలుగా ఉండదు.ఆ పరిజ్ఞానం ఎక్కడికో తీసుకెళ్ళిపోతుంది.ఈ అమ్మాయి విషయంలో కూడా అదే జరిగింది. ఒకరోజు పత్రికలో తెలంగాణ ఐఏఎస్ ర్యాంకర్ అనుదీప్ దురిశెట్టి(2017 ఆలిండియా ఫస్ట్ ర్యాంకర్) సక్సెస్ స్టోరీని చదివింది(ప్రస్తుతం ఖమ్మం జిల్లా కలక్టర్). ఎంతో ప్రేరణ పొందింది.అలా తానూ సాధించాలనుకుంది.అది అంత సులువైన విషయం కాదని కూడా తెలుసుకుంది.



## సాఫ్ట్ వేర్ ఉద్యోగం వదులుకుని

ఇంజనీరింగ్ మూడో సంవత్సరంలోనే క్యాంపస్ లో సెలెక్ట్ అయింది సత్య శ్రీ.చదువు పూర్తి అవ్వగానే బెంగళూరు ఎన్ఫోసి ఉద్యోగం మంచి జీతంతో సిద్దమైంది.అయితే 2020 సంవత్సరం కరోనా మహమ్మారి చెలరేగి పోతున్న సమయం కావడంతో తల్లిదండ్రులు ఉద్యోగానికి పంపడానికి ఇష్టపడలేదు. ఆ అమ్మాయి కూడా అదే కోరుకుంది. ఎందుకంటే తన దృష్టి అంతా సివిల్స్ మీద ఉంది. ఆ కరోనా సమయంలో ఇంట్లో కూర్చుని చదవడం మొదలుపెట్టింది. కాని చాలా చాలా లోతైన విషయాలు తెలుసుకుంటేనే గాని రాణించడం సాధ్యం కాదని గుర్తించింది. అంతే 2021లో హైదరాబాదు వెళ్లి చదువుకుంటానని తల్లిదండ్రులను ఒప్పించింది. చదువుకోవడం అంటే కోచింగ్ సెంటర్‌కు వెళ్లడం కాదు.కోచింగ్ సెంటర్లు అంటే చాలా ఖర్చుతో కూడుకున్నవి.వీరి ఆర్థిక స్థోమత సరిపోనివి. హాస్టల్ లో ఉంటూ సమీపంలో ఉండే ఎంతో విలువైన విద్య భాండాగారం గా పేరొందిన లైబ్రరీ కి వెళ్లి చదువుకోవడం. అక్కడ ఎన్నో విలువైన, ఖరీదైన పుస్తకాలు ఉంటాయి. అలాంటి లైబ్రరీలకు సత్యశ్రీ లాంటి వారు అనేమంది చదువుకోడానికి వస్తుంటారు.

## సత్య శ్రీ కష్టం వర్ణాతీతం

చదువు అంటేనే కష్టంతో కూడుకున్నది. ఇది అందరికీ తెలిసిందే. కాని ఈ అమ్మాయి చదువు గురించి కాస్త ప్రత్యేకంగా చెప్పుకోవాలి. తన లక్ష్యం చాలా పెద్దది అయిపోయిందా అప్పటికే. ప్రాదమిక విద్య పునాదులేమో చాలా సాధారణమైనవి. కాని ఎట్టి పరిస్థితుల్లోనూ గ్రూప్-1 కొట్టాలనే ప్రయత్నం. రాత్రి పగలు ఆ లైబ్రరీలోనే చదువుకుంటూ ఉండేది. ఉభయగోదావరి జిల్లాలో తినే ఆహారాలకు హైదరాబాద్ హాస్టల్‌లో పెట్టేదానికి ఎక్కడా పొంతన ఉండదు. చాలామందికి అక్కడ ఫుడ్ సెట్ అవ్వదు. ఈ అమ్మాయి విషయంలో కూడా అదే జరిగింది. అలాగని ఇంట్లో చెపితే వెంటనే సర్దుకు వచ్చే మంటారు. దీంతో పండ్లు, కొబ్బరినీళ్లు వంటివి ఎక్కువగా తీసుకుంటూ మొక్కుబడిగా హాస్టల్ ఫుడ్డు తింటూ చదువు కొనసాగించింది. ఇక ఆరు నెలల్లో పరీక్షలు ఉంటాయనగా పడ్డ కష్టమాత్రం మాటల్లో చెప్పలేనిది.లేడీస్ హాస్టల్ లో టైమింగ్స్ ఉంటాయి. ఆ టైమింగ్ ప్రకారం బయటికి వెళ్లాలి లోపల కు రావాలి. కాని ఈ అమ్మాయి చదువుపై ఉన్న శ్రద్ధ చూసి ఎప్పుడు వెళ్ళి రావడానికైనా తాళం తీసేవారు. లైబ్రరీ మాత్రం 24 గంటలు తెరిచే ఉంటుంది.తెల్లవారుజామున నాలుగు గంటలకే లేచి సత్య శ్రీ లైబ్రరీ కి వెళ్ళేది. 7 గంటల వరకు చదివి అనంతరం హాస్టల్ కి వెళ్ళి మళ్లీ గంటలో లైబ్రరీ కి వచ్చేది. అలా రాత్రి 11 గంటల వరకూ ఆ లైబ్రరీలోని చదువుకుంటూ ఉండేది. పల్లెలో చెప్పుకుంటారు కదా పుస్తకాల పురుగు అని అలాగన్నమాట.మొత్తానికి గ్రూప్-2 లో విజయం సాధించింది.

## గ్రూప్-1 సాధించి తీరుతా

గ్రూప్-2 కి ఎంపికైన చాలామంది ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లు, డిప్యూటీ తాసిల్దార్లు వంటి పోస్టులు సాధించారు. ఈ అమ్మాయి మాత్రం ఏపీపీఎస్ భవనానంలో ఎంపికైంది. ఎంపిక కావడం కాదు ఈ అమ్మాయి ఆ పోస్ట్ కి ఆప్షన్ ఇచ్చింది. ఎందుకంటే ఇతర ఉద్యోగాలలో చేరితే చదువుకోడానికి అంతగా అవకాశం ఉండదు. ఉద్యోగ నిర్వాహనకే సమయం సరిపోతుంది. ఆ ఉద్దేశంతోనే ఇలా ఆఫీసులో ఉద్యోగం చేస్తూ తన లక్ష్యం గ్రూప్-1 సాధించడానికి కృషి చేస్తుంది. తొలి ప్రయత్నం లోనే గ్రూప్- 2 సాధించానని రాబోయే రోజుల్లో ఖచ్చితంగా గ్రూప్-1 సాధించి తీరుతానని సత్య శ్రీ ఏమాత్రం అనుమానం లేని ధీమా వ్యక్తం చేస్తుంది.ప్రభుత్వ కొలువు సాధించాలనే వారికి ఆదర్శంగా నిలుస్తుంది.పెళ్ళి చేయకుండా చదువుకునే అవకాశం కల్పించిన తల్లిదండ్రులకు చెమర్చిన కళ్లతో కృతజ్ఞతలు చెబుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 905 గ్రూప్ 2 పోస్టులకు 4,82,525 మంది పోటీ పడ్డారు. ప్రిలిమ్స్ అనంతరం 92,250 మిగిలారు. వారినుండి కేవలం రెండు వేల మంది చివరి వరకూ వచ్చారు. వారిలో ప్రస్తుతం 890 మందిని ఎంపిక చేసారు. మిగిలిన 15 పోస్టులు స్పోర్ట్స్ వంటి కోటాకు కేటాయిస్తారు. ఇదంతా ఎందుకంటే ఈ పోటీ పరీక్షలు ఎలా ఉంటాయని చెప్పడానికి మాత్రమే.ఏది ఏమైనప్పటికీ సత్య శ్రీ భవిష్యత్తులో ఖచ్చితంగా గ్రూప్ -1 సాదిస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

# ఆరవ వార్డుకు నామినేషన్ దాఖలు చేసిన ప్రముఖ వైద్యురాలు డాక్టర్ కాపా చంద్రకళ



వైరా నేటి శుభోదయ: వైరా మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు కు కాంగ్రెస్ పార్టీ తరపున ప్రముఖ వైద్యురాలు లయన్స్ క్లబ్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ సతీమణి డాక్టర్ కాప చంద్రకళ నామినేషన్ సమర్పించారు అభిమానులు హాజరై తమమద్దతును తెలియజేశారు. వైద్యురాలిగా లయన్స్ క్లబ్ ద్వారా సేవలందించి అన్ని వర్గాల ప్రజల నుంచి ఆదరణ పొందిన కాపా మురళీకృష్ణ దంపతులకు ప్రత్యేక గుర్తింపు ఉంది. క్లబ్బు ద్వారా అనేక సేవలందిస్తూ మురళీకృష్ణ దంపతులు ప్రజల సమస్యలపై అవగాహన, అందుబాటులో ఉండే సేవ మార్గం, ప్రతి ఒక్కరితో స్నేహపూర్వకంగా మెలగగలగడం వారికిబలంగా మారాయి. పార్టీతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధికి అవసరమైన పనులను ముందుకు తీసుకెళ్లే సామర్థ్యం వారి కి ఉందన్న నమ్మకం ప్రజల్లో వ్యక్తమవుతోంది.కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి దృక్పథాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలకపాత్రపోషించడానికి సిద్ధమయ్యారు .వార్డు లో మౌలిక వసతులు, సంక్షేమ పథకాలు, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా పని చేస్తానని వారు స్పష్టం చేస్తూ వస్తున్నారు. అన్ని వర్గాలను కలుపుకుంటూ, సమిష్టి అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నవారి నాయకత్వం విజయపథంలో దూసుకుపోతుందనే అభిప్రాయం 6వ వార్డు ప్రజల్లో బలంగా వినిపిస్తోంది ఈ నామినేషన్ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కంటి హస్పటల్ నిర్వాహకులు ఉండ్రు శ్యాంబాబు తోటకూర శ్రీకాంత్ చింతలపూడి వెంకటేశ్వరరావు లగడపాటి ప్రభాకర్ రావు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బి.ఆర్.ఎస్ గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పని చేయాలి..

### సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య



వైరా నేటి శుభోదయ: భారత రాష్ట్ర సమితి పార్టీ గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. శుక్రవారం వైరాలోని వైరా మున్సిపాలిటీ బిఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి పథంలో ఉందంటే బారాసానే కారణమని ఖమ్మం జిల్లాలో పలు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి కుంటు పడిందని మున్సిపాలిటీలు అభివృద్ధి పథంలో ముందు ఉండాలంటే టిఆర్ఎస్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుడా మాజీ చైర్మన్ బొచ్చు విజయకుమార్, కట్టా కృష్ణార్జునరావ్, వనమా విశ్వేశ్వర రావు, ధూళిపాల నాగేశ్వరరావు, మండల పట్టణ అధ్యక్షులు బాణాలవెంకటేశ్వరరావు, మద్దిల రవి, లాల్ అహ్మద్, నూకల వాసు, మేదరమెట్ల రాము,అప్ప సురేష్, కారుకొండ బోస్, లింగారావు, వజినేపల్లి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఒకటే వార్డులో నామినేషన్ -పమ్మి అశోక్



నేటి శుభోదయ: వైరా మున్సిపాలిటీ 01 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పమ్మి అశోక్ ఈ రోజు నామినేషన్ దాఖలు చేసినారు.. ఈ కార్యక్రమంలో వీరంశెట్టి శ్రీనివాసరావు, వాంకుడోతు భిక్యా, తేజావత్ నాగేశ్వరావు, పువ్వాళ్ళ రాము, గుండెల రవి, గడసందుల దుర్గయ్య, పమ్మి వెంకయ్య, గూగులోతు దుర్గా, కొర్ర వెంకటేశ్వర్లు, షేక్ రహీమ్( పండు), తేజావత్ రాము, తేజావత్ రవి, గూగులోతు ఉపేందర్, తేజవత్ నాగరాజు, బానోత్ కృష్ణా బాబు, షేక్ సలీం, నూనావత్ కృష్ణ, కార్పెంటర్ కృష్ణ, తదితర గార్లు పాల్గొన్నారు....

## ఒకటో వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా కప్ప రజిత భాస్కర్ నామినేషన్ దాఖలు



గజ్వేల్ నియోజకవర్గం 30 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో ఎన్నికల సందడి మొదలైంది. ఒకటో వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా కప్ప రజిత భాస్కర్ శుక్రవారం నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అత్యంత ప్రసిద్ధిగాంచిన శ్రీ కోట మైసమ్మ ఆలయాన్ని సందర్శించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులతో కలిసి నామినేషన్ కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా కప్ప రజిత భాస్కర్ మాట్లాడుతూ సోనియా గాంధీ నిర్ణయంతోనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని, కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. తనను ఒకటో వార్డు కౌన్సిలర్‌గా గెలిపిస్తే, వార్డు ప్రజలకు 24 గంటలూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. వార్డులోని ప్రతి సమస్యను తన సొంత సమస్యగా భావించి, క్షేత్రస్థాయిలో పరిష్కరిస్తానని, ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దెయ్యాల యాదగిరి, శ్రీనివాస్, సయ్యద్ బాబా, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమ పాలన సాధ్యం

### 6వ వార్డు ఇంటింటి ప్రచారంలో కౌన్సిలర్ అభ్యర్థి నవ్య శ్రీ

### గజ్వేల్ ప్రజ్ఞాపూర్ 6వ వార్డులో ముమ్మరంగా కాంగ్రెస్ ప్రచారం



గజ్వేల్ నియోజకవర్గం 30 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 6వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి గాడిపల్లి నవ్య శ్రీ ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్నారు. వార్డులోని ప్రతి గడపకూ వెళ్తూ, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాల్సిందిగా అభ్యర్థించారు. ఈ సందర్భంగా గాడిపల్లి నవ్య శ్రీ మాట్లాడుతూ తనపై నమ్మకంతో 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించిన సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మరియు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమని అన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సారథ్యంలో, వారి సూచనలతో ముందుకు వెళ్తామని తెలిపారు. 6వ వార్డు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, వార్డును అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. 6వ వార్డు ప్రజలు ముఖ్యంగా యువత, మహిళలు హస్తం గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నవ్య శ్రీ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాడిపల్లి శ్రీనివాస్, వార్డు ఇంచార్జి సుఖేందర్ రెడ్డి, దాచారం సర్పంచ్ చెన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జాకిర్, రాజేశ్వర్ రెడ్డి, సత్తయ్య, వినయ్, జనార్దన్ రెడ్డి, కార్యకర్తలు వార్డు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి ఉన్నట్లు సిట్ ఛార్జ్‌షీట్‌లో స్పష్టం

### నెయ్యి టెండర్లలో నిబంధనల ఉల్లంఘనలు

### 60 లక్షల కిలోల కల్తీ నెయ్యి కొనుగోలు

### కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూలను తయారు చేసి అపచారం

### హిందూ సమాజానికి వారు క్షమాపణ చెప్పాలి

### టిటిడి చైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు



తిరుపతి, నేటి శుభోదయ ::: శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యిపై క్లీన్ చిట్ అంటూ భక్తులను మోసం చేస్తున్నారని, టిటిడి పవిత్రతను భ్రష్టు పట్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు టిటిడి చైర్మెన్ బీఆర్ నాయుడు చెప్పారు. తిరుపతి శ్రీ పద్మావతి విశ్రాంతి భవనంలో శుక్రవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, నెయ్యి కల్తీ జరగలేదని చెప్పడం వాస్తవం కాదని, సిట్ ఛార్జ్‌షీట్‌లోనే కల్తీ స్పష్టంగా నమోదు అయిందని ఆయన పేర్కొన్నారు. నెయ్యి కొనుగోలు టెండర్ల ప్రక్రియలో నిబంధనలు ఉల్లంఘన జరిగాయని, కొందరికి లాభం చేకూర్చే విధంగా నిబంధనలను మార్చారని తెలిపారు. సరైన సామర్థ్యం లేని సంస్థలకు నెయ్యి టెండర్లు అప్పగించారని తెలిపారు. సుమారు రూ. 250 కోట్ల రూపాయలతో 60 లక్షల కిలోల కల్తీ నెయ్యి కొనుగోలు జరిగిందన్నారు. ఈ నెయ్యిని పరీక్షించిన ఎన్ డిడిబి జంతు కొవ్వు ఉందని నివేదిక ఇచ్చినట్లు చెప్పారు. ఒక్క ఆవు కూడా లేకుండా, చుక్క నెయ్యి ఉత్పత్తి సామర్థ్యం లేకపోయినా నెయ్యి తయారు చేశామని చెప్పడం అబద్ధమని, నెయ్యి తయారీలో వాడిన కొన్ని రసాయనాలు అత్యంత ప్రమాదకరమైనవని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కల్తీ నెయ్యితో సుమారు 20 కోట్ల లడ్డూలు తయారు చేయడం ద్వారా తిరుమల క్షేత్ర పవిత్రతకు తీవ్రమైన భంగం కలిగించారని పేర్కొన్నారు. కమిషన్ల కోసమే కొన్ని డైరీలను ఎంపిక చేశారని అన్నారు. హైందవ సమాజాన్ని నాశనం చేయడానికి కొందరు ప్రయత్నిస్తు న్నారన్నారు. గత 5 సంవత్సరాలలో హిందూ దేవుళ్ళను, హిందూ సమాజాన్ని హేళన చేశారని, వారంతా హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని అన్నారు. క్లీన్ చిట్ వచ్చిందని ప్రచారం చేయడం వాస్తవాలకు విరుద్ధమని ఆయన తెలిపారు. నెయ్యి నాణ్యతపై తుది నిజాలు వెలుగులోకి రావాలంటే మైక్రో డీఎన్ఏ టెస్ట్ తప్పనిసరిగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. కొంతమంది ఖాతాల్లోకి వెళ్లిన కోట్ల రూపాయల లావాదేవీలపై పూర్తి స్థాయి దర్యాప్తు జరపాలని సిట్‌ను కోరారు. బ్యాంక్ ఖాతాలలో కోట్ల రూపాయలు జమ కావడం వాస్తవమా కాదా, బినామీల వెనుక అసలు పెద్దలు ఎవరో నిగ్గుతేల్చాలన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చిందని, టిటిడి పవిత్రతను కాపాడేందుకు ఎలాంటి రాజీ ఉండదని టిటిడి ఛైర్మెన్ బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, పనబాక లక్ష్మీ, నరేష్‌కుమార్, డాలర్ దివాకర్ రెడ్డి, దర్శన్ పాల్గొన్నారు.

# ఎందరో మహానుభావులు, అందరికీ వందనాలు

### సీతారామ కళ్యాణ మహోత్సవంలో పాల్గొనండి

వైరా, నేటి శుభోదయ ::: వైరా లో ని అలుగుల వద్దదాసాంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారంనాడు జరగబోయే కార్యక్రమానికి అందరూ ఎంతో ఉదారంగా స్పందించి స్వామి వారి కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు ముందుకు వచ్చి దాతలు సహాయ సహకారాలు అందిస్తున్నందుకు అందరికీ కూడా ఒక్కసారి మా ఆలయ కమిటీ తరపునకృతజ్ఞతలు తెలియజేస్తున్నామని చావా శ్రీనివాసరావు చింత నిప్పు వెంకటయ్య కమిటీ సభ్యులు తెలిపారు..ఎప్పుడో పురాతన కాలంలో నిర్మించబడినటువంటి ఆలయం కొత్తగా ఆలయాలు నిర్మించడానికి



నిర్వహించడానికి మనం ఎంతో ప్రాధాన్యత ఇస్తూ ఉంటాం. కానీ పురాతన కాలం నుంచి ఉన్నటువంటి ఆలయాలని పునరుద్ధరించుకొని వాటిని నిర్వహించుకోవడంలో ఉన్నటువంటి ఔన్నత్యం హిందూ మత సాంప్రదాయాలని పటిష్టంగా ముందుకు తీసుకుపోవడానికి ఉపయోగపడే ఈ తత్వము మన హిందూ సమాజంలో గర్వించ దగిన విషయం.. ఆలయ అభివృద్ధి లో కలసి



వస్తున్న అందరికీకూడాఅభివందనాలు....ఎప్పుడో కాకతీయుల కాలంలో కాకతీయ రాజులకు సామంత రాజులుగా ఉన్నటువంటి పగిడిద్దరాజు- పగిడిద్దరాజు భార్య సమ్మక్క సమ్మక్క కూతురు సారలమ్మ లు వీరోచిత పోరాటం చేసి..అంతర్ధాన మై, అప్పటినుంచి ప్రసిద్ధి పొంది ఎంతో మహత్తు కలిగిన వనదేవతలుగా మన రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆరాధించుకుంటున్నారు ..అలాగే మన దాసాంజనేయ స్వామి దేవాలయం కూడా పురాతన కాలం నుంచి అక్కడ స్వయంభుగా వెలిసినటువంటి ఆలయము. ఆలయాన్ని అభివృద్ధి పరచుకోవడంలో మనందరం కూడా మన వంతు కర్తవ్యం నిర్వర్తిద్దామని చెప్పి మరొకసారి కోరుకుంటూ ఆదివారంజరగబోయే కార్యక్రమంలో వైరా వాస్తవ్యులు ఆదిత్య డెంటల్ క్లినిక్ నిర్వాహకులు డాక్టర్ భార్గవ్ తండ్రిశ్రీ అయ్యగారి సుబ్రహ్మణ్య శర్మ మన ఆలయంలో జరిగే కార్యక్రమంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి 25 కేజీలు రైసు(1300) అదేవిధంగా సీతారామచంద్రస్వామి వారి కల్యాణ మహోత్సవానికి అవసర మగు కల్యాణ సామాగ్రి సుమారు 5100 /- వెరసి మొత్తం 6400/- విరాళంగా అందించారు.. తనవంతు సహాయంగా బానోత్ రామదాసు జూనియర్ అసిస్టెంట్. శాంతి నగర్ , వైరా 1116/- రూపాయలు విరాళంగా ఈరోజు ఫోన్ పే ద్వారా అందజేశారు.. అదేవిధంగా ప్రసిద్ధ డాక్యుమెంట్ రైటర్, వైరా వాస్తవ్యులు స్వర్గీయ ఊటుకూరుకృష్ణమూర్తికుమారుడు ఊటుకూరి పట్టాభి రామారావు కూడా 2100 విరాళంగా ప్రక టించారు....అన్న ప్రసాద వితరణ కోసం ఒకరు రైస్ గుంటి రవి , కందిపప్పు కొదుమూరు గుర్నాథం శ్రీ గురు మెడికల్స్ఒకరు కూరగాయలు, వుయ్యూరు అప్పారావు, మనుబ్రోలు వెంకట కృష్ణ, తదితరులుచావా రవి కిలారు సురేంద్ర బజ్జీలు, కొత్తూరి రమణ , మిట్టపల్లి నాగేశ్వర రావు చౌడవరపు భద్రీ నాథ్ మిట్టపల్లి నరసింహా రావు సంయుక్తం గా జిలేబీ..కేతేపల్లిశ్రీనివాసరావు..పాలు 2800/- విరాళం 5115/- కొణతం రాజారావు 3500 (50లీ.పాలు) రంగా సింహాద్రి, ఒకరు వంట సామాను ,ఒకరు టెంట్ సామాను, ఒకరు వంట తయారీ ,ఒకరుసీతారామచంద్రస్వామి వారి కల్యాణ మహోత్సవానికి అవసరమగు సామాగ్రిఅయ్యసుబ్రమణ్య శర్మ ఒకరు డెకరేషన్, ఒకరు ట్రాన్స్పోర్టేషన్ , ఫ్లెక్స్ దాతలు అందరూ కూడా తమకు తోచిన రీతిలో తాము సహాయ సహకారాలు అందిస్తున్నారు. అందరికీ కమిటీ తరుపున ధన్యవాదాలు చేస్తున్నామని చావా శ్రీనివాసరావు చింతనపు వెంకటయ్య తెలిపారు.

# ప్రధానోపాధ్యాయుని నిర్లక్ష్యం..సస్పెండ్.. ?

### వికటించిన మధ్యాహ్న భోజనం...?

### భోజ్యా తండా ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిని 18మంది విద్యార్థులకు అస్వస్థత..

### వాంతులు, కడుపునొప్పితో కుప్ప కూలిన విద్యార్థులు..

### ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలింపు..

### చికిత్స అందిస్తున్న వైద్యులు...

### విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే..

### మెరుగైన వైద్యసాయాన్ని అందించాలి వైద్యులకు దిశానిర్దేశం..


### పూర్తిస్థాయిలో విచారణ జరిపిస్తా..

### ప్రధానోపాధ్యాయుణ్ణి సస్పెండ్ చేసిన డీఈవో

### మధ్యాహ్నం భోజనం తినడం వల్లనేనని విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపణ...



నేటి శుభోదయ: ప్రభుత్వ బడుల్లో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు, ఆరోగ్యవంతమైన భోజనాన్ని కూడా అందించాలని గొప్ప సదుద్దేశంతో ప్రభుత్వం ముందడుగు వేసి సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనానికి శ్రీకారం చుట్టి విద్యాభివృద్ధికి బాటలు వేస్తున్నా కూడా.. అట్టి ప్రభుత్వ సంకల్పాన్ని బాధ్యతగా అమలుపర్చడంలో కొందరు అధికారులు నిర్లక్ష్య వ్యవహార ధోరణితో వ్యవహరించడం వల్లనే.. రాష్ట్రంలో ఎదో ఒక మూలన పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వికటించి, విద్యార్థులు అస్వస్థతకు గురై హాస్పిటల్ పాలవుతున్న ఘటనలు పరిపాటే... అటువంటి నిర్లక్ష్యానికి ఏమాత్రం తీసిపోని విధంగా కొనిజర్ల మండల పరిధిలో



భోజ్యా తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న ప్రధానోపాధ్యాయుని నిర్లక్ష్య వ్యవహారం తీరుతో మధ్యాహ్న భోజనం వికటించి, అది తిన్న 18 మంది విద్యార్థులకు అస్వస్థతకు గురైన దిగ్భ్రాంతికర ఘటన ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలంలో చోటు చేసుకున్నది. స్థానికులు, పాఠశాల హెడ్మాస్టర్, మండల విద్యాశాఖ అధికారి తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలో భోజ్యా తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తుండగా.. అందులో మొత్తం 38మంది విద్యార్థులు చదువుతున్నారు.కాగా శుక్రవారం రోజున అసిస్టెంట్ ఉపాధ్యాయుడు ట్రైనింగ్ నిమిత్తం వెళ్లగా, విధుల్లో ప్రధానోపాధ్యాయుడు మాత్రమే విధుల్లో ఉన్నారు. కాగా విద్యార్థులకొరకు వండిన మధ్యాహ్న భోజనాన్ని విధుల్లో ఉన్న ఉపాధ్యాయులు నాణ్యతను పరిశీలించిన తర్వాతే విద్యార్థులకు పెట్టవలసి ఉన్నా.. కానీ విధుల్లో ఉన్న ప్రధానోపాధ్యాయుడు అటువంటిదేమీ చూడకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో , ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అందరూ మధ్యాహ్నం భోజనం తిన్నారు. తిన్న 15 నిమిషాల్లో ఒక్కసారిగా విద్యార్థులకు కడుపులో నొప్పి వాంతులు కావడంతో విద్యార్థులు కుప్పకూలినారు, గమనించిన ఉపాధ్యాయుడు , ఉన్నతాధికారులకు, 108కి సమాచారం అందించి హుటాహుటిన కొంతమంది విద్యార్థులను ఆటోలో ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తుండగా, మరికొందరిని అంబులెన్స్, ఇతర వాహనాల్లో తీసుకొని వచ్చి జాయిన్ చేసి చికిత్స అందిస్తున్నారు. వీరులో 18 మంది విద్యార్థులు అస్వస్థత గురై వైద్య చికిత్స కొనసాగుతుండగా. మిగిలిన విద్యార్థులు వైద్యుల పర్యవేక్షణలో ఉంచి అబ్జర్వేషన్ చేస్తున్నారని తెలిపారు.

### ఎమ్మెల్యే దిగ్భ్రాంతి పరామర్శ...

ఘటన తెలుసుకున్న స్థానిక వైరా శాసన సభ్యులు రాందాస్ నాయక్ దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, హటాహుటిన ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి బాధిత విద్యార్థులను పరామర్శించి వారి యోగ క్షేమాలు తెలుసుకొని ధైర్యంగా ఉండాలని సూచించి. విద్యార్థుల ఆరోగ్యంపై వైద్యులతో మాట్లాడి పూర్తిస్థాయిలో మెరుగైన వైద్య చికిత్స అందేలా,ఎటువంటి లోటు రాకుండా చూడాలని కోరి, బాధిత విద్యార్థుల తల్లిదండ్రులందరూ సంయమనం పాటించి ధైర్యంగా ఉండాలని కోరినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఇటువంటి దిగ్భ్రాంతికర ఘటన చోటు చేసుకోవడం బాధాకరమని, ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం తరపున పటిష్ట కార్యాచరణ ఏర్పాటు చేసేలా చూసి, జరిగిన ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### వాసనొస్తున్నా వడ్డించారు..

### విద్యార్థులు, తల్లిదండ్రులు ..

విద్యార్థులు మధ్యాహ్న భోజనం తినే సమయంలో ప్లేట్లో పెట్టిన భోజన పదార్థాలు వేరే వాసన వస్తున్నాయని చెప్పినా



పట్టించుకోలేదని, అది తిన్న 15 నిమిషాల్లోనే విద్యార్థులకు కడుపునొప్పి వాంతులు అయినాయని, విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు కూడా వండిన భోజన పదార్థాలను పరిశీలించగా అవి పాడైన వాసన వచ్చిందని అనుమానం తెలపడం గమనార్హం.. కాగా మండలంలో గడచిన ఐదునెలల్లోనే ఇది రెండవ సారి చోటుచేసుకోవడం శోచనీయం..

### ప్రధానోపాధ్యాయునిపై డీఈఓ కన్నెర్ర... సస్పెండ్..

జరిగిన ఘటనపై జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైనీ సంబంధిత ప్రధానోపాధ్యాయుణ్ణి వివరణ కోరగా పాఠశాలలో వండిన మధ్...

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక
శనివారం - 31 - జనవరి - 2026

# సీఎం కప్ క్రీడల బహుమతి ప్రధానం

## ఖమ్మం ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి కబడ్డీ క్రీడాకారులకు విషెస్



ఖమ్మం, నేటి శుభోదయ ::: గత రెండు రోజులుగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ స్థాయి సీఎం కప్ క్రీడల్లో విజేతలకు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా



డివైస్ ఓ సునీల్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ కే శ్రీనివాస్ రావు, అసిస్టెంట్ కమిషనర్ అనిల్, మండల విద్యాశాఖ అధికారిణి శైలజలక్ష్మి, టూ టౌన్ సిఐ బాలకృష్ణ, అథ్లెటిక్స్ కోచ్ గౌస్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారని ఖమ్మం కార్పొరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బియ్యనీ కృష్ణయ్య ఓ ప్రకటనలో తెలియజేశారు. విజేతలు వాలీబాల్ బాయ్స్ విన్నర్స్ జడ్.పి.హెచ్.ఎస్ కొత్తగూడెం ,రన్నర్స్ కేంద్రీయ విద్యాలయం, గాల్స్ విన్నర్స్ , ఎస్పీ స్టేడియం ఖమ్మం, రన్నర్స్ కేంద్రీయ విద్యాలయం , కోకో బాయ్స్ విన్నర్స్ కానాపురం రన్నర్స్ ఎస్ఎఫ్ఎస్ ఖమ్మం, గర్ల్స్ విన్నర్స్ కోకో జెడ్పీహెచ్ఎస్ ఎన్ఎస్పీ కెనాల్ , బ్రదర్స్ ఎస్ ఎఫ్ ఎస్ ఖమ్మం, చెస్ విన్నెర్స్ రన్నర్ ఎం నిత్యం బాయ్స్ విన్నర్ ఏ అనీష్ సూర్య రన్నర్ అక్షయ్ కుమార్, కబడ్డీ గర్ల్స్ విన్నెర్స్ రామన్నపేట ఎన్ఎస్పి కెనాల్ , రన్నర్స్ కేంద్రీయ విద్యాలయం, కబడ్డీ బాయ్స్ విన్నెర్స్ దిలీప్ అండ్ టీం, రన్నర్స్ షేక్ సాయద్ అండ్ టీం, ఈ కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని అఫీషియల్స్ పారిజాత, లాలయ్య, నాగుల మీద, రాము, రోజా, విజయకుమారి, సంపత్, నాగప్రసాద్, మల్లయ్య, నాగేశ్వరరావు, నాగరాజు, రజిత, సిఎం కప్ కోఆర్డినేటర్ ఆదర్శ్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ అనిల్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారని వారు తెలియజేశారు.

# పల్లె రహదారులకు మహర్దశ

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

ఖమ్మం, నేటి శుభోదయ ::: మధిర నియోజకవర్గానికి పల్లె రహదారుల సుమారు 85 కిలోమీటర్ల బీటీ నిర్మాణానికి రూ 173 కోట్ల 60 లక్షల రూపాయల నిధులు మంజూరు చేశామని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు . ఈ సందర్భంగా మధిర నియోజకవర్గ ప్రజల హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.






### గ్రామీణ అభివృద్ధికి బలమైన అడుగు

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా, మధిర నియోజక వర్గంలోని పల్లెలకు ఆధునిక రహదారి సౌకర్యాలు కల్పించేందుకు భారీ ఎత్తున నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించు కున్నారు. ఎన్నో ఏళ్లుగా గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి సమస్యలను గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారం చూపే విధంగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయం. పల్లె నుంచి పట్టణానికి, రైతు పొలం నుంచి మార్కెట్‌కు, విద్యార్థి బడికి, అనారోగ్యం పాలైన వారు ఆసుపత్రికి -- ప్రతి అవసరానికి రహదారి కీలకమైనది. అలాంటి కీలకమైన మౌలిక వసతుల అభివృద్ధికి ఈ నిధులు ఒక మైలురాయిగా నిలవనున్నాయి. మధిర నియోజక వర్గంలోని వివిధ మండలాలు, గ్రామాల్లో రహదారుల నిర్మాణం, అభివృద్ధి పనుల ద్వారా రవాణా సౌకర్యాలు మెరుగుపడటమే కాకుండా, రైతుల తమ వ్యవసాయ భూముల విలువ పెరగనుంది, రైతులకు తమ పంటలను మార్కెట్‌కు సులభంగా తీసుకెళ్లే అవకాశం కలుగుతుండగా, యువతకు ఉపాధి అవకాశాలు మరింత విస్తరించనున్నాయి. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తన పాదయాత్రలో అర్థం చేసుకుని, వాటికి ప్రభుత్వ స్థాయిలో పరిష్కారం చూపడంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చొరవ, నిబద్ధత ప్రశంసనీయం. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఆయన నాయకత్వం మధిర ప్రాంతానికి ఒక వరంగా మారిందని ప్రజలు భావిస్తున్నారు. మధిర నియోజక వర్గంలోని గ్రామీణ మౌలిక వసతుల బలోపేతానికి తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయానికి గాను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి మధిర నియోజకవర్గ ప్రజలు మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు ఇలాగే కొనసాగాలని ఆశిద్దాం.

# అధికారి, ఎస్ఐపై మేయర్, కమిషనర్‌కు ఫిర్యాదు




ఖమ్మం, నేటి శుభోదయ ::: కేఎంసీ లో ఓ అధికారి, ఓ శానిటరీ ఇన్‌స్పెక్టర్ తమను వేధిస్తున్నారని, నెలనెలా మామూళ్లు వసూలు చేస్తున్నారని కొందరు జవాన్లు, డ్రైవర్లు శుక్రవారం మేయర్ పునుకొల్లు నీరజ, కమిషనర్ అభిషేక్ అగస్త్యలకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఓ అధికారి తమ నుండి ప్రతి నెల రూ. 1000 లు వసూలు చేస్తున్నారని, ఎస్ఐ ద్వారా ఇదంతా చేయిస్తున్నారని కమిషనర్‌కు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. దీంతో ఎవరెవరు ఎంతెంత ఇచ్చారో, ఎప్పటి నుండి ఇస్తున్నారో పూర్తి వివరాలు రాసి తనకు ఇవ్వాలని సిబ్బందిని ఆదేశించినట్లు తెలిసింది. శానిటేషన్‌లో తానే కీలక అధికారినని చెప్పుకుంటున్న సదరు అధికారి పెడుతున్న ఇబ్బందులను తట్టుకోలేకే ఫిర్యాదులు చేశామని జవాన్లు, డ్రైవర్లు వాపోయినట్లు సమాచారం. అయితే అధికారి తీరుపై కార్పొరేటర్లు, కార్మిక సంఘాల నేతలు తీవ్రంగా మండిపడుతున్నారు. అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో పలు శాఖల్లో పని చేస్తున్న అధికారులు, సిబ్బంది నెల వారీ మామూలు వసూళ్లు చేస్తున్నారనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఇందులో అందరికీ వాటాలు అందుతున్నాయి అనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి.

# బెస్ట్ బ్రాంచ్ గా ఎంపిక : కంభంపాటి



ఖమ్మం, నేటి శుభోదయ ::: డాక్టర్ తెలంగాణ మానసిక వైద్యుల సంఘం ఢిల్లీ లో జరిగిన జాతీయ మానసిక వైద్యుల జాతీయ సదస్సులో బెస్ట్ బ్రాంచ్ గా నిలిచింది అని ప్రముఖ వైద్యులు డాక్టర్ కంభంపాటి నారాయణ రావు తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షులు గా, ఖమ్మంనకు చెందిన సీనియర్ మానసిక వైద్యులు కంభంపాటి నారాయణ రావు అధ్యక్షులు గా ఉన్నారు. గతం లో ఐఎంఏ ప్రెసిడెంట్ గా కూడా ఖమ్మం శాఖకు రెండు సంవత్సరాలు కొనసాగి అవార్డు లు సాధించారు. ఈ సందర్భంగా డాక్టర్ కంభంపాటి నారాయణ రావు కు అభినందనలు తెలిపారు.

# సుంకరపాలెం వీరేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా నందీశ్వర అభిషేకం



తాళ్లరేవు మండలం,జనవరి 30.: కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం సుంకరపాలెం గ్రామంలో కొలువై ఉన్న పురాతన ఆలయమైన శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి వారి ఆలయంలో త్రయోదశి సందర్భంగా నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీకంఠం భీమేశ్వర శర్మ, ప్రసాద్ శర్మ బ్రహ్మత్వం లో కోన సుబ్బారావు దంపతులచే స్వామివారికి పళ్ళ రసాలు, పసుపు కుంకుమలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. దాతల సహకారంతో ప్రతి నెల త్రయోదశి నాడు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామ మరియు పరిసర ప్రాంత ప్రజలు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

# డాక్టర్ గండు హరి కిషోర్ గౌడ్ కు గద్దర్ స్ఫూర్తి పురస్కారం

## డాక్టర్ హరికిషోర్ గౌడ్ కు తెలుగు రాష్ట్రాల ప్రజల శుభాకాంక్షలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: గత 35 ఏండ్లుగా 2లక్షల మందికిపైగా ఆస్ట్రాలజీ, న్యూమరాలజీ, ఫామిస్ట్, ఫేస్ రీడర్ రంగాల్లో ప్రసిద్ధిగాంచి తన సేవలను ఖండాంతరాలకు వ్యాప్తిచేసిన తెలంగాణ బిడ్డ ఖమ్మం జిల్లా వాసి డాక్టర్. జి. హరి కిషోర్ గౌడ్ కు ఇప్పటికే అంతర్జాతీయ, జాతీయ స్థాయి సంస్థల ఆధ్వర్యంలో పలు అవార్డులు దక్కాయి. న్యూమరాలజీ, ఆస్ట్రాలజీ విభాగాలలో ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు పొందిన యువ కెరటం తెలంగాణ తేజం డాక్టర్ గండు హరికిషోర్. ఈ రంగాలలో సిద్ధహస్తులు కావడం, ఇటీవల వరల్డ్ బుక్ ఆఫ్ స్టార్ రికార్డ్స్ లో కూడా చోటు దక్కించుకున్నారు. సంస్కృతశ్రీ,సాహిత్యం, రచయిత, జ్యోతిష్కుడు, సంఖ్యా శాస్త్రవేత్త, హస్తసాముద్రికుడు, ఫేస్ రీడర్ గా, భారతీయ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ గా, సంస్కృత భాషలో శివపురాణం పుస్తక రచయితగా, జాతీయ బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడుగా, భారత దేశ వ్యాప్తంగా తన సేవలు అందిస్తున్న హరికిశోర్ కు ఈపురస్కారాలే మణిహారాలని పలువురు అభివర్ణిస్తున్నారు. ఇంత పిన్న వయసులో సంస్కృత భాషలో ఆధ్యాత్మికం ఆధ్యాత్మిక రంగానికి చెందిన శివపురాణం అనే పుస్తకాన్ని రచించడం సాధారణ విషయం కాదని, హరి కిషోర్ గౌడ్ కు మంచి భవిష్యత్తు ఉందని, తన సేవలను మరింత విస్తరింప చేసి భారతదేశానికి మంచి పేరు తీసుకురావాలని మేధావులు, విద్యావేత్తలు, పలువురు ప్రజాప్రతినిధులు ఆకాంక్షించారు. సంస్కృత బాషలో శివపురాణం పుస్తక రచయిత తెలంగాణ బిడ్డ, ఖమ్మం జిల్లా వాసి డాక్టర్ గండు హరి కిషోర్ గౌడ్ కు గద్దర్ స్ఫూర్తి అవార్డు పురస్కారం వరించింది. తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాదులో ప్రజా యుద్ధనౌక విప్లవ కవి గద్దర్ జయంతిని పురస్కరించుకొని గద్దర్



పురస్కారాల కార్యక్రమంలో డాక్టర్ జి. హరి కిషోర్ కు తెలుగు, సంస్కృత భాషలలో రచయితగా, జ్యోతిష్య, వాస్తు శాస్త్ర, హస్త సాముద్రిక, ఫేస్ రీడింగ్ రంగంలో ప్రతిభ కనపరుస్తున్నందుకు గాను జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు అందుకున్న డాక్టర్



గండు హరి కిషోర్ గౌడ్ కు గద్దర్ స్ఫూర్తి పురస్కారంను గద్దర్ కుమార్తె డాక్టర్.జీవి వెన్నెల గద్దర్. చైర్ పర్సన్ తెలంగాణ సాంస్కృతిక సారథి , డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి, మాజీ కేంద్ర మంత్రి, ఇండో కెనడియన్ యూత్ కౌన్సిల్ పుడమిసాహితీ వేదిక సంయుక్త ఆధ్వర్యంలో కళారత్న డాక్టర్ తిరుమల బాల్ రెడ్డి వ్యవస్థాపకులు పుడమి సాహితి వేదిక, రొయ్యూరి శేష సాయి వ్యవస్థాపకులు ఇండో కెనడియన్ యూత్ కౌన్సిల్ , ధారావత్ బాల సన్ నాయక్ నేషనల్ చీఫ్ డైరెక్టర్ యాంటీ కరప్షన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా, యామినేని ఉప్పల్ రావు వ్యవస్థాపకులు ఈస్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మిరియాల వెంకటరమణ అయ్య చైర్మన్ ఏపీ జానపద సంక్షేమ సంఘం, అద్దంకి రాజా ఫ్యాన్ ఇండియా వ్యవస్థాపకులు చేతుల మీదుగా గద్దర్ స్ఫూర్తి పురస్కార అవార్డుని అందుకున్నారు.

### డాక్టర్ గండు హరికిశోర్ గౌడ్ తనయ జీ షణ్ముఖ ప్రియకు గద్దర్ స్ఫూర్తి అవార్డు

డాక్టర్ గండు హరి కిషోర్ తనయ జి .షణ్ముఖప్రియ ఎక్స్పర్ట్ ఇన్ కోడింగ్, డీ కోడింగ్,వెబ్ డిజైనింగ్ వెబ్ డెవల ప్మెంట్ విభాగాలలో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పలుఅవార్డులు అందుకున్నారు. ప్రస్తుతం షణ్ముఖ ప్రియ ఖమ్మం నగరంలోని హార్వెస్ట్ జూనియర్ కాలేజీం2 విద్యనభ్యసిస్తున్నారు. ఈమెకు గద్దర్ నేషనల్ ఇన్సిరేషనల్ 2026 అవార్డును అందుకున్నారు.

# విద్యా ప్రమాణాలు మెరుగుపరచడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టుతున్నది

## రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

కుప్పం,జనవరి 30: విద్యా ప్రమాణాలు మెరుగుపరచడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టుతున్నదిరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కుప్పం నియోజకవర్గంలో మూడు రోజుల పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకరం చుట్టారు. అందులో భాగంగా శుక్రవారం గుడిపల్లిలో రూ. 3 కోట్లతో నిర్మించిన ఆగస్త్య విద్యాచల్ అకాడెమీని ప్రారంభించిన ముఖ్యమంత్రి. రూ.10 కోట్ల వ్యయంతో నిర్మించనున్న లెర్నర్స్ అకాడెమీ ఫెసిలిటీ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మించే ఒబెరాయ్ విజిటర్స్ సెంటర్ కు శంకుస్థాపన కార్యక్రమాలలో పాల్గొన్న ముఖ్యమంత్రివర్యులు గుడిపల్లి మండలంలోని ఆగస్త్య విద్యాచల్ అకాడెమీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అత్యాధునిక టీచర్ల శిక్షణా కేంద్రాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ంబనెత్తుఋుతుఎ ప్రారంభించారు. రూ.3 కోట్ల వ్యయంతో 11 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ శిక్షణా కేంద్రాన్ని నిర్మించారు. ఏడాదికి సుమారు 5 వేల మంది ఉపాధ్యాయులు, పాఠశాల నాయకులను శాస్త్రీయ, అనుభవాధారిత బోధనా విధానాల్లో తీర్చిదిద్దేలా ఈ కేంద్రాన్ని రూపకల్పన చేసినట్లు అకాడెమీ ప్రతినిధులు తెలిపారు. డైట్‌లకు అనుసంధానమైన తరగతి గదులు, బ్లాక్ రిసోర్స్ సెంటర్ల సహకారం, లైవ్ ఇంట్రాక్షన్ కోసం టూ--వే బ్రాడ్‌కాస్ట్ స్టూడియోలతో ఈ శిక్షణా కేంద్రాన్ని సన్నద్ధం చేశారు. శిక్షణా కేంద్రాన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి, అక్కడ అమలు చేస్తున్న శిక్షణా విధానాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ స్థాయిలో ఉపాధ్యాయ శిక్షణలో పేరు పొందిన ఆగస్త్య విద్యాచల్ అకాడెమీ వివిధ రాష్ట్రాల్లో ఉపాధ్యాయ సామర్థ్యాభివృద్ధికి సేవలందిస్తోంది. అకాడెమీ ప్రాంగణంలోనే లెర్నర్స్ అకామిడేషన్ ఫెసిలిటీ సెంటర్‌కు కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. రూ.10 కోట్ల వ్యయంతో

ఈ అకామిడేషన్ సెంటర్‌ను నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించారు. ప్రస్తుతం 240 మందికి వసతి సౌకర్యం కల్పిస్తున్న అకాడెమీలో, ఈ విస్తరణతో జాతీయ స్థాయి శిక్షణా కార్యక్రమాలకు మరింత అనుకూలంగా మారనుంది. అదేవిధంగా రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఒబెరాయ్ విజిటర్స్ సెంటర్‌కు కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. మల్టీమీడియా అనుభూతిని అందించేలా ఈ విజిటర్స్ సెంటర్‌ను రూపకల్పన చేస్తున్నారు. శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులతో మాట్లాడిన ముఖ్యమంత్రి, వివిధ లెర్నింగ్ కిట్లతో చేపడుతున్న శిక్షణా విధానాలను పరిశీలించారు. పిల్లలకు సులువుగా అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధించేందుకు శిక్షణ ఇస్తున్నామని ఉపాధ్యాయులు సీఎంకు వివరించారు. విద్యా ప్రమాణాలు మెరుగుపడాలంటే ఇలాంటి సంస్థల పాత్ర కీలకమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ డి ప్రసాదరావు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, విద్యాసంస్థల ట్రస్ట్ ప్రతినిధి రాంజీ రాఘవన్, సురేష్ టీఎస్, విద్యార్థులు, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.


# పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేయండి..!

## జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప, జనవరి 30: పారిశ్రామికంగా విస్తృతమైన వనరులు, ఉపాధి అవకాశాలున్న కడప జిల్లాలో.. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవకాశం కల్పించి పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాత్రి కడప కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు ఆయన పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకురావాలన్నారు. పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహకాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. ఆ దిశగా జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను, పెట్టుబడి దారులకు అవకాశాలు కల్పించాలన్నారు. జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి.. పరిశ్రమల ద్వారా విస్తృత ఉపాధి అవకాశాలను కల్పించేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో కృషి చేయాలన్నారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా మొత్తం 18 శాఖలకు సంబంధించి 10,158 దరఖాస్తులు అందగా, వాటిలో ఇప్పటి వరకు 10,033 దరఖాస్తులకు అనుమతి ఇవ్వడం జరిగిందని, 9,983 దరఖాస్తులు పరిశీలనలో, 50 పరిశీలనకు సిద్ధంగా ఉన్నాయని, 87 దరఖాస్తులను వివిధ కారణాల వల్ల తిరస్కరించడం జరిగిందన్నారు. 43 దరఖాస్తులు పలు కారణాల వల్ల పెండింగ్ లో ఉంచడం జరిగిందన్నారు. ప్రొద్దుటూరు ఐడిపి పరిధిలో గోల్డ్ ఆర్నమెంట్ ఇండస్ట్రీ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం జరిగింది. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ద్వారా 17 పరిశ్రమలకు రెన్యూవల్,




అనుమతులు ఇవ్వడం జరిగింది. అలాగే 13 పరిశ్రమల స్థాపనకు అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. లీగల్ మెట్రోలోజి ద్వారా 7 యూనిట్లను తనిఖీ చేయడం జరిగిందని, భూ గర్భజల శాఖ ద్వారా 3 పరిశ్రమలకు బోర్ వెల్స్ వేసేందుకు అనుకులతలను, ఫైర్ శాఖ ద్వారా ఒక ఇండస్ట్రీ, అర్బన్ డేవేలప్ మెంట్స్ ద్వారా ఒక పరిశ్రమను పరిశీలించి అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. పారిశ్రామిక అభివృద్ధి పాలసీ ప్రకారం జిల్లాలో మొత్తం రూ. 2,22,79,499 ల మేర నిధుల విడుదలకు అనుమతినివ్వడం జరిగిందన్నారు. ఇందులో ఐడిపి 2023-27 పాలసీ ప్రకారం ఎస్సి కేటగిరి పలు యూనిట్లకు రూ. 40,45,361 లు, జెనరల్ కేటగిరి కింద రూ. 43,60,823లు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఐడిపి 2024-29 పాలసీ ప్రకారం ఎస్సి కేటగిరి పలు యూనిట్లకు రూ. 1,24,37,812 ల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఐడిపి 2015-20 పాలసీ ప్రకారం జెనరల్ కేటగిరి కింద రూ. 5,62,806 లు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఐడిపి 2020-23 పాలసీ ప్రకారం ఓబీసీ కేటగిరి క్రింద రూ. 78,447 లు, ఎస్సి కేటగిరి క్రింద రూ. 7,94,250 ల మేర నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వనున్నట్లు తెలిపారు.కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగిడాలనుకున్న వారికి ఆర్థిక ప్రొత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లతో సమన్వయం చేయడం జరుగుతుందన్నారు. పరిశ్రమల ప్రమోషన్ కు సంబందించి ఇంకా ఏవైనా అప్లికేషన్లు పెండింగ్ లో ఉంటే.. వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపణపై అవగాహన పెంపొందించాలన్నారు. అంతకుముందు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జీఎం చాంద్ బాషా సంబందిత వివరాలను సమావేశంలో కలెక్టర్ కు వివరించగా.. ఆయా అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో ఏపీఐఐసీ జెడ్ఎం శ్రీనివాసమూర్తి, సిక్కి డిసి డి. జ్ఞాన ప్రకాష్, డిక్కీ డిసి శివ



శంకర్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ చిన్నారావు, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, అగ్నిమాపక డిడిఆర్ఎఫ్ అధికారులు, డిటిఓ అధికారులు, వాణిజ్య పన్నుల శాఖ, ఏపీఎస్ పిడీసీఎల్ శాఖల అధికారులు, ఏపీఐఐసీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కేడర్ విత్ లీడర్ కార్యక్రమం నిర్వహించిన రాజోలు టిడిపి ఇన్చార్జ్ గొల్లపల్లి అమూల్య

## నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం పెన్షన్లు, ఇంటిలోన్లు తదితర సమస్యల మీద అర్జీలు స్వీకరణ

డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, జనవరి 30 : “కార్యకర్తే అధినేత” అనే నినాదంతో నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికై పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు ప్రతి శు క్రవారం నిర్వహించే క్యాడర్ విత్ లీడర్ కార్యక్రమం రాజోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గొల్లపల్లి అమూల్య




తాటిపాకలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా



నియోజకవర్గంలోని నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమైన అమూల్య వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజలు, పార్టీ కార్యకర్తల నుండి అర్జీలు స్వీకరించారు. ఫ్ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సహాయం కోరే నిమిత్తం ప్రజల నుండి పెన్షన్లు, ఇంటిలోన్లు తదితర సమస్యల మీద అర్జీలు రావడం జరిగింది. వాటి తక్షణ పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యే మరియు ముఖ్యమంత్రివర్యులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని ప్రజలకు పార్టీ శ్రేణులకు హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణం మరియు రథోత్సవం చాలా వైభవంగా జరిగాయని, స్వామి వారి ఆశీస్సులు రాజోలు నియోజకవర్గం ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. స్వామివారి కళ్యాణం ఎంతో వైభవంగా జరగడానికి సహకరించిన జిల్లా నుండి గ్రామస్థాయి అధికార యంత్రాంగాన్ని, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులను, సోషల్ మీడియా వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ భూపతిరాజు సాయిబాబా రాజు, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ముదునూరి చినబాబు రాజు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు లంకే శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అడబాల సాయిబాబా, సర్పంచ్ యెనుముల నాగు,




కసుకుర్తిత్రినాథ స్వామి, పిల్లి శ్రీరామ్మూర్తి, కటికిరెడ్డి సత్యనారాయణ, చిట్టూరి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

జనరల్ న్యూస్

శనివారం - 31 - జనవరి - 2026

## శ్రీ షిరిడి సాయి విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా వందేమాతరం వారోత్సవాలు




శ్రీ సత్య సాయి జిల్లా /రామగిరి,జనవరి 30: శ్రీ షిరిడి సాయి విద్యానికేతన్ లో వందేమాతరం వారోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. వారోత్సవాలను పురస్కరించుకొని పాఠశాల విద్యార్థిని విద్యార్థులను ఆంగ్ల అక్షరాలలో వందేమాతరం ఆకారంలో కూర్చోబెట్టి, వందేమాతరం గీతం యొక్క ప్రాముఖ్యత, బంకించంద్ర చటర్జీ భారత స్వాతంత్ర ఉద్యమంలో ప్రజలలో బ్రిటిష్ వాళ్లపైన పోరాటం చేయడానికి మీ జీవితాన్ని రచించి పత్రికల ద్వారా చైతన్యం తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పిల్లలు , పాఠశాల టీచర్స్ మూకుమ్మడిగా వందేమాతర గీతం ఆలపించి దేశభక్తిని చాటుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొనడం జరిగింది.

## ఉపాధి మార్గం చూపించండి





కడప జిల్లా/జమ్మలమడుగు జనవరి 30 : 2018- 19 లో ఎస్సి కార్పొరేషన్ ద్వారా వాహనాలు తీసుకున్న లబ్ధిదారులు ఎస్సి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. జి. రాజ్యలక్ష్మీ ని కలిసి ఉపాధి మార్గం చూపించాలని శుక్రవారం ఉదయం కోరారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ 2018-19 గత టిడిపి ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్ నందు ఎన్.ఎస్.ఎఫ్.డి సి లో ఇన్నోవా క్రిష్ట కార్లు మాకు మంజూరు అయ్యాయి అన్నారు. 2019 లో ప్రభుత్వం మారడం మమ్మల్ని అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఎస్సీ కార్పొరేషన్ నందు లబ్ధిదారులైన మమ్ములను టిడిపి కి అనుకూలమైన లబ్ధిదారులుగా గుర్తించి మాకు ప్రభుత్వ కార్యాలయాలు,ఇతర ప్రభుత్వ అనుసంధారేతర ప్రైవేట్ కంపెనీ లలో నెలసరి బాడిగల కు ఏర్పాటు చేకూర్చకపోవడంతో చాలా ఇబ్బందులు పడ్డామన్నారు. ఇప్పటికి కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. బహిరంగ టాక్సీ స్టాండ్ లలో రోజువారి బాడిగలు లేకపోవడంతో మా జీవనోపాధికి చాలా దుర్భర పరిస్థితిలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. సంవత్సరానికి 1 సారి ఇన్సూరెన్స్ 40 వేలు, 3 నెలలకు ఒకసారి రోడ్డు టాక్స్ సుమారు 6 వేలు,1 నెలకు కారు కంతు 22 వేలు, ఇతర కారు ఫిట్నెస్ 10 వేలు మెయింటినెన్స్ లతో తీవ్ర ఆర్థిక భారమయ్యాయన్నారు. 2024 తర్వాత ఏర్పడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏపీఎస్ ఆర్టీసీలో స్త్రీ శక్తి పథకం తో మహిళలకు ఉచిత ప్రయాణంతో అరకొరగా ఉన్న రోజువారి బాడిగలు సైతం మాకు లేకపోవడం వలన మా కుటుంబ జీవనోపాధి మనుగడ కోసం గతంలో తమ టిడిపి ప్రభుత్వం మంజూరు చేసిన మా వాహనాలు షికార్లురి పూర్తిగా ఇంటి కే పరిమితం కావడంతో మా బ్రతుకులు కష్ట కాలంలో ఉన్నాయన్నారు. మా కుటుంబ పోషణలు తీవ్ర భారంగా మారడం వలన దయచేసి మా కుటుంబాల పరిస్థితులు మెరుగుపడేందుకు ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ కార్యాలయాలు, ఏదైనా గుర్తింపు పొందిన సంస్థల కంపెనీలలో నెలసరి బాడిగల కు ఏర్పాటుచేసి మా జీవితాలకు వెలుగులు నింపే దారి చూపాలని కోరారు. కార్యక్రమంలో కన్నెలూరు మల్లికార్జున, సాంబాబు, ఓబులేసు లు కలరు. ఉపాధి మార్గం చూపించాలని వినతిపత్రం అందజేస్తున్న అర్జీదారులు.

## 2026- 27వ సం.రానికి అక్రిడిటేషన్ల జారీకి కమిటీ ఆమోదం

వైయస్సార్ కడప,జనవరి 30: జిల్లాలోని అర్హులైన 569 మంది జర్నలిస్టులకు తొలి విడతలో



అక్రిడిటేషన్లు మంజూరు చేస్తూ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ఆమోదం తెలిపిందనీ డిఎంఎసి చైర్మన్, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ డీఎంఎసి చైర్మన్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అర్హులైన జర్నలిస్టులందరికీ నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్లు మంజూరు చేయడం జరిగిందని,మొదటి సమావేశంలో 569కి కమిటీ ఆమోదం తెలిపిందనన్నారు. ఇంకనూ అర్హత ఉన్న పాత్రికేయులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారికి మరియు వివిధ కారణాలతో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి తదుపరి సమావేశం లో అక్రిడిటేషన్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశం లో డీఆర్వో విశ్వేశ్వర నాయుడు, పద్మజ, డివిజనల్ పీఆర్వో సునీల్ సాగర్,ఆర్టీసీ ఆర్ఎం గోపాల్ రెడ్డి , డీఎంహెచ్ నాగరాజు, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ రంగ రాజు, పిడి హౌసింగ్



రాజారత్నం, రైల్వే పీఆర్వో జనార్ధన్,బ్యూరో చీఫ్ విశాలాంధ్ర పి.రామసుబ్బా రెడ్డి,బ్యూరో చీఫ్ ఆంధ్ర జ్యోతి ఈ.ఆంజనేయులు, స్టాఫ్ రిపోర్టర్ ప్రజాశక్తి నూర్ బాషా,స్టాఫ్ రిపోర్టర్ ఈ టివి జి.మురళి మోహన్ గౌడ్, స్టాఫ్ రిపోర్టర్ హెచ్ యంటివి వి.యం.చంద్ర మోహన్ రాజు,రిపోర్టర్,వార్త ఆర్.మనోహర్,రిపోర్టర్ ఆంధ్రప్రభ ఐ.సి.సుబ్బారెడ్డి, ఎడిటర్ రాయలసీమ సమయం ఏ.సందీప్ కుమార్ రెడ్డి,ఎడిటర్ కొత్త తరంగం కె.రమేష్,స్టాఫ్ రిపోర్టర్ మహా న్యూస్ యు శ్రీకాంత్, కరస్పాండెంట్ ప్రసార్ భారతి బి.శ్రీనాథ్ రెడ్డి, ఫోటోగ్రాఫర్, ఆంధ్ర జ్యోతి టి.రత్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

### ప్రకృతి వైపరీత్యాల వల్ల సమస్యలు తలెత్తకుండా

## ముందస్తు చర్యలు చేపట్టాలి

### జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్



నంద్యాల, జనవరి 30: ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా తగు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళిక - నివారణ ముందస్తు జాగ్రత్త చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ....జిల్లాలో విపత్తు వైపరీత్యాలు సంభవించినప్పుడు కలిగే నష్టాలను నివారించడానికి జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళిక ఏర్పాటుకు సంబంధిత శాఖలు నివేదికలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలు, వరదలు తదితర విపత్తుల నుండి సంరక్షించుకునేందుకు తీసుకోవాల్సిన అంశాలపై యాక్షన్ టేకెన్ రిపోర్ట్ అందజేయాలన్నారు. జిల్లాలోఆటోమేటెడ్ వాతావరణ కేంద్రాలపై ఎప్పటికపుడు తనిఖీ చేసి అవి పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సిపిఓ ను ఆదేశించారు. హార్టికల్చర్ కు సంబంధించి బండ్ ప్లాంటేషన్ పై రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. మత్స్య శాఖకు సంబంధించి ఎంఐ ట్యాంకుల్లో ఫిషింగ్ చేస్తున్నారని సదరు ఎంఐ ట్యాంకులను బలోపేతం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పశువులకు నిర్మిస్తున్న నీటి తొట్లను నాణ్యతతో నిర్మించాలని అందులో నిత్యం పశువులకు నీరు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. విపత్తుల వల్ల విద్యుత్ కు సంబంధించి హెవీ వోల్టేజ్ వచ్చినప్పుడు తక్షణ చర్యలు తీసుకునేటట్లు చూడాలన్నారు. ఆర్వబ్ల్యూఎస్ కు సంబంధించి నీటి సమస్య తలెత్తకుండా సరైనా సమయంలో చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయిలో త్రాగు నీటి ఇబ్బంది లేకుండా ఆర్డీఓలు చర్యలు చర్యలు తీసుకుని ట్యాంకులు ఎప్పటికపుడు పూర్తి స్థాయిలో నింపుతూ క్లీన్ చేయాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పలు అంశాల గురించి జాయింట్ కలెక్టర్ కులం కూషంగా వివరిస్తూ దిశా నిర్దేశం చేశారు.

## నంద్యాల జిల్లా బీఆర్సీ ల నిజమైన విజయగాథ

### రైతుల వద్దకే జీవ వనరుల ఉత్పత్తులు

### ప్రకృతి వ్యవసాయం రైతులకు మరింత చేరువ

నంద్యాల జిల్లాలో కొన్ని సంవత్సరాల క్రితం ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన జీవ వనరులు రైతులకు లభించడం ఎంతో కష్టసాధ్యంగా ఉండేది. గ్రామాల మధ్య తిరుగుతూ, అరకొర నాణ్యతతో, అధిక ధరలకు ఇన్‌పుట్స్ కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఉండేది. "మా గ్రామంలోనే నాణ్యమైన ఇన్‌పుట్స్ అందుబాటులో ఉంటే ఎంత బాగుంటుందో" అని రైతులు ఆశపడిన రోజులు ఇప్పుడు గతమయ్యాయి. ఈ నేపథ్యంలో గ్రామ స్థాయిలోనే జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ ఆధ్వర్యంలో బయో రిసోర్స్ సెంటర్లు (బీఆర్సీ లు ) ఏర్పాటవడం రైతుల జీవితాల్లో సానుకూల మార్పుకు నాంది పలికింది. వ్యవసాయ రంగంలో పెట్టుబడులను తగ్గించడం, రైతుల ఆదాయాన్ని పెంచడం, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం, వాతావరణానికి అనుకూలమైన వ్యవసాయ విధానాలను ప్రోత్సహించడం లక్ష్యంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయాన్ని నంద్యాల జిల్లాలో విస్తరింపజేయడంలో ఈ బీఆర్సీ లు కీలక పాత్ర పోషిస్తున్నాయి. జిల్లా మరియు డివిజన్ స్థాయిల్లో శిక్షణ పొందిన బీఆర్సీ యజమానులు నూతన విధానాలను అవలంబిస్తూ ప్రకృతి వ్యవసాయ విస్తరణకు విశేషంగా తోడ్పడుతున్నారు. రైతుల పొలాల వద్దకే నేరుగా వెళ్లి, వారికి అవసరమైన జీవ ఉత్ప్రేరకాలు, వివిధ రకాల తెగుళ్ల నివారణకు ఉపయోగించే కషాయాలను అక్కడికక్కడే తయారు చేయడం లేదా దీ=జల నుండి నేరుగా పొలాలకు చేర్చడం ద్వారా రైతులకు సులభంగా అందుబాటులోకి తీసుకొస్తున్నారు. లింగాకర్షక బుట్టలు, పసుపు మరియు తెలుపు పల్లాలు వంటి అవసరమైన సాధనాలను కూడా పొలాల్లో ఏర్పాటు చేయడంలో ముందుంటున్నారు. జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ ద్వారా శిక్షణ పొందిన బీఆర్సీ యజమానులచే డోన్‌లోని గిడ్డాంజనేయ బీఆర్సీ, ఆత్మకూరులోని



సుభాష్ పాలేకర్ బీఆర్సీ, కోవెలకుంట్లలోని సదానంద బీఆర్సీ, ఆళ్లగడ్డ డివిజన్ జిలెల్ల గ్రామంలోని మణికంఠ బీఆర్సీ, నందికొట్కూరు డివిజన్‌లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర గో-ఆధారిత బీఆర్సీ, నంద్యాల డివిజన్‌లోని అయ్యప్ప బీఆర్సీ లు స్థాపించబడి, వివిధ రకాల జీవ వనరులను తయారు చేస్తూ జిల్లా వ్యాప్తంగా వందల గ్రామాల్లో వేలాది మంది రైతులకు సమగ్ర సేవలు అందిస్తున్నాయి. జిల్లాలో ప్రతి మండలంలో బీఆర్సీ లు స్థాపించబడిన తర్వాత నాణ్యమైన జీవామృతం, ఘన జీవామృతం, బీజామృతం, నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం, అగ్నాస్త్రం వంటి ప్రకృతి వ్యవసాయ కషాయాలు రైతులకు సరసమైన ధరలకు అందుబాటులోకి వచ్చాయి. ఈ కేంద్రాలు గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయానికి నూతన ఊపిరి పోస్తూ, వేలాది మంది రైతులు లబ్ధి పొందేలా చేస్తున్నాయి. ఈ మార్పును ప్రత్యక్షంగా పరిశీలించినవారిలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ముఖ్యులు. ఇటీవల జిలెల్ల గ్రామంలో కర్రెద్దుల బాల మద్దిలేటి మణికంఠ బీఆర్సీ కలెక్టర్ సందర్శించి, ఇన్‌పుట్స్ తయారీ విధానం, నిల్వ విధానం, గ్రామ రైతుల స్పందనను తెలుసుకొని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళా సంఘాలు, స్థానిక నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కలెక్టర్ రైతులతో నేరుగా మాట్లాడి ప్రకృతి వ్యవసాయ ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "గ్రామాల్లోనే ఇలాంటి బీఆర్సీ లు ఉండటం వల్ల రైతుల ఖర్చులు గణనీయంగా తగ్గుతున్నాయి. రైతు పొలం పచ్చగా ఉండాలంటే నమ్మకమైన, నాణ్యమైన ఇన్‌పుట్స్ సరైన ధరకు అందుబాటులో ఉండాలి. నంద్యాల జిల్లాలోని ఈ బీఆర్సీ లు నిజంగా 'గ్రీన్ ఇంజిన్ల'లా పనిచేస్తూ ఎన్ఎంఎన్ఎఫ్ లక్ష్యాలను సమర్థవంతంగా నెరవేర్చుతున్నాయి" అని ప్రశంసించారు. ఎక్కడికెళ్లినా రైతుల స్పందన ఒక్కటే- "మా గ్రామానికి బీఆర్సీ లు వచ్చిన తర్వాత ప్రకృతి వ్యవసాయం మాకు మరింత దగ్గరైంది. బీఆర్సి యజమానులు నేరుగా మా పొలాల వద్దకే వచ్చి కషాయాలు అందిస్తున్నారు" అని తెలిపారు. ప్రస్తుతం ఈ బీఆర్సీ లు కేవలం జీవ వనరుల కేంద్రాలుగా మాత్రమే కాకుండా, ఎస్హెచ్జి మహిళలకు ఉపాధి కల్పించడం, ఆన్‌లైన్ విక్రయాలు, కోల్డ్ ప్రెసింగ్ యూనిట్లు, రైస్ మిల్లులు, డివిజన్ స్థాయి ప్రచార కార్యక్రమాలు వంటి విస్తృత ప్రణాళికలతో రైతు సేవలో కొత్త అధ్యాయాన్ని రాస్తున్నాయి. అంతేకాకుండా, ప్రకృతి వ్యవసాయంతో పండించిన ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేసి రాష్ట్రవ్యాప్తంగా గిట్టుబాటు ధరలకు విక్రయించడం ద్వారా చిన్న రైతుకు కూడా స్థిరమైన ఆదాయం కలిగించే మార్కెట్‌ను సృష్టిస్తున్నాయి. భవిష్యత్తులో డి-మార్ట్ తరహాలో రైతులకు అవసరమైన ప్రతిదీ ఒకేచోట అందించే ప్రకృతి వ్యవసాయ సూపర్ మార్కెట్లు ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో అనేక బీఆర్సీ యజమానులు ముందుకు సాగుతున్నారు. ఒకప్పుడు ఇన్‌పుట్స్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన రైతులు, నేడు "మన గ్రామంలోనే నాణ్యమైన ఇన్‌పుట్స్ సరైన ధరకు అందుబాటులో ఉన్నాయి" అని సంతృప్తిగా చెబుతున్నారు.

## ప్రభుత్వ పథకాలపై ప్రజా అభిప్రాయాన్ని మెరుగుపర్చాలి

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

నంద్యాల, జనవరి 30 :- ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సేవల పట్ల ప్రజల అభిప్రాయాన్ని మరింత మెరుగుపర్చేలా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కార కార్యక్రమం అనంతరం, పబ్లిక్ పర్సెప్షన్ అంశంపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సేవల పట్ల ప్రజాభిప్రాయాన్ని ఐవిఆర్ఎస్, క్యూఆర్ కోడ్, వాట్సాప్ గవర్నర్స్ వంటి వివిధ మాధ్యమాల ద్వారా సేకరిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 38 శాఖల ద్వారా అందిస్తున్న సేవలపై ప్రజాభిప్రాయం సేకరణ జరుగుతుండగా, అందిన అభిప్రాయాల ఆధారంగా సంబంధిత అధికారులకు ర్యాంకింగ్ కూడా ఇస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా ఓపిటిఎస్ (ప్రూఫ్) ద్వారా అధికారుల పనితీరును నిరంతరం ట్రాకింగ్ చేయడం జరుగుతుందని, ఇందులో హాజరు శాతం, ఈ-ఆఫీస్ ఫైల్ నిర్వహణ, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్, ఐజిఓటి కోర్సుల పూర్తి తదితర అంశాల ఆధారంగా జిల్లా అధికారుల పురోగతిని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ప్రతి అధికారి తమ శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలు, సేవల ప్రస్తుత స్థితిని సమీక్షించి, వాటి పనితీరు శాతాన్ని పెంచేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో అన్న క్యాంటీన్లు, సంక్షేమ వసతి గృహాలు, రవాణా శాఖ, వైద్య ఆరోగ్య శాఖల ద్వారా అందిస్తున్న కొన్ని సేవల్లో తక్కువ శాతం నమోదు కావడం గమనించామని, దీనిపై తక్షణమే దృష్టి సారించి మెరుగుదల చర్యలు చేపట్టాలని సూచించారు. అంతకుముందు పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్‌కు సంబంధించి రియల్ టైమ్ గవర్నర్స్ వెబ్‌సైట్‌ను జిల్లా కలెక్టర్ ఓపెన్ చేసి, జిల్లాలో అమలవుతున్న వివిధ సంక్షేమ పథకాల పనితీరు శాతాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సవివరంగా వివరించారు. ఈపిటిఎస్ (ఎలక్ట్రానిక్ పనితీరు మరియు ట్రాకింగ్ సిస్టం)కు సంబంధించిన అంశాల్లో మరింత పురోగతి సాధించాలని, సంబంధిత డాక్యుమెంట్లను కూడా నిర్దేశిత గడువులోగా అప్లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఆంధ్రఅక్షర కార్యక్రమం ద్వారా మహిళలను విద్యావంతులను చేసే దిశగా మరింత వేగం పెంచాలని సూచించారు. వాట్సాప్ గవర్నర్స్ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలపై విస్తృత అవగాహన కల్పించి, ప్రజలు ఆ సేవలను సమర్థవంతంగా సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

### ఉద్యోగుల నుంచి 94 దరఖాస్తులు స్వీకరణ

నంద్యాల,జనవరి 30 :- ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల ద్వారా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్‌లో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సమావేశం నిర్వహించి, వివిధ శాఖలకు చెందిన ఉద్యోగుల నుంచి మొత్తం 94 దరఖాస్తులు స్వీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్, అలాగే అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొని ఉద్యోగుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని శాఖల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు తమ సమస్యలపై దరఖాస్తులు సమర్పించారని, వాటన్నింటినీ సమగ్రంగా పరిశీలించి సంబంధిత శాఖలకు పంపించి పరిష్కార చర్యలు చేపడతామని తెలిపారు. జిల్లాస్థాయిలో పరిష్కరించవలసిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, రాష్ట్రస్థాయిలో పరిష్కరించాల్సిన అంశాలను సంబంధిత శాఖలకు నివేదిస్తామని పేర్కొన్నారు. రెవెన్యూ, వైద్య-ఆరోగ్య, విద్యా శాఖల నుంచి అత్యధికంగా సమస్యలు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఉద్యోగులకు సంబంధించిన వార్షిక ఇంక్రిమెంట్లు, స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్లు, మహిళా ఉద్యోగుల సమస్యలు తదితర అంశాలకు సంబంధించి మొత్తం 94 అర్జీలు స్వీకరించినట్లు వివరించారు.

### ఉద్యోగుల సమస్యల పరిష్కార కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులు

ప్యాపిలి మండలం, సీతమ్మతాండ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న పి. వెంకటేశ్వర్లు తనకు పొజిషన్ ఐడి క్రియేట్ చేయకపోవడం వల్ల ఇప్పటివరకు వేతనం అందలేదని జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు. దీనిపై తక్షణమే స్పందించిన జిల్లా కలెక్టర్, తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఖజానా అధికారి మరియు ఐటిడిఎ పిఓలను ఆదేశించారు. నంద్యాల వైద్య కళాశాలలో జిల్లా సెలెక్షన్ కమిటీ ద్వారా ఎంపికై పది నెలలుగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ ఇప్పటివరకు వేతనాలు చెల్లించలేదని, తమ పేర్లను అప్కాస్‌లో నమోదు చేసి వేతనాలు మంజూరు చేయించేలా చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. ప్యాపిలి మండలం, పోతుదొడ్డి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కె. చక్రేనాయక్ గతంలో అనంతపురం జిల్లాలో జరిగిన ప్రభోద ఆశ్రమ ఘర్షణ కేసులో అరెస్టై సస్పెన్షన్‌కు గురయ్యానని, ఆ కాలాన్ని అర్ధవేతన సెలవుగా పరిగణించి నిలుపుదల చేసిన ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు.

## డ్వాక్రా మహిళల ఆర్థిక అభివృద్ధికి తృప్తి క్యాంటీన్ ఏర్పాటు

### తృప్తి క్యాంటీన్ దినదినాభివృద్ధి చెందాలి

నంద్యాల,జనవరి 30 :- డ్వాక్రా మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తృప్తి క్యాంటీన్లను ఏర్పాటు చేస్తోందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ఎన్.ఎం.డి. ఫరూక్ తెలిపారు. శుక్రవారం నంద్యాల కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తృప్తి క్యాంటీన్‌ను రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు డ్వాక్రా మహిళలకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో మెప్మా ద్వారా తృప్తి క్యాంటీన్ ప్రారంభించామని తెలిపారు. ఈ క్యాంటీన్‌ను హైవే రోడ్డుకు సమీపంలోని అనుకూల ప్రాంతంలో ఏర్పాటు చేశామని, ఇది 24 గంటల పాటు పనిచేస్తుందని పేర్కొన్నారు. రాత్రి సమయంలో ఈ ప్రాంతంలో బస్సుల రాకపోకలు ఎక్కువగా ఉండటంతో క్యాంటీన్‌కు మంచి ఆదరణ లభిస్తుందన్నారు. రోజుకు రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు ఆదాయం వచ్చేలా రుచికరమైన టిఫిన్లు, భోజనాలను తయారు చేసి విక్రయించాలని డ్వాక్రా మహిళలకు మంత్రి సూచించారు. మహిళల అభివృద్ధికి అనుకూలమైన స్థలాన్ని కేటాయించిన జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లకు మంత్రి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. గత వారం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోనే అరకు కాఫీ షాప్‌ను కూడా ప్రారంభించామని గుర్తు చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని డ్వాక్రా మహిళలు ఆర్థికంగా ఎదగాలని, రాబోయే రోజుల్లో తృప్తి క్యాంటీన్ దినదినాభివృద్ధి చెందాలని మంత్రి ఆకాంక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆలోచన మేరకు రూరల్, అర్బన్ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘ సభ్యుల జీవన ప్రమాణాలు పెంచి వారిని లక్షాధికారులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

ఇందులో భాగంగానే కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో తృప్తి క్యాంటీన్‌ను ప్రారంభించామని చెప్పారు. నంద్యాల పట్టణంలోని రూరల్ మరియు అర్బన్ ఎస్‌హెచ్‌జి గ్రూపులకు లైవ్లీహుడ్ కార్యకలాపాలను ప్రోత్సహించడంలో భాగంగా గత వారం అరకు కాఫీ షాప్‌ను ప్రారంభించామని, అది విజయవంతంగా కొనసాగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు.

తృప్తి క్యాంటీన్‌ను ఎస్‌హెచ్‌జి మహిళలు సమర్థవంతంగా నిర్వహించి మంచి లాభాలు సాధించాలని ఆకాంక్షించారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి జిల్లాలో పూర్తి స్థాయి సహకారం అందిస్తున్నామని, ఇందులో హార్టికల్చర్ శాఖ ద్వారా 35 శాతం సబ్సిడీతో పాటు మిగిలిన మొత్తానికి బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మిల్లెట్స్ ప్రాసెసింగ్‌కు విస్తృత అవకాశాలు ఉన్నాయని, స్వయం సహాయక సంఘ సభ్యులు ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు.

## ప్రభుత్వ భూముల రక్షణకు కట్టుబడి ఉన్నాం

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

పలాస, జనవరి 30: ప్రభుత్వ భూములను కాపాడటమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్పష్టం చేశారు. శుక్రవారం పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషతో కలిసి ఆయన పలాస, మందస మండలాల్లోని పలు ప్రాంతాల్లో పర్యటించి, భూ ఆక్రమణలు, అక్రమ తవ్వకాలపై క్షేత్రస్థాయి విచారణ చేపట్టారు. ప్రభుత్వ ఆస్తుల రక్షణలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే వారిని బాధ్యులను చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడమే తమ ప్రాధాన్యతని కలెక్టర్ పేర్కొన్నారు. పర్యటనలో భాగంగా సూది కొండ, జగన్నాథ సాగరం, కోసంగిపురం ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్, అక్రమ లేఅవుట్లు, చెరువు గర్భం ఆక్రమణలపై తీవ్రంగా స్పందించారు. జగన్నాథ సాగరం చెరువు గట్టును పునరుద్ధరించేందుకు వంశధార ఇరిగేషన్ అధికారులకు తక్షణమే ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. ఆక్రమణకు గురైన 350 మీటర్ల చెరువు గట్టును తక్షణమే సరిచేయాలని, పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అలాగే, డి-పట్టా భూముల్లో అనధికారికంగా ఉన్న వ్యక్తులకు తక్షణమే నోటీసులు జారీ చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన పలాస మండల సర్వేయర్‌పై కలెక్టర్ తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ, తక్షణ చర్యలకు ఆదేశించారు.

### అభివృద్ధే లక్ష్యం -- అక్రమాలకు తావులేదు: ఎమ్మెల్యే గౌతు శిరీష

పలాస నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఎమ్మెల్యే గౌతు శిరీష తెలిపారు. నియోజకవర్గంలో ఎక్కడైనా భూ ఆక్రమణలు జరిగినా, నిబంధనలకు విరుద్ధంగా కంకర తవ్వకాలు చేపట్టినా సహించేది లేదని ఆమె తేల్చి చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధికి విఘాతం కలిగించే శక్తులపై కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్‌ను కోరారు. అదే సమయంలో, నిబంధనల ప్రకారం మట్టి, కంకర తవ్వకాలు జరుపుకునే వారికి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ భూముల రక్షణలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, పలాస ఆర్డీఓ జి. వెంకటేష్, ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పి. విఠల్ రావు పాల్గొనారు.



## లొంగిపోయిన నలుగురు మావోయిస్టులు



సుక్మా : తమ ఆయుధాలతో సహా నలుగురు మావోయిస్టులు లొంగిపోయినట్లు సీనియర్ పోలీస్ అధికారి ఒకరు శుక్రవారం తెలిపారు. వారిలో ఇద్దరు మహిళలు ఉన్నారని, ఒకొక్కరిపై మొత్తంగా రూ.8లక్షల రివార్డు ఉందని అన్నారు. వారు మావోయిస్టుల దక్షిణ బస్తర్ డివిజన్ కిస్తారం ఏరియా కమిటీకి చెందిన వారని అన్నారు. లొంగిపోయిన వారిలో ఏరియా కమిటీ సభ్యురాలు సోధి జొగాపై రూ.5లక్షల రివార్డు ఉందని, మిగిలిన వారు దాదర్‌గంగా అలియాస్ మడ్కమ్ గంగా, సోధి రాజె, మాద్వి బుధారిలపై లక్షరూపాయల చొప్పున రివార్డు ఉందని ఆ అధికారి తెలిపారు. సింగిల్ లోడింగ్ రైఫిల్ (ఇన్సాస్ రైఫిల్), 303 రైఫిల్, 315 రైఫిల్‌లతో పాటు మందుగుండు సామాగ్రిని పోలీసులకు అప్పగించారని సుక్మా జిల్లా పోలీస్ అధికారి అల్లూరి సీతారామ రాజు వెల్లడించారు. ఈ నలుగురితో కలిపి ఈ ఏడాదిలో లొంగిపోయిన మొత్తం మావోయిస్టుల సంఖ్య 200కి చేరింది. జనవరి 15న బీజాపూర్ జిల్లాలో సుమారు 52మంది మావోయిస్టులు లొంగిపోయిన సంగతి తెలిసిందే.

## రాబోయే ఎన్నికల్లో ఎన్‌డిఎకు తమిళనాడు మధ్యే పోటీ



చెన్నై : రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డిఎ వర్సెస్ తమిళనాడుల మధ్యే పోటీ ఉంటుందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ అన్నారు. ఈ ఎన్నికల్లో ఎఐఎడిఎంకె-బిజెపి కూటమిని ఓడించాలని ఆయన ఓటర్లకు పిలుపునిచ్చారు. తాజాగా జరిగిన ఎన్‌డిటివి మీడియా సమ్మిట్‌లో స్టాలిన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ద్రవిడ నమూనాగా ప్రశంసించారు. బిజెపి, ఎఐఎడిఎంకెలు అవినీతి పార్టీలుగా ఆయన అభివర్ణించారు. 'ఎన్‌డిఎ ఒక ద్రోహ కూటమి. ఈ ఎన్నికలు ఎన్‌డిఎకు తమిళనాడుల మధ్యే పోటీ ఉంటుందని నేనెప్పుడూ చెబుతూనే ఉన్నాను. బిజెపితో ఉన్న ప్రతిఒక్కరూ అవినీతిపరులే. ఎఐఎడిఎంకె కూడా. సుప్రీంకోర్టు కూడా ఎఐఎడిఎంకెని శిక్షించింది. ఇప్పుడు మీరు వాటన్నింటినీ వాషింగ్ మెషిన్‌లో కడిగివేశారా? డిఎంకె ప్రభుత్వ హయాంలో 4 వేల దేవాలయ్యాయి పవిత్రమయ్యాయి. అయితే ఎన్ఇపిని అంగీకరించకపోవడం వల్ల పెండింగ్‌లో ఉన్న నిధులు మాకు విడుదల చేయడం లేదు. పెండింగ్ నిధులు మాకు ఎప్పుడు అందుతాయి? కోయంబత్తూర్, మధురై మెట్రో ప్రాజెక్టులకు ఎప్పుడు ఆమోదం లభిస్తుంది అని స్టాలిన్ బిజెపిని ఈసందర్భంగా ప్రశ్నించారు.

## మహాత్మా గాంధీకి నివాళులర్పించిన ప్రధాని, రాష్ట్రపతి



న్యూఢిల్లీ : మహాత్మాగాంధీ 78వ వర్ధంతి. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ రాజ్‌ఘాట్ (మహాత్ముని సమాధి)కి చేరుకుని నివాళులర్పించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా ఈ సందర్భంగా మహాత్మునికి నివాళులర్పించారు. అలాగే కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌లు మహాత్మునికి నివాళులర్పించారు. కాగా, 'జాతిపితకు నా శతకోటి వందనాలు. బాపు ఎల్లప్పుడూ స్వదేశీకి బలమైన ప్రాధాన్యతనిచ్చారు. ఇది అభివృద్ధి చెందిన, స్వావలంబన భారతదేశం కోసం మన సంకల్పానికి ప్రాథమిక స్తంభం కూడా. ఆయన వ్యక్తిత్వం, పనులు దేశ ప్రజలను విధి మార్గంలో నడవడానికి ఎప్పటికీ ప్రేరేపిస్తూనే ఉంటాయి. మానవాళి రక్షణ కోసం బాపు ఎల్లప్పుడూ అహింసా మార్గాన్నే అనుసరించాలని చెప్పారు. ఆయుధాలు లేకుండానే ప్రపంచాన్ని మార్చగల శక్తి అందులో ఉంది. అహింస అనేది అంతిమ కర్తవ్యం. అహింస అనేది అంతిమ తపస్సు. అహింస అనేది అంతిమ సత్యం. అది ధర్మాన్ని ముందుకు తీసుకెళుతుంది' అని మోడీ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.

## విశాఖ చరిత్రలో ఇవాళ బ్లాక్‌డే





విశాఖపట్నం: కూటమి ప్రభుత్వం చట్ట విరుద్ధంగా, రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తోందని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అన్నారు. విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో ఇవాళ జరిగిన రసాభాసపై శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. "కౌన్సిల్‌లో వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లపై దాడి చేసి గాయపరిచారు. మహిళా కార్పొరేటర్లని కూడా చూడలేదు. డిప్యూటీ మేయర్‌పై పాశవికంగా దాడి చేశారు. అవినీతికి, దోపిడీకి వ్యతిరేకంగా శాంతి యుత నిరసన చేపడితే దాడి చేయడం ఏంటి?.. కూటమి ప్రభుత్వంలో సిగ్గూ, శరం లేకుండా భూముల్ని దోచేస్తున్నారు. రూ.5 వేల కోట్ల విలువ చేసే భూముల్ని గీతంకు కట్టబెట్టారు. గీతంకు భూములు అప్పగించిన ఈ రోజు బ్లాక్‌డే. ఈ కేటాయింపులపై చట్టపరంగా పోరాటం చేస్తాం" అని బొత్స స్పష్టం చేశారు. అంతకు ముందు.. గీతం యూనివర్సిటీ వివాదాస్పద భూములపై వైఎస్సార్‌సీపీ నిరసన వ్యక్తం చేసింది. జీవీఎంసీ ధర్నా చౌక్ దగ్గర శాంతియుత నిరసన దీక్ష చేపట్టింది. వైఎస్సార్‌సీపీ నేతలంతా నల్ల కండువాలతో జీవీఎంసీ కౌన్సిల్ సమావేశానికి వెళ్లారు. ఈ నిరసన కార్యక్రమంలో.. బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు, ఆయన కుటుంబం విశాఖపట్నంలో భూ దోపిడీకి తెరలేపిందన్నారు. అధికారం ఉందని ప్రజల భూములను దోపిడీ చేస్తే పేద కుటుంబాల కోసం తాము పోరాటం చేస్తామని పేర్కొన్నారు. విశాఖ ప్రజల ఆస్తులను కాపాడటమే లక్ష్యంగా ఈ నిరసన చేపట్టాం.. ప్రజా వ్యతిరేక పనులను తాము ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారాయన. గీతం యూనివర్సిటీ భూముల రెగ్యులరైజేషన్ ప్రతిపాదన ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని, ఇది అక్రమాలకు చట్టబద్ధత ఇవ్వడమే అవుతుందని చెబుతూ వైఎస్సార్‌సీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. అయితే వైఎస్సార్‌సీపీతో పాటు వామపక్ష పార్టీల అభ్యంతరాలను పట్టించుకోకుండా జీవీఎంసీ కౌన్సిల్ భేటీలో గీతం భూముల క్రమబద్ధీకరణ చేసింది కూటమి ప్రభుత్వం.

# మళ్లీ బతకాలన్న ఆశతో..




మరణం అనేది జీవనానికి చివరి అంకమే. అయితే ఆధునిక సాంకేతికతపై అపారమైన నమ్మకం ఉన్న కొంతమంది ఈ భావనకే సవాల్ విసురుతున్నారు. 'ఈరోజు కాకపోయినా వందల వేల ఏళ్ల తర్వాతైనా సైన్స్ మళ్లీ బ్రతికించగలదన్న ఆశతో' తమ శరీరాలను భద్రపర్చుకుంటున్నారు. ఈ విధానమే క్రయోజెనిక్స్. సాధారణంగా ఎవరైనా చనిపోయాక అంత్యక్రియలు నిర్వహిస్తారు. మరికొంతమంది వైద్య పరిశోధనల కోసం తమ దేహాలను దానం చేస్తారు. కానీ, ప్రపంచంలోని కొంతమంది అత్యంత ధనవంతులు మాత్రం మరణించిన తర్వాత తమ శరీరాలను లేదా మెదడును అత్యాధునిక క్రయోజెనిక్స్ చాంబర్లలో మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రతలో గడ్డకట్టించి భద్రపర్చుకుంటూ భవిష్యత్‌పై ఆశలు పెంచుకుంటున్నారు. ఖర్చు ఘనం.. క్రయోజెనిక్స్ అనేది శాస్త్రీయ ప్రక్రియ. మరణించిన వెంటనే, శరీరాన్ని అత్యంత వేగంగా మైనస్ 196 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలో (లిక్విడ్ నైట్రోజన్) గడ్డకట్టిస్తారు. ఈ స్థాయిలో ఉష్ణోగ్రత ఉంటే, కణజాలంలో ఎలాంటి రసాయన మార్పులూ జరగవు. ఈ ప్రక్రియలో రక్తాన్ని పూర్తిగా బయటకు తీసి దాని స్థానంలో క్రయోప్రొటెక్టెంట్ అనే ద్రవాన్ని ప్రవేశపెడతారు. కణాలు దెబ్బతినకుండా, శరీరం లేదా మెదడును 'కాలం నిలిపిన' స్థితిలో భద్రపరుస్తారు. లిక్విడ్ నైట్రోజన్‌లో ఉన్న శరీరానికి కాలంతో సంబంధం ఉండదు. కణజాలం పాడయ్యే ప్రక్రియ పూర్తిగా ఆగిపోతుంది. ఇలా వందల, వేల ఏళ్లు భద్రపరచవచ్చని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. పూర్తి శరీరం భద్రపర్చాలంటే భారతీయ కరెన్సీలో రూ.1.60 కోట్ల నుంచి రూ.2.50 కోట్ల వరకు, మెదడు మాత్రమే భద్రపర్చాలంటే రూ.కోటిన్నరకు పైగా ఖర్చవుతుందని అంచనా. అమెరికా, రష్యా దేశాల్లో ఇందుకోసం ఇనరీ?స్యరెన్స్ కంపెనీలు కవరేజ్ కూడా కల్పిస్తుండటం విశేషం. ఇప్పటికే 500 మందికి పైగా మరణానంతరం తమ శరీరాలు, మెదడును ఈ క్రయోజెనిక్స్ చాంబర్స్‌లో భద్రపర్చుకున్నారు. అధ్యయనాల్లో భిన్నాభిప్రాయాలు.. క్రయోజెనిక్స్ అంశంపై ఇటీవల కాలంలో ప్రపంచంలోని ప్రముఖ వర్సిటీలు, వైద్య పరిశోధన సంస్థలు అనేక అధ్యయనాలు చేస్తున్నాయి. అమెరికాలో ఆల్కార్ లైఫ్ ఎక్స్‌టెన్షన్ ఫౌండేషన్ (ఆరిజోనా), క్రయోజనిక్స్ ఇన్‌స్టిట్యూట్ (మిచిగావ్)ల్లో విస్తృత పరిశోధనలు జరుగుతున్నాయి. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ (యూకే) జర్నల్ ఆఫ్ మెడికల్ ఎథిక్స్--2023తో పాటు హార్వర్డ్ మెడికల్ స్కూల్ (యూఎస్‌ఏ) తమ బ్రిటిష్ మెడికల్ జర్నల్--2023లో ప్రచురితమైన పరిశోధనా పత్రంలో ఈ క్రయోజెనిక్స్‌పై ప్రత్యేకంగా ప్రస్తావించాయి. అయితే కాలిఫోర్నియా వర్సిటీ న్యూరో సైన్స్‌పై జరిపిన అధ్యయనంలో మెదడును గడ్డకట్టిన తర్వాత జ్ఞాపకాలు, నాడి సంబంధాలు పూర్తిస్థాయిలో తిరిగి పనిచేయడం అత్యంత క్లిష్టమని పేర్కొంది. మాక్స్ ప్లాంక్ ఇన్‌స్టిట్యూట్ (జర్మనీ) తమ క్రియో బయోలజీ జర్నల్--2024లో కణజాలాన్ని గడ్డకట్టే ప్రక్రియలోనే సూక్ష్మస్థాయిలో నష్టం జరుగుతుందని పేర్కొంది. చిన్న అవయవాల పునరుద్ధరణ వరకే విజయం సాధ్యమైందని, పూర్తి మానవశరీర పునరుద్ధరణ ఇంకా సాధ్యం కాలేదని తెలిపింది. ఏ దేశాల్లో ముందున్నాయి.. క్రయోజెనిక్స్ రంగంలో అమెరికా, రష్యా దేశాలు ముందున్నాయి. చైనా ఇటీవలే ఈ అంశంపై పరిశోధనలు సాగిస్తోంది. కెనడా, యూరప్,జర్మనీ, స్విట్జర్లాండ్, యూకేల్లో పరిమిత స్థాయిలో పరిశోధనలు జరుగుతుండగా, ఆస్ట్రేలియాలో ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నాయి. ప్రపంచంలో అత్యధికంగా క్రయోజెనిక్ పేషెంట్లు (మరణానంతరం) ఉన్న దేశంగా అమెరికా రికార్డుల్లోకెక్కింది. ఆ తర్వాత రష్యా కూడా ఈ తరహా సదుపాయాలను కల్పించింది. రష్యాలోని క్రియోరుస్ అనే సంస్థ పూర్తి శరీరం, మెదడు భద్రపరిచే సదుపాయం కలిగి ఉంది. సైన్స్‌పై అతి నమ్మకం, డబ్బు ఇచ్చే ధైర్యం..కోల్పోయేదేముందన్న భావన ఈ తరహా ప్రయోగాలకు పురిగొల్పుతుందంటున్నారు.

# సర్వేలో ఆశావహ స్వరం




ప్రపంచవ్యాప్తంగా అలముకున్న అనిశ్చితికి తోడు, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధిస్తున్న అదనపు సుంకాలు, పడిపోతున్న రూపాయి విలువ, ఉపాధి లేమి తదితరాలు హడలెత్తిస్తున్నాయి. ఇలాంటి స్థితిలో దేన్నయినా అంచనా వేయటమంటే కత్తి మీద సాము. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గురువారం పార్లమెంటుకు ఆర్థిక సర్వే సమర్పించారు. ముగియబోతున్న ఆర్థిక సంవత్సరంలో మన స్థితిగతులెలా ఉన్నాయో వివరించి, ఇకముందు రాగల సవాళ్లేమిటో... వాటిని అధిగమించటానికి ప్రభుత్వానికున్న ఆలోచనేమిటో స్థూలంగా వివరించటం ఆర్థిక సర్వేల లక్ష్యం. నిజానికి ఆర్థిక సర్వేకు ముందురోజు పార్లమెంటు ఉభయసభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేసిన ప్రసంగంలో సంస్కరణలు మరింత వేగవంతం కాబోతున్నాయని సూచనప్రాయంగా చెప్పారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో మన జీడీపీ 6.8--7.2 శాతం మధ్య ఉండొచ్చని ఆర్థిక సర్వే అంచనా వేసింది. ప్రపంచ దేశాలన్నిటా ఆర్థికంగా మందగమనం కొనసాగుతున్నా మన దేశం 'వేగంగా వృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ'గా కొనసాగుతుందన్న ఆశాభావం వ్యక్తం చేసింది. ఇలా ఆశించటానికి కారణం ఉంది. వృద్ధి రేటు బలంగా ఉండటం, మునుపెన్నడూ లేనంతగా ద్రవ్యోల్బణం అదుపులో ఉండటం సామాన్యమైన విషయం కాదు. ఇటువంటి ఆర్థిక వ్యవస్థను ఆర్థిక నిపుణులు 'గోల్డీలాక్స్ ఎకానమీ' అంటారు. దేశం ఏదైనా, పాలకులు ఎంతగానో కోరుకునే సమతౌల్య స్థితి ఇది. స్వేచ్ఛగా ప్రాథమ్యాలను ఎంచుకోవటానికీ, దూకుడుగా ముందుకు పోయేందుకూ అనువైన బడ్జెట్‌ను రూపొందించుకొనేందుకు ఇది వీలు కల్పిస్తుంది. కానీ ఒడుదొడుకులు ఉన్నా యని ఆర్థిక సర్వే గమనిస్తే అర్థమవుతుంది. 2025--26 సంవత్సరానికి గణాంకాల మంత్రిత్వ శాఖ లోగడ అంచనా వేసిన వాస్తవ స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) 7.4 శాతంకాగా, అది అంతకన్నా తక్కువే ఉంటుందని సర్వే చెబుతోంది. పన్ను వసూళ్లలో 11 శాతం వృద్ధి ఉండొచ్చని నిరుడు అంచనా వేస్తే అది 8 శాతం మించలేదు. నిరుడంతా విదేశీ మదుపుదారులు 1,900 కోట్ల డాలర్లమేర వెనక్కి తీసుకోగా, ఈ జనవరిలోనే 400 కోట్ల డాలర్ల ఈక్విటీలు విక్రయించారు. సంస్కరణలు మొదలయ్యాక ఇలా జరగటం ఇదే ప్రథమం. అయితే విదేశీ మారక నిల్వల్లో మనం ప్రపంచ దేశాల్లో అగ్రస్థానంలో ఉన్నామని సర్వే వివరిస్తోంది. ఈ నిల్వలు 701.4 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని చెబుతోంది. అలాగే ప్రవాస భారతీయుల ద్వారా వచ్చే విదేశీ మారక ద్రవ్యం కూడా భారీగా పెరిగింది. ముగుస్తున్న సంవత్సరంలో ఇది 135.4 బిలియన్ డాలర్లు. దేశ ఆర్థిక వ్యవస్థను పీడిస్తున్న సమస్యలకు మూలం ప్రపంచ స్థితిగతుల్లో ఉంది తప్ప అది అంతర్గతమైంది కాదని సర్వే ప్రకటించింది. అయితే తయారీ రంగ పరిశ్రమలు విస్తరించి, ప్రజల కొనుగోలు శక్తి పెరిగేలా చూడటం మన బాధ్యతే. కృత్రిమ మేధ(ఏఐ)తో ఉద్యోగాలు పోతాయన్న భయాలు అవాస్తవమనీ, పైపెచ్చు తగిన మార్పులు చేస్తే ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయనీ సర్వే అంటున్నది. డిజిటల్ ప్లాట్‌ఫాంల ద్వారా, యాప్‌ల ద్వారా దేశంలో శరవేగంతో విస్తరిస్తున్న 'గిగ్ ఎకానమీ'పై ఈ సర్వే దృష్టి సారించటం ప్రశంసనీయం. 2021లో ఈ రంగంలో 77 లక్షల మంది ఉండగా, వారి సంఖ్య ప్రస్తుతం కోటీ 20 లక్షలు. కానీ దాదాపు 40 శాతం మంది నెలకు రూ. 15,000 కన్నా తక్కువే సంపాదిస్తున్నారని చెబుతూ... గంటకు నిర్ణీత మొత్తం ఇచ్చేలా, లేక నిర్దేశించిన లక్ష్యానికి ఫలానా మొత్తం అనే విధంగా ఉంటే మెరుగైన ఆర్జన సాధ్యమవుతుందని సర్వే భావించింది. వారి పని పరిస్థితులు మెరుగయ్యేలా చూస్తామని వాగ్దానం చేస్తోంది. అయితే సామాజిక రంగంలో ప్రభుత్వ వ్యయాన్ని మరింత పెంచితే తప్ప, ఉగ్రరూపం దాలుస్తున్న ఉపాధి లేమిని సరిచేస్తే తప్ప వాస్తవ అభివృద్ధి సాధ్యపడదు. ముఖ్యంగా విద్య, వైద్య రంగాల్లో ప్రభుత్వ వ్యయం చాలా తక్కువుంది. ఆ రంగాలపై శ్రద్ధ పెట్టనంతకాలం నాసిరకం చదువులు, అనారోగ్యం, పౌష్టికాహార లోపం వంటి సమస్యలు పీడిస్తూనే ఉంటాయి. ఆ దిశగా ప్రభుత్వం ఆలోచిస్తున్నదేమిటో రెండు రోజుల్లో రాబోయే బడ్జెట్ తేటతెల్లం చేస్తుంది.

# 'కోకో' ధరల పాలసీ ప్రకటించేనా?



ఈ 30,31 తేదీల్లో ఏలూరు వేదికగా కోకో కాంక్లేవ్ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ కాంక్లేవ్ ద్వారా కోకో గింజల ధర సమస్యలు పరిష్కారం అవుతాయని రాష్ట్రంలోని కోకో రైతులు ఎదురుచూస్తున్నారు. గత సంవత్సరం కోకో గింజలు కొనుగోలు కంపెనీలు సిండికేట్‌గా మారి అంతర్జాతీయ మార్కెట్ ధరలు ఇవ్వకుండా ధరలు తగ్గించి వేసి రైతులను మోసగించాయి. రాష్ట్రంలో 75 వేల ఎకరాలలో కోకో సాగు ఉన్నది. ప్రధానంగా కొబ్బరి, ఆయిల్ పామ్ అంతర పంటగా రైతులు కోకో సాగు చేస్తున్నారు. కొబ్బరి తోటలకు తెగుళ్లు ఆశించడం, ఈ సంవత్సరం మినహా గత అనేక సంవత్సరాలుగా కొబ్బరికి ధర లేకపోవడం ప్రధానంగా కొబ్బరి రైతులు సంక్షోభం ఎదుర్కోవడం వలన సాగుదారులు కోకో పంట మీదనే ఆధారపడ్డారు. కోకో అంతర పంట కాస్త ప్రధాన పంటగా మారింది. మన దేశ అవసరాలకు కావలసిన కోకో గింజలు 20 శాతం మాత్రమే దేశంలో ఉత్పత్తి జరుగుతున్నదని, 80 శాతం కోకో గింజలు, కోకో పౌడర్, బటర్, ఇతర ఉత్పత్తులను దిగుమతులు చేసుకుంటున్నాము. కోకో దిగుమతులపై దిగుమతి సుంకాలు నామమాత్రంగా ఉండడం వలన విదేశీ కోకో ఉత్పత్తులను దిగుమతులు చేసుకుని దేశీయంగా రైతులకు అంతర్జాతీయ మార్కెట్ ధరలను చెల్లించడం లేదు. ప్రపంచ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కోకో రైతులకు నష్టం కలిగిస్తున్నాయి. భారత్-యూరోప్ యూనియన్ మధ్య జరుగుతున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంలో భాగంగా చాక్లెట్ ఉత్పత్తులపై సుంకాలు పూర్తిగా ఎత్తివేస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. కోకో ఉత్పత్తులపై నామమాత్రపు దిగుమతి సుంకాలు ఉండడం వలన కంపెనీలు విదేశీ కోకో ఉత్పత్తులను చేసుకొని దేశీయంగా రైతులను నష్టపరుస్తున్నాయి. కోకో దిగుమతులపై దిగుమతి సుంకాల పెంచేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన పరిస్థితి పోయి జీరో శాతం దిగుమతి సుంకాలకు ఒప్పందాలు చేసుకోవడం వలన కోకో రైతులు మరింతగా నష్టపోయే పరిస్థితి దాపురిస్తుంది. విదేశీ కోకో ఉత్పత్తుల దిగుమతులను నిలుపుదల చేయాల్సి ఉంది. పార్లమెంట్ ఎన్నికలకు ముందు పామాయిల్‌పై దిగుమతి సుంకాలు ఎత్తివేయడంతో దేశీయంగా పామాయిల్ రైతులు నష్టపోయారు. ఎన్నికల అనంతరం దిగుమతి సుంకాలు పెంచడంతో ఆయిల్ పామ్ గెలల ధర పెరగడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. రైతులు ఎంతో కష్టపడి కోకో గింజలు ఉత్పత్తి చేస్తుంటే వాటి కొనుగోలుకు, మార్కెటింగ్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను గాలికి వదిలేయడం అన్యాయం. 30 ఏళ్లకు పైగా రాష్ట్రంలో కోకో పంట సాగు అవుతుంటే ఇంతవరకు కోకో గింజలకు ధర నిర్ణయం పాలసీ లేకపోవడం మరీ దారుణం. రాష్ట్రంలో పామాయిల్ రైతులు ఆయిల్ పామ్ గెలలకు ధర నిర్ణయ సూత్రాన్ని సాధించుకున్నారు. ఆయిల్ పామ్ గెలలకు క్రషింగ్ ద్వారా వచ్చే ఆయిల్ ఎక్స్‌ట్రాక్షన్ రేట్ (ఓ.ఇ.ఆర్) ఆధారంగా అంతర్జాతీయ మార్కెట్ ధరకు అనుగుణంగా రూపొందించిన ఫార్ములా ప్రకారం ప్రతి నెలా ధర నిర్ణయం జరుగుతుంది. అదేవిధంగా కోకో గింజలకు కూడా అంతర్జాతీయ మార్కెట్ ధరను అనుసంధానిస్తూ ఫార్ములా రూపొందించాలని కోకో రైతాంగం కోరుతున్నారు. అందుకు చర్యలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం హామీ ఇచ్చింది. ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం కోకో గింజల ధరల పాలసీ ప్రకటించలేదు. మరలా కంపెనీల ఇష్టా రాజ్యంగా మారింది. కోకో గింజలకు కంపెనీలు అంతర్జాతీయ మార్కెట్ ధర ఇవ్వకుండా మోసం చేసిన ఫలితంగా గత ఏడాది రూ.500 కోట్లకు పైగా రాష్ట్ర కోకో రైతులు నష్టపోయారు. 2025 ఫిబ్రవరి నుండి మే వరకు నాలుగు నెలల పాటు సుదీర్ఘ పోరాటాన్ని రాష్ట్రంలో కోకో రైతులు సాగించారు. ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని రూ.50 ప్రోత్సాహం అందించి కిలో కోకో గింజలకు రూ.500 ధర కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం కోకో రైతులకు ప్రోత్సాహం పేరుతో రూ.15 కోట్లు ఖర్చు చేసినట్లు ప్రకటించింది. అయితే రైతులు నష్టపోయింది రూ.500 కోట్లు పైనే. ఈ సంవత్సరం జనవరి నుండి కోకో గింజల సీజన్ ప్రారంభమైంది. ప్రస్తుతం కంపెనీలు కిలో కోకో గింజలను రూ.350కు కొనుగోలు ప్రారంభించి రైతుల ఆందోళనలతో రూ.400కు పెంచి కొనుగోలు చేస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ ధర తగ్గిపోయిందంటూ కంపెనీల ప్రతినిధులు ప్రచారం చేస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్ ధరలు పెరిగినప్పుడు కంపెనీల ప్రతినిధులు ఈ విషయాన్ని కనీసం ప్రస్తావించడం లేదు. దేశంలో కోకో విస్తీర్ణంలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉంది. దేశ కోకో గింజల ఉత్పత్తిలో 50 శాతం ఇక్కడే జరుగుతున్నది. గత సంవత్సరం కాలంగా రైతులలో ఐక్యత పెరిగింది. కోకో రైతులు వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం పోరాడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కోకో పంట విస్తీర్ణం పెరుగుదలకు, కోకో ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు, సబ్సిడీలు ఇస్తున్నట్లు చెబుతున్నది. అయితే రైతులు కోరుతున్న విధంగా కోకో గింజల ధరల పాలసీ గురించి మాట్లాడడం లేదు. నేటి నుంచి రెండు రోజులపాటు ఏలూరు కేంద్రంగా జరుగుతున్న కోకో కాంక్లేవ్‌లో అయినా కోకో గింజల ధరల నిర్ణయానికి ఫార్ములా రూపొందించేందుకు తగు సమాలోచనలు చేస్తారని ఆశిద్దాం. రాష్ట్రంలో కోకో విస్తీర్ణం పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర కోకో పరిశోధనా ఏర్పాటు అత్యవసరం. అంతేకాకుండా కొబ్బరి బోర్డు మాదిరిగా రాష్ట్ర కోకో బోర్డును ఏర్పాటు చేయాలి. ఫలితంగా కోకో రైతులకు మేలు జరుగుతుందని ఆకాంక్ష. ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620